# వర్షకాల స్తుతి 21-6-45

1. ఓ దేవా! నాకు ఎండ అవసరమని ఎండకాలము అవసరమని ఇట్టి ఎండకాల ఋతువును ఎట్లు ఏర్పర్చినావో అట్లే మాకు నీళ్లు కావలెనని వర్షకాల ఋతువు ఏర్పరచినందుకు స్తోత్రము.

2. ఎండిపోయిన భూమి మెత్తబడుటకు పంటకు పనికి వచ్చు నిమిత్తమై మెత్తబడుటకు వర్షము పంపుచున్న నీకు స్తోత్రము.

3. చెట్లు, మొక్కలు, గడ్డి మొదలైనవి నీళ్లు పీల్చుకొని పచ్చబారునట్లు వర్షదారను పంపించుచున్న నీకు స్తోత్రము.

4. అట్లే దాహముచేత ఇటు అటు సంచరించుచుండిన జీవరాసులకు, మృగాదులకు, పక్షులకు, దాహము తీర్చుటకై నీళ్లుపట్టించే నిమిత్తము వర్షోదకమును కురిపించుచున్న నీకు అనేక స్తోత్రములు.

5. అగ్ని బాప్తిస్మమును జ్ఞాపకము తెచ్చిన వేసవికాలము పూర్తియైన పిమ్మట వెంటనే అద్భుతమైన రీతిని కృప వర్షోదక బాప్తీస్మమును జ్ఞాపకము చేసే వర్షకాలమును ప్రవేశపెట్టిన నీకు స్తోత్రము.

6. మానవులకు త్రాగే నిమిత్తమై, వాడుకొనే నిమిత్తమై  పొలములకు నీరు పెట్టుకొనే నిమిత్తమై కావలసినన్ని నీళ్లు ధారాళముగా ఇచ్చే వర్ష ఋతువును ఏర్పరచిన నీకు స్తోత్రము.

7. ప్రతి ఋతువు అనగా ఎండకాలము, వర్షకాలము, శీతాకాలము, అను ప్రతికాలము వంతుల చొప్పున పాపులమైన మాకు ధర్మమై (దానమై) కొన్నాళ్లు నిలువబడే కృప దయచేసినందుకు నీకు స్తోత్రము. ప్రతి ఋతువు ప్రపంచము మీదికి వచ్చి ఇదిగో నేనే దేవుడు నీకు అనుగ్రహించే దానమునై యున్నాను గనుక సుఖించుమా ప్రపంచమా అన్నట్లున్నది.

8. ఓ దేవా! భూమిమీద ఉన్న గుంటలు, చెరువులు, నదులు నీళ్లతో నింపగల వర్ష ఋతువును ప్రసాదించినందుకు స్తోత్రము. మరియు అవసరమునుబట్టి మేము పాత్రలు పట్టగా వర్షధారలు పడు నిమిత్తమై ధారల ఋతువును అనుగ్రహించినందుకు స్తోత్రము. కిరణాల ఋతువులు అనుగ్రహించిన నీవు ధారాళ ఋతువును అనుగ్రహించిన నీకు స్తోత్రములు.

9. భూమిమీద ఉన్న గత్తర యావత్తును ముఖ్యముగా నివాస స్థలములయొద్ద నిలిచియున్న గత్తర యావత్తును ప్రవాహమున బడికొట్టు కొనిపోయి శుభ్రమౌ నిమిత్తమై ప్రవాహోదక వర్ష ఋతువును యుంచినందుకు స్తోత్రములు.

10. వేడివేడి అని పరితాపము పొందిన ప్రజలు చల్లబడినది చల్లబడినది అని ఆనందించేటందుకు చల్లని నీరు కుమ్మరించునట్టి వర్ష బిందువుల కాలము దయచేసినందుకు స్తోత్రము.

11. ఈ సంవత్సరము వర్షములు బహు బాగుగా కురియుచున్నవి గనుక పంటలు పండుటచేత కరువు తీరునని నోరారా అనుకొనేటందుకు ప్రజలు చెప్పేటందుకు వాన నీరు దయచేసినందుకు స్తోత్రము.

12. శుద్ధి జంతువులకు, వృక్షములకు, నేలకు ముఖ్యముగా మనుష్యులకు అవసరమైయున్నదని తెలిసి శుద్ధ జలము కుమ్మరించే వర్షించు ఋతువు పంపినందుకు స్తోత్రములు.

13. వర్షకాలమువల్ల కలుగవలసిన మేళ్లు అనుభవించి సర్వజనులు నిన్ను స్తుతించు నిమిత్తమై జలము సమృద్ధిగా పంపగోరుచున్న తండ్రి నీకు నిత్య మంగళ స్తోత్రము.

14. ఎప్పుడు ఎండకాలము వచ్చునా? ఎప్పుడు ఈ చలి తీరునా? అని ప్రజలు ఎండకాలము కొరకు కనిపెట్టుకొని యుండే విధముగానే ఎప్పుడు వేడి తగ్గుటకు వర్షకాలము వచ్చునాయని ప్రజలు కనిపెట్టుచున్నారు ఈ ప్రకారము నీవు పంపే ఋతుదానము కొరకు ఆశించే నిరీక్షణ లక్షణము మానవులకు కలిగించిన నీకు అనేక స్తోత్రములు.

15. ఒక ఋతుదానము నీవు ప్రత్యేకముగా పంచిపెట్టే సమయమందే తక్కిన ఋతుదానములలోని కొంత అప్పుడప్పుడును పంచిపెట్టుచున్న నీకు ఆనంద స్తోత్రము. ఎండదానము అనుభవించుచున్న కాలమందే వర్షము చలికూడ అనుభవించు చున్నాము. వర్షదానము అనుభవించుచున్న కాలమందే మధ్యమధ్య ఎండ, చలి అనుభవించుచున్న సమయమందే కొద్దిపాటి ఎండయు, చినుకులు అనుభవించు చున్నాము. ఇట్టి మార్పు దానముల నిమిత్తమై నీకు స్తోత్రములు. దానకర్తవైన ఓ తండ్రీ! నీ దానములన్నిటికి స్తోత్రములు అర్పించుచున్నాము.

16. వర్షకాలము నీ కృపా వర్షమును జ్ఞాపకమునకు తెచ్చుచున్నందుకు నీకు స్తోత్రములు. ఎండకాలము నీ మహిమను, శీతాకాలము మేము పరలోకములో పొందే నెమ్మది, విశ్రాంతి చల్లదనమును జ్ఞాపకము చేయునట్లు ఇది నీ కృపావర్షమును జ్ఞాపకము చేయుచున్నందుకు నీకు స్తోత్రములు.

17. నీవు పంపే వర్షోదకమును ఎట్లు వాడుకొనవలెనో నేర్పించే జ్ఞానశక్తిని అనుగ్రహించినందుకు స్తోత్రములు.

18. నీళ్ల అనారోగ్యమును పరిహారము చేసికొనుటకును, ఆరోగ్యమును వృద్ధిచేసికొనుటకును బయలుపర్చినందుకు స్తోత్రము.

19. ఆత్మీయమైన జీవమునకు ఆధారముగానున్న జీవజలమును జ్ఞాపకమునకు తెచ్చు సృష్టిజలము అనుగ్రహించిన నీకు స్తోత్రము.

20. ఓ తండ్రీ! నీ వాక్యముయొక్క పని గొప్ప పని. ఆ గొప్ప పనిని మేము జ్ఞాపకము తెచ్చుకొనేటందుకు వర్షమును సాదృశ్యముగా ఉదాహరించినావు (యెషయా 55:10,11). ఈ గొప్ప విషయము మేము వర్షకాలమున జ్ఞాపకము తెచ్చుకొని ఈ రెండు విషయములను గూర్చి నిన్ను స్తుతించుచున్నాము.

21. ఓ దేవా! ఎండ సమయములో నీడ కలిగించునట్టి మేఘములను అనుగ్రహించిన నీకృపకు స్తోత్రములు. వర్షము వచ్చునని నిరీక్షణ కలిగించునట్టి వర్షమేఘము నిమిత్తమై స్తోత్రము.

22. మేఘము గర్జించునపుడు భయము కలుగును. సీనాయి కొండమీద ఉరిమినపుడు కొండ దిగువనున్న ఇశ్రాయేలీయులు భయపడిరి. నీవు ఆజ్ఞలు ఇచ్చినప్పుడు ఇట్లు జరిగినది. నీ ఆజ్ఞలకు మేము భయపడవలెననియు పరిశుద్ధుడవైన నీ యెదుట మేము గజగజ లాడవలెనననియు జ్ఞాపకము చేయు ఉరుము నిమిత్తమై నీకు స్తోత్రము.

23. అరణ్యములో పగటివేళ ఇశ్రాయేలీయులకు గొడుగుపట్టిన మేఘములనుతలంచుకొని నిన్ను వందించు చున్నాము. మరియు పెండ్లికుమార్తె శాఖవారు మహిమ మేఘము నిమిత్తమై కనిపెట్టుచున్నారు. ఆ మేఘములో వెళ్లుటకు ఆశించుచు సిద్ధపడుచున్నారు. నీవు సహాయము చేయుదువని నమ్ముచున్నాము.

24. ప్రభువైన! యేసూ నీ రాకడను జ్ఞాపకము చేయు మేఘమును తరచుగా మా కన్నుల యెదుటికి రప్పించుచున్న నీకు స్తోత్రము. అది మాత్రమే

కాకుండా నీ రాకడను గురించి జ్ఞాపకము చేసే నిమిత్తము మేఘము, మెరుపులు పుట్టించుచున్న నీకు స్తోత్రములు. ఒక ప్రక్కనుంచి మరియొక ప్రక్కకు మెరుపు ఎట్లు వెళ్లునో మనుష్య కుమారుని ఆగమనము అట్లే ఉండునని తెలిపినావు (లూకా 17:24) గనుక మెరుపు వంటి నీరాకడ మా మనస్సులకు వచ్చుచున్నది. నీవు పెట్టిన మెరుపులోనుండి మానవులు దీపములు కల్పించుకొనే జ్ఞానము కలిగించినందుకు స్తోత్రము.

25. ఎంత గుండె దిట్టముగలవారినైనను భయపెట్టే పిడుగుకూడ మేఘములో అమర్చినావు. పాపజీవితములో మాత్రమేకాక పాప వాంఛలోను, అజాగ్రత్తలోను (పరలోకమునకు సిద్ధపడని స్థితిలో) ఉన్న వారు నిన్ను జ్ఞాపకము తెచ్చుకొనే నిమిత్తమై, తండ్రి తప్పించుమని ప్రార్థన చేసే నిమిత్తము ఉపయోగముగా నున్నది.

26. శరీరమునకు వేడి చేయునపుడు ఉపయోగముగా నుండునట్టి వడగండ్లు పంపుచున్న నీకు స్తోత్రము (ఇశ్రాయేలీయులు పాలస్తీనా వెళ్లేటప్పుడు ఫిలిష్తీయులమీద పడి వారి సైన్యము వెనుకకు వెళ్లెను). ముఖ్యముగా పిల్లలకు వినోదముగా నుండునట్టి ఆట గోలీకాయల వంటి వడగండ్లు నిమిత్తము తండ్రి నీకు స్తోత్రము. (ఇదివరకు ఆట వస్తువులు, చేపలు, పక్షులు, జంతువులు).

27. యాకోబు 5:7; ద్వితీ 11:14; యిర్మియా 5:24. ఓదేవా! భూఫలములు అనుభవించు నిమిత్తమై తొలకరి కడవరి వానను పంపించుచున్న నీకు స్తోత్రము. ఈ సంగతివల్ల పరిశుద్ధాత్మ బాప్తిస్మము జ్ఞాపకము వచ్చుచున్నది స్తోత్రము. ఆది సంఘములో పెంతెకొస్తు దినమున తొలకరి వాన అనగా మొదట పరిశుద్ధాత్మ బాప్తీస్మము కలిగెను. మా కాలము రాకడకు, ముందటికాలమగుటచేత ఇప్పుడు కడవరి వాన కురియుచున్నది. అక్కడక్కడ పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుచున్నారు. ఇది వింతైన సంగతి.

# కల్పవృక్షము 16-8-1959

### యెహెజ్కే 17:24; యోహాను 14:14; రోమా4:21.

అక్కరలు ఉన్న ప్రియులారా! మీకు సంతుష్టి కలుగునుగాక!

నేటి ప్రసంగముయొక్క అంశము **"అక్కరలు గలవారును, అక్కరలు తీర్చే ఆయనయు'**. కాబట్టి నేను రెండు వరుసలు పేర్చుచున్నాను. 1. ఈ ప్రక్క అనగా కుడిప్రక్క, 2. ఆ ప్రక్క అనగా ఎడమ ప్రక్క అది ఒక దొంతి. ఇది మరియొక దొంతి. ఈ ప్రసంగము ఆరంభింపకముందే నేను చెప్పేది ఏమంటే బైబిలులో 66 పుస్తకములు ఉన్నవి. అందులో నాలుగు పుస్తకములు మాత్రమే మీకు ఎత్తి చూపిస్తాను అంటే మత్తయి, మార్కు, లూకా, యోహాను నలుగురు వ్రాసిన పుస్తకములు. ఆ నలుగురు వ్రాసిన పుస్తకములు ఒక్కరీతినే కాదుగాని 4గురు వ్రాసిన పుస్తకములు ఒకరి కథే. యేసుప్రభువు కథే. మరియొక కథ కాదు. ఇప్పుడు నేను చెప్పే పాఠము ఏమనగా లోకములోని ప్రతి మనిషికి కొన్ని అక్కరలున్నవి. అనగా ఇంకా పొందనివి, అనుభవించనివి, కలిగి ఉండనివి కొన్ని కొదువలు ఉన్నాయి. వాటిలో..

1. మొదటి అక్కర **నేను దేవునిని చూడాలి:** అనే అక్కర మనిషిలో ఉన్నది. ఈ అక్కర ఆదికాలములో లేదు ఇది పాపము తరువాత వచ్చినది. అనగా ఆదికాలములో దేవునిచే సృజింపబడిన మనిషి పాపములో పడిన తరువాత వచ్చినది. ఎందుకంటే ఆదాము, హవ్వలకు ఆదిలో దేవుడు కనబడి మాట్లాడారు. వారు పాపములోపడిన అనంతరమున ఆయన కనబడుట మానివేసినాడు. ఆయన మహిమతో పరలోకమునకు వెళ్ళిపోయాడు.. అప్పటినుంచి దేవునిచే మొదట సృజింపబడిన ఆదాములో, మనుష్యులందరిలో ఒక కోరిక పుట్టింది. పరమునకు వెళ్లిన ఆ దేవుడు మనకు కనబడాలి! మనతో మాట్లాడాలి! మనతో కలిసిమెలసి ఉండాలి! నా కష్టాలు నివారణ చేయాలి! ఈ కోరిక మనుష్యులందరి లోపల ఉన్నది గనుక ఆ పరలోక దేవుడే యేసుప్రభువుగా మనిషియై 2000 సం॥ పూర్వము ఈలోకమునకు వచ్చి కనబడి మాట్లాడినాడు. ఆయన ఇహలోక మనుష్యులందరితో కలిసిమెలిసి తిరిగినాడు వారి ఇండ్లలో నివసించినాడు. యెరూషలేము గుడిలో కనబడినాడు, బజారులో కనబడినాడు, ప్రయాణాలలో కనబడినాడు, పెండ్లిలో కనబడినాడు, విందులలో కనబడినాడు, కష్టాలలో కనబడినాడు గనుక తనకు

దేవుడు ప్రత్యక్షముగా కనబడవలెననే మానవుని కోరిక ఇక్కడ సువార్తలలో నెరవేరినది. దానికి ముంగుర్తుగా నేను ఒకమాట ముందుగా చెప్పవచ్చును. అదేమంటే **కల్పవృక్షము.** ఈవేళ **కల్పవృక్ష ప్రసంగము.** సాధారణముగా ఈ మాట హిందువులలో వాడతారు. ***కల్పవృక్షమంటే "కోరికలు నెరవేర్చే చెట్టు" ఆ వృక్షము యేసుప్రభువే.*** అందరిని కొలిచిన తుదకు వారభిప్రాయమేమో తెలియదుగాని, ఆ కల్పవృక్షము ***యేసుప్రభువే.***

**2. రెండవ అక్కర:** నేటి కాల ప్రజలు ఏమంటున్నారంటే పేతురు, యాకోబు, యోహాను అనేవారి కాలములో క్రీస్తుప్రభువు కనబడినారు గాని మనకాలములో కనబడుచున్నాడా? వారి కోరిక తీర్చాడు గాని, మన కోరిక తీరుస్తాడా? ప్రభువు మన కోరిక తీర్చడములేదు అంటున్నారు. ఇది రెండవ అంశము.

క్రీస్తుప్రభువు వారు మనకుకూడా మనకాలములో కనబడతాడనే దానికి సువార్తలలోనే జవాబు ఉన్నది. ఏలాగంటే ఆయన ఇహలోక జీవిత చరిత్ర సమాధితో అయిపోయింది ఇకలేదు. ఆ తరువాత వచ్చిన 40 దినముల (పునరుత్థాన శరీర) జీవితము మరియొకటి. అదే అక్షయ చరిత్ర. ఆ 40 దినములలోనిది ఈ శరీరముకాదు (మహిమ శరీరము) బహిరంగ శరీర క్రమాలతో దానికి సంబంధములేదు, గనుక మొదటి జీవితముతో లెక్కపెట్టకూడదు. ఆ 40 అయిపోయిన తరువాత మరియొక 40, మరియొక 40, మరియొక 40, మన వరకు ఎన్ని 40లో అన్ని 40లు ఉన్నా, మనుష్యులకు ఆయన కనబడాలి. ఆ కాల మనుష్యులకు కనబడిన ప్రభువు మనకాల మనుష్యులకు కనబడకపోతే పక్షపాతముకాదా? అందుచేత ఈ 40 రోజులతో మనకు సంబంధము ఉన్నది. శిష్యులు తలుపు వేసికొని ఉంటే తలుపులు తీయకుండానే ఆయన లోనికివెళ్లి కనబడ్డాడు. క్రీస్తుప్రభువు 33 1/2సంవత్సరములు అలాగు కనబడలేదు. **గనుక మనము కూడా సన్నిధిగదిలో తలుపువేసికొని ఉంటే తలుపు తీయకుండానే ప్రభువు కనబడతాడు, దీవిస్తాడు, పలకరిస్తాడు.** ఇప్పుడు ఈ పని ముఖ్యముగా సన్నిధి కూటములలో జరుగుచున్నది.

యేసుప్రభువు ఆ జీవితమును అనగా ఈ భూలోక స్థూలదేహ జీవితము విడిచిపెట్టక ముందు రెండే రెండు మాటలు చెప్పారు. 1. 'ఇద్దరుగాని, ముగ్గురుగాని ఎక్కడ ఉంటే అక్కడ నేను ఉన్నాను'. ఆయన ఎక్కడ ఉంటే అక్కడ ఉన్న వారి

అక్కర తీర్చాడన్నమాటే. 2. నేను పరలోకానికి వెళ్లుచున్నాను గాని సదాకాలము మీతోకూడ ఉన్నాను. ఈ రెండింటినిబట్టి మనకాలములో మనదగ్గర ఆయన ఉంటున్నాడు. వినండి: ఇది నమ్మకూడనిమాట అని ఎంతమంది అంటున్నారో అంతమంది దగ్గర ప్రభువు నిలబడి ఉన్నారు. నమ్మినవారందరి దగ్గర ప్రభువు ఉన్నారు. నమ్మనివారి దగ్గర ఉన్నాడు. ఈ గొప్ప ధన్యతను నమ్ముకున్నా, నమ్మకున్నా, ఆయన ఋజువు చూపించు ఏమిటంటే ఈ పునరుత్థాన 40 దినములలో లూకా, క్లెయోపా అను ఈ ఇద్దరు యెరూషలేము నుండి ఎమ్మాయికి వెళ్లుచున్నారు. యేసుప్రభువు వారితోకూడా వెళ్లుచున్నారు. ఆయన యేసుప్రభువని వారికి తెలియలేదు. తెలియకపోయినా ఉన్నాడా లేదా? వారితోనే ఉన్నాడు, వారికి తెలియకపోయినాకూడా నడిచాడా లేదా? వారితోనే నడిచాడు కాబట్టి నేడుకూడా **'ఎల్లప్పుడు మనతోకూడా ఆయన ఉంటాడు' అని నమ్మువారికి భూలోకములోనే మోక్షము.** వారికి తెలియకపోయినా, ఆయన వారింటిలోకి ప్రవేశించాడా? లేదా? వారికి తెలియకపోయినా భోజనము బల్ల దగ్గర కూర్చుండి రొట్టె త్రుంచినాడా? లేదా? వారికి తెలియనే తెలియదు. **మనము నమ్మకపోతే, ఆయన మనతో ఉన్నా లాభములేదు.** ఇప్పటికి రెండు అక్కరలు చెప్పాను. సువార్తలలో ప్రభువు ఎన్నో అక్కరలు తీర్చినట్టు ఉన్నది. మీరు తరచుగా వాక్యము చదివితే అన్నిటినీ గ్రహించగలరు.

ప్రభువు సువార్తలలో ఎన్నో గంపెళ్లు అక్కర్లు తీర్చినట్లున్నది. ఆ నాలుగు సువార్తలు చదివితే వాటి వివరాలు ఎన్నో కన్పించును. క్రీస్తు ప్రభువు లోకానికి కనబడడము : ఆయన శరీరముతో అందరికి కన్పించుట, అనగా మొదట స్థూల శరీరముతో కన్పించుట, రెండవసారి మహిమ శరీరముతో కన్పించుట, ఈ రెండు అక్కర్లు తీర్చెను గనుక ఆయన కల్పవృక్షము.

**మూడవ అక్కర:-** అదేమనగా, మనిషికి తెలియకుండా మనిషిని బాధ పెట్టేవాడు, పాపములో, చిక్కులలో పడవేసి ఉంచేవాడు, లోకమంతటిని దేవునికి యెడబాపు చేయువాడు ఒకడున్నాడు. అతనే సైతాను. ఈ నాలుగు ఎడబాపుచేసే సాతానును (పూర్వము, ఇప్పుడు) వెళ్ళగొట్టివేస్తే మన అక్కర తీర్చినట్లే. అందుకనే యేసుప్రభువు యుక్తవయస్సు రాగానే ఆయన ఉద్యోగములోనికి వచ్చి, బాప్తిస్మము పొంది, అరణ్యమునకు వెళ్ళి సైతానును గెల్చెను. మనుష్యులందరిని ఓడగొట్టిన సైతానును గెల్చెను. ఆయనకు ఇహలోకములో అప్పగించిన ఉద్యోగములో

గెలిస్తేనేగాని ఆ అక్కరతీరదు. అది తీర్చకుండా ఆయన పరలోకమునకు వెళ్లితే, ఇప్పటికంటే ఇంకా ఎక్కువగా వాడు ప్రజలను బాధించును. పిశాచి మనసులో ఏమున్నదనగా ఒకప్పుడు, ప్రజలందరి పక్షముగా **క్రీస్తు నాతో యుద్ధము చేసినప్పుడు, "ఓడిపోయి, సగము చచ్చే ఉన్నానన్న" విచారము అతని మనసులో ఉన్నను, అతని గుణము మాత్రము మారదు.** ఉదా:- త్రాచుపాము తల చితుకగొట్టినా అది తోక ఆడించును. తోక ఆడించుట చూచి పిల్లలు పారిపోతారుగాని పెద్దవారు పారిపోరు. **అట్లే సైతాను శోధించే శోధనకు అవిశ్వాసులు నిరాశపడతారు గాని భక్తులు నిరాశపడరు.** ప్రభువు సైతానును జయించినాడు గనుక ఆ విషయములో ఆయన మరొక గొప్ప అక్కర తీర్చెను.

**4వ అక్కర:-** మానవులందరు నేటివరకు పాపస్థితిలో ఉన్నారు. ఆ స్థితిని తీసివేస్తే బాగుండునని మన మనస్సులో ఉన్నది. సువార్తలలో ఏమున్నదనగా- (మత్తయి 9:2) "మీ పాపములు క్షమించానని" ఉన్నది. మనందరి పాపములు ఆయన ముందుగనే పరిహరించినాడు గనుక ఇంకొక అక్కర తీరినది.

**5వ అక్కర:-** మనుష్యులందరు జబ్బులతో ఉన్నారు, ఆ జబ్బులు తీసివేస్తే బాగుండునని ఉన్నది, గనుకనే ఆ జబ్బులన్నిటినీ మందు, ఖర్చు, ఆయాసము లేకుండనే ప్రభువు (లూకా 6:19) బాగుచేసినాడని సువార్తలలో ఉన్నది. కాబట్టి మన జబ్బులుకూడా బాగుచేయునని ఉన్నది. ఈలాగు ఇంటివద్ద, నాలుగు సువార్తలు బాగా చదివితే- 'ఆకలితో ఉన్నవారికి భోజనమిచ్చెను'. సముద్రాపదలో ఉన్నవారికి ఆ ఆపద తప్పించెను' అని అర్ధము కాగలదు. ఈ ప్రకారము అనేకుల అనేక అక్కర్లు తీర్చినట్లు సువార్తలలో ఉన్నది గనుక మన అక్కర్లుకూడా తీర్చునని నమ్మవచ్చును, నమ్మవలెను. గనుకనే ఆయనకు కల్పవృక్షమని పేరు పెట్టినాము. ఈ కొద్ది మాటలు మీ అక్కర్లు తీరుటకు ఉపయోగకరముగా ఉండునుగాక! ఆమేన్.

# అనుస్ఠాన విషయములు

దైవ సహవాస-అనుస్ఠాన విషయములు ఉన్న గ్రంథము బైబిలు. 1. బైబిలు =గ్రంథము 2. అనుస్ఠానమనగా అనుసరించుటే గ్రంథమైయున్నది. ఎ) దేవరాజ గ్రంథమైన బైబిలు మనకు ఉపదేశ గ్రంథమైయున్నది. బైబిలులో సంగతులు ఎట్లు ఉన్నవో అట్లే మనము నేర్చుకొనవలెను. మరియు బి) దైవభక్తులు బైబిలుయొక్క అర్ధములు వ్రాసిన వ్యాఖ్యాన గ్రంథములు కూడా ఉపదేశ గ్రంథములైయున్నవి. సి) స్వాభిప్రాయములుకూడా ఉపదేశములే అయియున్నవి. ఇంగ్లీషు వారు దీనినే థియరీ అందురు. ఎవరు బోధించిన ఆ బోధయే వారి థియరీ అగును. బోధలో మంచి బోధను మనము అంగీకరింతుము. బోధ నేర్చుకొన్నంత మాత్రమును బోధించినంత మాత్రమును, బోధను అంగీకరించినంత మాత్రముననుఅంత ఎక్కువ ప్రయోజనము ఉండదు. అలాగైతే ఏమి చేయవలెను.

2. అనుస్ఠానము = క్రియ పద్ధతి. అనగా ఉన్నవి చేసి చూచుట, అట్లు చేసిన యెడల మనకు అంతయు మేలే. ఆలాగున చేసిచూసినప్పుడే అనుభవము కలుగును. మరియు ఎక్కువ ఆనందము కలుగును, ప్రయోజనము కలుగును. మనకు తెలిసిన బోధ వేరు క్రియ వేరు అని గ్రహించుకొనవలయును. మనము బోధించే బోధ ఒకరీతిగా నుండి క్రియ ఒకరీతిగా నుండిన యెడల ఇతరులు తప్పుపట్టుటకు ఆక్షేపణకు ఆధారము. షరా:- కరక్కాయ, గంధకము వలన దంతములు గట్టుపడును అనియు చొప్ప చెవుడు, డొంకలోని వేపమొక్క ఆకు-వ్రణములను మాన్పుననియు చెప్పుట, థియరీ మాత్రము అయియున్నవి. ఆ ప్రకారముగా వాడుట (చేయుట) క్రియయైయున్నది. ఆ రీతిగా వాడనిదే నిజము తెలియదు. సరిగా వాడనియెడల మేలు కలగనప్పుడు, సరిగా వాడి చూడవలెను. అట్లే బైబిలు బోధలు, సిద్ధాంతములు, అర్ధములు నమ్ముట మాత్రమే చాలదు, వాటిని వాడుకలో (అచరణలో) పెట్టి చూడవలయును.

**సత్యమును పరీక్షించు సాధనములు:-** ఇవి ఎనిమిది కలవు. అందులో మొదటిది 1. బైబిలు 2. బైబిలు అర్ధములున్న వ్యాఖ్యానములు, 3. స్వాభిప్రాయములు 4. జ్ఞానము 5. గతకాల చరిత్ర అనగా అనుసరించిన వారి చరిత్ర 6. అనుస్ఠానము అనగా చేసిచూచుట. 7. మనస్సాక్షి 8. దైప్రార్ధన. షరా:- బైబిలులో ఉన్నది ఉ

న్నట్టుగానే నమ్ముట శ్రేయస్కరము. శత్రువులను క్షమించుమని (మత్తయి 5:44) బైబిలులో ఉన్నది, దీనిని మార్చలేము. దీనికి వేరే అర్ధము చెప్పరాదు, స్వాభిప్రాయము పనికిరాదు. ఉన్నది ఉన్నట్టుగానే చెప్పవలెననునది ఈ వాక్య దృష్టాంతము. పరిసయ్యుల పులిసిన పిండినిగూర్చి జాగ్రత్త పడుడి (మార్కు 8:15) అనునది బైబిలు వాక్యము. దీని (అర్ధ వివరణ కొరకు సొంత అభిప్రాయాలు అవసరమైనవి) వ్యాఖ్యానము, స్వాభిప్రాయము అగత్యమైయున్నది. ఎందుకనగా పిండి అంటే ఇక్కడ పిండి కాదు పరిసయ్యుల దుర్బోధ అని అర్ధము. బైబిలును మార్చలేదు గాని, దాని నిజ భావమును బైటికి తీసినాము. **బైబిలును బట్టి "మిషను" తేడాలు కలుగలేదుగాని "అర్ధమునుబట్టి" కలిగినవి.** ముఖ్యముగా 4 వందల సం॥ల నుండి మిషనులలో పోరాటములు కలవు. మనమిది వరకు చెప్పినట్లు ఈ పోరాటములు అందరు కలిసి క్రీస్తుప్రభువును అడుగుటవలన పోవును. అది నేటివరకును జరుగలేదు. **ఇది మా నమ్మిక, అది మీ నమ్మిక.** మా నమ్మిక చొప్పున చేయుదుము. మీ నమ్మిక చొప్పున మీరు చేయండని. అన్ని మిషనులవారు ఒకరితో ఒకరు ఒప్పందముగా ఉన్నయెడల బేధాభిప్రాయములుండునుగాని, కలహములు ఉండవు.

**స్వస్థి కూటములు:–** 1. పీడ, చెవుడు, కాలినొప్పి మొదలగు బాధలలో ఉన్నవారిని ప్రశ్నింపవలెనుగాని బోధింపకూడదు. ఎ) ప్రభువునకు మీమీద ప్రేమ ఉన్నదా? జవాబు:– ఉన్నది. బి) ఆకాశము, భూమి ఎవరు చేసినారు? జవాబు:– ప్రభువు. సి) ఎవరికోసము చేసినారు జ:– మనకోసమే. డి) ఆయన ఇంకా ఎటువంటివాడు? జ:– పరిశుద్ధుడు. ఇ) పరిశుద్ధుడైన ఆ దేవుడు చేసిన పని ఏలాగుంటుంది? జ:– బాగుగానే ఉంటుంది. యఫ్) ఎందుచేత? జ:– దేవుడు బాగా ఉన్నాడు గనుక ఆయన పరిశుద్ధుడు గనుక ఆయన పనికూడా పరిశుద్ధముగానే ఉన్నది. జి) ఆయన పని చేసినది చేసినట్టే ఉండెనా? చెడినదా? జ:– చెడిపోయినది. హెచ్) దేనివల్ల? జ:– పాపమువల్ల. ఐ) ఆయన చేసినవి చెడిపోతే మనకు విచారమా? జంతువులకు విచారమా? ఇంకా ఎవరికైనా విచారమా? జ:– దేవునికి విచారము. జె) మనలను దేవుడు కలుగజేసినప్పుడు (ఆది మనుష్యులను కలుగజేసినపుడెట్లున్నారు?) జ:– పరిశుద్ధముగానే ఉన్నారు. కె) తరువాత ఏలాగున్నారు? జ:– పాపములో పడిపోయినారు. ఎల్) ఎవరి వల్ల పాపములో పడిపోయినారు? జ:–సైతాను దుర్బోధవల్ల వారు పాపములో పడి

చెడిపోయినారు. యం) మనలను ఎవరు బాగుచేయవలెను? జ:- కలుగజేసిన దేవుడే. యన్) ఇంకెవరును బాగుచేయలేరా? జ:-బాగుచేయలేరు. మరి మనిషిలో మరమ్మత్తు దేవుడే చేయవలెనుగాని మందులిచ్చువాడు చేయగలడా? చేయలేడు. ఇంతవరకు మనము దేవుడు ఎటువంటివాడని మాట్లాడుకొన్నాము? 1) ప్రేమగలవాడు 2) పరిశుద్ధుడు 3) కలుగజేసినవాడు 4) బాగుచేయువాడు. ఈ నాలుగు బిరుదులు రోగులు స్మరింపవలెను. ఓ) దేవుడు మిమ్ములను బాగుచేస్తాడా? జ:- తప్పకుండా బాగుచేయును. పి) ఎందుచేత తప్పకుండా బాగుచేస్తాడు? జ:- మనము బాగా ఉండవలెనని ఆయన కోరిక గనుకనే. క్యూ) అడిగితే బాగుచేస్తాడా? అడగకపోయినా బాగుచేస్తాడా? జ:- మనిషి స్వతంత్రుడు గనుక అడిగితే బాగుచేస్తాడు. ఆర్) అడగటము సరిపోతుందా? జ:- చాలదు. నమ్మకముకూడా ఉండవలెను. యస్) మన మనస్సు దేనివలన చెడిపోయిందని అన్నారు? జ:- పాపమువలన. టి) శరీరము దేనివలన చెడిపోయింది? జ:- జబ్బువలన. యు) గనుక దేవుడు ఏ రెండు తీసివేస్తాడు? జ:- పాపమును, జబ్బులను. వి) మీ ఊరిలో ఉండే దేవుడు మిమ్మును బాగుచేయడా? జ:- బాగుచేస్తాడు. డబ్ల్యూ) ఆయన అక్కడలేడా? జ:- ఉన్నాడు. ఎక్స్) అలాగైతే ఇక్కడకి ఎందుకొచ్చారు? జ:- సంగతులు నేర్చుకొనేటందుకు. వై) దేవుడు పేదరికమును తీసివేస్తా? జ:- తీసివేస్తాడు. జడ్) ఎన్నిటిని తీసివేస్తాడో? జ:- దయ్యమును, పాపమును, వ్యాధిని, కరువును బాధకరమైన అన్నిటిని తీసివేస్తాడు.

ఈ ఐదింటివల్ల ప్రజలు విలపించుచున్నారు. ఈ ఆలాపన ఎవరికి వినబడుతుంది? ఇంట్లో యున్నవారికి, వారికంటే ముందు ఎవరికి వినబడుతుంది? దేవునికి. పిల్లవాడు గుంటలో పడిపోతే తనంతట తానే పైకి రాలేడు. ఎవరైనా ఒకరు వచ్చి తీయవలెనుగదా! అట్లే నరులు ఇన్ని చిక్కుల్లో పడిపోయి ఉండగా, దేవుడే రావలెను. ఎవరు వచ్చినా మనిషికి సంతుష్టి ఉండదు. పాపము మొదట ప్రవేశించిననాడే దేవుడు మొదటి మనుష్యుల యొద్దనుండి వెళ్లిపోయెను. అప్పటినుండియు దేవుడు రావలెననే కోరిక నరునిలో యుండెను. అయితే దేవుడు దేవుడుగా వస్తే చూడలేము. గనుక మనిషికి సంతుష్టియుండదు. మనిషి రూపముతో వస్తే సంతుష్టి. కాబట్టి కొన్ని ఏండ్ల క్రిందట నరరూపిగా వచ్చి యేసు అనుపేరుచేత పిలువబడెను. అప్పుడే ఆయన నరులలోయున్న రెంటిని బాగుచేసెను. ఆత్మజీవములోని పాపమును పరిహరించుటవల్ల ఆత్మజీవమును బాగుచేసెను.

శరీరములోని వ్యాధిని బాగుచేయుటవల్ల శరీరమును బాగుచేసెను. **ఆయన పరలోకమునకు వెళ్లినప్పటికిని ఈ రెండు కథలు నమ్మేవారికి ఇప్పుడును సహాయము చేయగలడు.** వ్యాధియున్న వారును చిక్కులున్నవారును అవి పాపమువల్లనే వచ్చినవి గనుక ముందు ఇతర వ్యాధిగ్రస్తులారా పాపములు తీసివేయించుకొనండి. అప్పుడు తక్కినవి ఇక్కడ అంతరించిపోవును. జబ్బులు బాగుచేసికొనుటే మొదటిదనియు ముఖ్యమైనదనియు తలంపవద్దు. ఈ అవస్థలు తెచ్చిపెట్టిన వాడెవడు? సైతాను గనుక క్రీస్తుప్రభువు ముందుగా సైతానునే జయించెను (అరణ్యములో సైతాను శోధింపగా క్రీస్తుప్రభువు అతనిని దైవవాక్యమువల్ల జయించెను).

క్రీస్తుప్రభువు మనకు బదిలీ అయియున్నాడు. గనుక మనము చేయలేని పనులు ఆయన చేసిపెట్టును (రక్షకా నా వందనాలు నేను చేయలేని వన్ని నీవే చేసిపెట్టినావు). క్రీస్తు తనను జయించునని సాతాను తెలుసుకొని మనుష్యులలో ప్రవేశించి ఆయనను చంపి ఆయన సమాధిలో యుండిపోవుననుకొన్నాడు కాబోలు అయితే ఆయన లేచి పైకిపోయెను. వాడు ఇంకేమిచేయును. వాడిచేతకాక ఆయనమీద కోపము శిష్యులపై, ఇప్పటి వారిపై చూపుచున్నాడు. అందుకే శిష్యులను పట్టుకొని ఆ కాలములోని క్రీస్తు వ్యతిరేకులు హింసించినారు. నేటివరకు హింసించుచున్నారు. కాబట్టి హింసకులైనవారు మారి, క్రీస్తుయొక్క జయమును నమ్ముకున్న, వారికికూడా జయము కలుగును. ఆయన వెళ్లిపోయినను మనదగ్గరున్నారు. ఎందుకంటే ఆయన దేవుడు గనుక ఉంటానని అన్నాడు గనుక ఇది నమ్మండి. మీ పాపములు, మీ జబ్బులు మొదలైనవి అంతరించిపోవును.

షరా:- 1. రోగులకు ప్రార్థన చెప్పి చేయించవలెను. మరియు కూటస్తులందరిచేత ప్రార్థన చేయించవలెను. ఆ తరువాత ఒక మహాముఖ్యమైన ప్రశ్నవేయవలెను. ఇప్పుడు మీ మనస్సులో ఏలాగున్నది?

2. మీ జబ్బు ఏలాగున్నది? 3. ఇంటికి వెళ్లి ప్రార్థన చేసికొంటారా? అని అడుగవలెను.

కంఠత:- దేవుడు ప్రేమయైయున్నాడు.

ప్రార్థన:- ఓ తండ్రీ! సర్వజనాంగములవారు నీ సంఘముయొద్దకు ఉపదేశము నిమిత్తమై రావలెనని కోరుచున్న నీ అంతరంగ ప్రేమకు అనేక వందనములు. మరియు తండ్రీ! ఆ విధముగానే నీ సంఘముకూడా అనుదినము

నీ ఉపదేశము కొరకును నీ సహవాసాభివృద్ధి కొరకును, అనుదినము నీ యొద్దకు రావలెనని కోరుచున్న నీ అంతరంగ ప్రేమకు అనేక వందనములు. ఇది ఆదిసంఘముయొక్క వాడుక. వారు అనుదినము చేసికొన్నారు. ఈ కాలాంత సంఘముకూడ వారి మాదిరి ననుసరించి అనుదినము కూడుకొనే భాగ్యమనుగ్రహించుము అని వేడుకొనుచున్నాము. అనుదినము అన్నదికూడ ఆదిసంఘముయొక్క తలంపులోయున్న ఈ మాటకూడ నేటి సంఘముయొక్క తలంపులోను ఉండునట్లు ప్రవేశపెట్టుము. కుటుంబ ప్రార్థన అనుదినమున్నదిగదా అనియు, ఆదివార ఆరాధన ఉన్నదిగదా అనియు అప్పుడప్పుడు ప్రత్యేక కూటమున్నదిగదా అనియు, సంతుష్టిపడి ఊరుకొనక అనుదినము కూడ ముఖ్యముగా ఈ దినములయందు అవసరమని తోచేటట్లు నీ సంఘముయొక్క జ్ఞానమును వెలిగించుము. అన్యరాష్ట్రములవారైతే మొదట వారు సువార్త వినుటకును, నీ సంఘమైతే మహిమ సువార్త వినుటకును, నీ పాదములయొద్ద కూర్చుండుటకును త్వరపడే చురుకుదనము అనుగ్రహించుము. ఆది సంఘమునకు ఎన్ని పనులున్నను ప్రత్యేక దేవాలయము లేకపోయినను, ధనికులకున్నన్ని సౌకర్యములు లేకపోయినను అనుదినకూటము జరుపుకొనినట్లు నేటి సంఘముకూడా జరుపుకొనే శ్రద్ధననుగ్రహించుము. (మత్తయి 11:29) ప్రకారము నాయొద్ద నేర్చుకొనండి అని వ్రాయబడిన వాక్యముయొక్క నిజార్థమును గ్రహించుకొని ఆ పనిమీద అనుదినము సమావేశముకాగల సమయోచిత జ్ఞానము దయచేయుము.

వాక్యమువల్లను: 2) బైబిలువల్లను, 3) బోధకులవల్లలను నేర్చుకొనుచున్నవిగాక **"నాయొద్ద అనుమాట చొప్పున నీయొద్దకూడ నేర్చుకొనవలెననే ఆతురత కలిగించుము".** మూడు విధములైన నేర్పు మాత్రమేగాక నీయొద్ద నేర్పు ఎంతో అవరమని తోచేటట్లు దయచేయుము. పైమూడు విధములు నీయొద్ద నేర్చుకొనుటయే అయి ఉన్నప్పటికిని ప్రత్యేకముగా నాయొద్ద అని నీవు స్పష్టముగా వ్రాయించిన మాటను గౌరవించి అది ఎట్లో అని ప్రశ్నించుకొని ఆ మాటిని అనుసరించిన విధముగా ఈ నాలుగవదియు అనుసరించే అనుష్ఠాన శక్తి దయచేయుము ఆమేన్.

# ఏలియా ఉపవాసము 3-2-46

**1రాజు. 19:3-8; యోహాను 6:27-55; 2తిమో. 2:1-7**

మోషే 40 దినములు ఉపవాసము, ఏలియా 40 దినములు చేసిన ఉపవాసము 1రాజు. 19 అధ్యా॥ కర్మెలు కొండమీద చేసిన బలి అక్కడ నుండి రాజుభార్య చంపు కూటమి యూదాకు వెళ్లుట. బెయెర్షెబా నుండి బదరీవృక్షము క్రింద ఉండెను. ఒక దిన ప్రయాణము నడిచి ఆకలిచేత ఉండినపుడు దేవదూత ముట్టుకొని ఈ మాట చెప్పెను. లేచి భోజనము చేయుము దగ్గర రొట్టె, నీళ్లు ఉంది అది తిని నీళ్లు త్రాగెను. దేవదూత రెండవమారు వచ్చి ముట్టి భోజనము చేయుమని చెప్పి క్రొత్తమాట చెప్పెను. నీవు దూరప్రయాణము చేయవలెను అని చెప్పెను. అప్పుడు హోరేబుకొండకు ఏలియా వెళ్లెను. అరణ్యములో 40 రాత్రులు, 40 పగళ్లు నడిచెను. అక్కడ చేరి హోరేబు కొండలో ఒక నివాసము ఏర్పాటు చేసికొనెను. దూత భోజనము పెట్టిన ఆ భోజనముద్వారా 40 దివారాత్రులు నడిచెను. ఈ ప్రయాణము, ఈ అరణ్యము పూర్వము ఇశ్రాయేలీయులు నడచినది. బైబిలులో ఎవరైనాసరే ఒకపూట భోజనముచేసి 40 దివారాత్రులు నడిచారా? ప్రభువు తపస్సులో ఉండెను. మోషే ప్రయాణము చేయలేదు గాని ఏలియా 40 దినములు ప్రయాణము చేసెను. దూతవచ్చి ఏలియాను ముట్టుకొనెను. స్వరము వినెను. పరిచర్య చేయించుకొనెను. ఎంత ధన్యుడు? మొదట కాకులు పరిచర్య చేసెను. దేవునికి అసాధ్యము ఏమున్నది? దేవుడు కాకులచేత ఆహారము తెచ్చి విశ్వాసులను పోషించును. చేసినది ఎక్కడని తెలియదుగాని రికార్డులో ఉన్నది మాత్రము అక్కడ ఉన్నది రొట్టె. ఏలియా బేయెర్షెబా చేసిన పని ఏమి? సేవకులను పెట్టి అబ్రాహాము కొండ ఎక్కెను. ఏలియా సేవకుని క్రిందపెట్టి బదరీ చెట్టుకు వెళ్లి ప్రార్థనలోయుండెను. క్రీస్తుప్రభువు 9మంది శిష్యులను కొండక్రిందపెట్టి ప్రభువు కొండ ఎక్కెను. దాసులే తన అవస్థ చూడకూడదు గనుక వారిని అక్కడపెట్టి వెళ్లెను. ప్రభువు దేవుని నోటనుండి వచ్చిన మాటద్వారా జీవించును. ఇక్కడ రొట్టెకాదు గాని దేవుని మాటద్వారా దీవెన పొందితిని. బలముపొందెను. దేవుని పిలుపు ఉండవలెను. ఏలియాను ప్రత్యేకమైన పనికి పిలిచాడు గనుక ప్రత్యేకమైన పని, ప్రత్యేకమైన శక్తి అవసరము. గనుక అట్లు చేసెను. దేవుడిప్పుడుకూడా ఇట్లు చేయవచ్చును. దేవుడు నన్ను ప్రత్యేకమైన పనికి పిలువవలెను. అప్పుడు ఆహారము లేకుండా ఉండవచ్చును.

బబులోనులో దేవుని గొప్ప అద్భుతము 4గురు పిల్లలు మామూలు భోజనము మాకు చాలును అనెను. ఈ 4గురు బాలుర ముఖములు కళగా నుండెను. సామాన్య ఆహారమువలన పుష్ఠి, బలము, ఆరోగ్యము, కళ వచ్చెను. దేవుని ఆశీర్వాదమువల్ల ఇట్లు జరిగెను. ఏలియాకు సామాన్య ఆహారము శక్తికి మించిన శక్తి వచ్చెను. సామాన్యశక్తికంటె గొప్ప శక్తి వచ్చెను. ఇది దేవునివలన కలిగెను. దీవెన ఆహారమువల్ల శక్తివచ్చినది అని ఉన్నది. దానియేలుతో ఇంకా ఉన్నవారికికూడ శక్తివచ్చినది. మనకును వచ్చును. వేరే పని ఉంటే ఏర్పాటు ఉంటే ప్రత్యేకమైన పిలుపు, ప్రత్యేకమైన ఏర్పాటు ఉంటే ప్రత్యేకమైన శక్తి ఉండును. 40 దినములు ఒకచోట ఉండుట కష్టము. ప్రయాణముచేయుట కష్టమా? ఇది మహా అద్భుతము. ఉపవాస ప్రార్థనలను ఇతరులకు కనబడకుండ ప్రభువు చేయమనెను. అంటే ప్రభువు చెప్పినట్లు నీర్సము కలుగకుండ ఉండవలెను. అట్లుండగలిగితే ఉపవాసము చేయవచ్చును. ప్రత్యేకమైన పని ఉంటే ప్రత్యేకమైన శక్తి దేవుడిచ్చును చేయండి. ప్రత్యేకశక్తి ఇవ్వకపోతే ఉపవాసము వల్ల బలహీనత కలుగును. మరణము సంభవించును. గాన చేయవలెను అనిగాని ఇప్పుడు ఉపవాస ప్రార్థన చేయవద్దని కొన్ని తెగలు ఉపవాసము చేయవద్దనుచున్నారు. ప్రభువు మార్కు 9:29 లో చెప్పినది ఉపవాసమువల్ల దయ్యమును వెళ్లగొట్టవచ్చుననెను. ఉపవాసము చేయునప్పుడు తైలము వ్రాసికొనమనెను. ముఖము కడుగుకొనమనెను.

పరిసయ్యులు నీ శిష్యులు ఉపవాసము చేయుటలేదనగా నేను వెళ్లిన తరువాత చేస్తారని ప్రభువు చెప్పెను. గనుక వీటిద్వారా ఉపవాసము చేయవచ్చును. అపో॥ పౌలు ఉపవాసమువల్ల ఆత్మకు మేలున్నదని చెప్పెను.

క్రొత్త నిబంధనలో ఈ నాలుగు ఉన్నవి గనుక సహింపునుబట్టి, ఇష్టమునుబట్టి చేయవచ్చునని ఒక తెగ, దీర్ఘ ప్రార్థనలు చేయవద్దని ఇంకొక తెగ అనుచున్నారు. గాని పరిసయ్యులు చేసిన ప్రార్థనలు చేయవద్దని ప్రభువు చెప్పినాడుగాని అనేక అంశములు ఉన్నప్పుడు ఎందుకు చేయకూడదు? ఒక అధికారియొద్దకు వెళ్లితే ఒకమాట ఉంటే ఒకమాటేగాక కొన్ని మాటలైన మాట్లాడవత్తును. చేసినది చేయకూడదుగాని ఎక్కువ ఉన్నవి గనుక చేయవలెను. పరిసయ్యులవలె ఎక్కువ సమయము గడుపుటకు అని మెప్పుకుగాని ఇక్కడ ఎక్కువ అంశములు ప్రార్థించుట 1) మోషే, 2) ఏలియా 3) యోనా ఎవరిది గొప్ప ఉపవాసము?

అబ్రాహాము తన కుమారుని బలి ఇచ్చుటకు వెళ్లెను. అప్పుడు 3 దినములలో దేవుడు ఆకాశనక్షత్రములవలె నీ సంతానమును చేస్తానన్నాడో ఇప్పుడు బలి ఇమ్మనుచున్నాడు ఇది ఏమి? అను ప్రశ్న అబ్రాహామునకు వచ్చినదా? రాలేదు. డేరా నుండి 3 దినముల ప్రయాణములలో గొప్ప శోధన ఉన్నది. 1) నర బలి వేయనా? అనగా అబ్రాహాము తన సొంత కుమారుని బలిగా అర్పించుట 2) నక్షత్రములవలె ఉంటారన్నాడు. 40 ఏండ్ల వయస్సుగల ఇస్సాకును వానిని చేతులారా బలివేయనా? ఇట్లు ఆలోచనలు కలిగేటందుకును 3 దినములు గడువు ఇచ్చెను. మన జీవితము ఒక గడువు అనగా 100సం॥ల గడువు ఉంటే 1) పాపశోధన 2) రోగశోధన 3) నింద శోధన 4) ఇబ్బంది శోధన 5) అవిశ్వాస శోధన కలిగేటందుకు దేవుడు మనకు జీవితము గడువు ఇచ్చెను. ఇది సైతానుకు ఇవ్వబడిన గడువు. మనకు జయించే గడువు ఇచ్చెను. మన ఆయుష్కాలము ఇచ్చెను. అబ్రాహామునకు శోధన ఆయుష్కాలము, జీవము, జయము ఈ మూడు ఉన్నవి. కుమారుడు నాయనా బలి అర్పణకు గొఱ్ఱెపిల్ల ఎక్కడ? అన్నపుడు, కత్తి ఎత్తేటప్పుడు, మూడు దినముల గడువును జయించెను గనుక విశ్వాసుల తండ్రి అని పేరువచ్చెను.

మనము జయించేటందుకు దేవుడు గడువులు ఇచ్చును. ఏలియాకు 40 దినముల గడువు ఇచ్చెను. నేను ఒకరోజు తిన్నాను రెండు బుడ్లు నీళ్లుత్రాగాను ఇంత ప్రయాణము చేయగలనా? అనే ప్రశ్న ఆయన మనస్సులోనికి వచ్చినట్లు 40 దినముల గడువు ఇచ్చెనుగాని ఏలియాగారి మనస్సులోనికి రాలేదు. అబ్రాహామునకు రాలేదు ఏలియాకు రాలేదు. ఏలియా మా పితరులు ఈ అరణ్యమందు నడచిరి. మన్నా తిన్నారు నీళ్లు వచ్చినవిగాని దేవుడు ఆ నీళ్లే నీకాహారము అనును. ఒక దిన ఆహారము 40 దివారాత్రములు సంతుష్టి పరచినది. క్రీస్తుప్రభువు 5రొట్టెలు 5వేల మందికి పెట్టెను. మనమట్లు చేయవలెనంటే చినగింజంతైనారాదు. ఒకదినమంటే ఒక సంవత్సరమని లెక్క. ఇశ్రాయేలీయులు 40 సంవత్సరములు ప్రయాణముచేసిరి (కాలమానమిది) దీనికి సూచనగా ఏలియా 40 దినములు ప్రయాణముచేసిరి. పూర్వికులు 40 సం॥లు చేస్తే నాకు 40 దినముల ప్రయాణము చేయు తరుణమిచ్చెనని సంతోషించెను. సాధుసుందర్‌సింగ్‌కూడ చేయలేక పోయెను గాని గొప్ప మేలు కలిగెను.

కొండమీద మోషేకు 40 దినములు ఏవిధమైన తలంపు రాకుండా దేవుని సన్నిధిలో ఉండెను. మనము ఒక అరగంటయినా ఉండలేము. ఏలియా దైవసన్నిధిలో

ఉన్నాడా? లేడా? ఏలియా కనబడని దేవుని సన్నిధిలో ఉండెను. ఇదే ఎక్కువ కష్టము. ***యెహోవాయొక్క సన్నిధి మీకుకూడ వచ్చును.*** బదరీవృక్షము నుండి హోరేబు కొండవరకు ఏలియాతో దేవుని సన్నిధి వెళ్లెను. ఈయనకు ఇశ్రాయేలీయుల వాగ్ధానమున్నది. ఏలియాకు అబ్రాహాముకు కలిగిన తలంపు కలిగి ఉండవచ్చును గాని లెక్కచేయలేదు. అరణ్యములో నేను వెళ్లవలెనుగాని మృగములున్నవి. ఏలియా మనవంటి స్వభావముగలవాడు యాకోబు 5:17. దీనినిబట్టి మన స్వభావము మనతో వచ్చును. ఏలియా తన స్వభావము మరచిపోయి వెళ్లెను. నా పితరులకంటె గొప్పవాడనా? అని మొదట అనెను. అలాగే పేతురుకూడ సందేహముపడి నీటిలో పడిపోయెను. పేతురు సందేహపడుట, ప్రభువు గద్దించి చేయి పట్టుకొని పైకి ఎత్తెను. ఇది ఒకసారే జరిగెను. ఏలియా అట్లు చేయలేదు.

మన నైజమును విడిచిపెట్టితే పైనుండి అగ్నియైనను, వర్షమైనను పడును. ప్రత్యేకమైన శక్తి, ప్రత్యేకమైన పని పిలుపు ఉంటేనే చేయవచ్చును. ఏలియా ఎదురేమి చెప్పలేదు. అగ్నిలోకి ముగ్గురు బాలురు వెళ్లిరి. మోషే దేవుని సన్నిధిలోనికి వెళ్లెను. పేతురు నీటిపై నడిచెను. **దైవజనుల లక్షణము ప్రశ్నలులేని విశ్వాసము.** దైవాశీర్వాదము వల్ల శక్తి, బలము సమస్తమును కలుగును గనుక అందుకే ప్రార్ధన చేసికొనుచున్నాము. దేవుని పని ఎక్కువ ఉంటే ఎక్కువ శక్తి ఇచ్చును. మనము ప్రార్ధన బైబిలు చదువుట మనము చేసే భక్తికి సరిపోవును. గాని మనము చేయు పనికి చాలా అవసరమగును. ఎక్కువ పని చేయవలెనంటే ప్రభువు ప్రత్యేక పిలుపు, శక్తి ఇచ్చును.

ఏలియా ప్రయాణము ఆహాబు శక్తికి మించి కోరుకొనలేదు గనుక దేవుడే ఇచ్చెను. మనము కూడా దేవుని సెలవుమీద వెళ్లవలెను. అట్లు చేయనియెడల మనకు అనేక శ్రమలు కలుగును. ఏలియా ప్రార్ధన స్థలమునుండి సన్నిధి స్థలమునకు వెళ్లవలెను. తరువాత పని చేయించవలెను. గనుక దేవుడిట్లు పనిచేసెను. 20వ అధ్యాయము నుండి దేవుని సన్నిధి కొండకు వెళ్లుటయే గొప్ప విషయము కాకులు ఏలియాయొద్దకు ఎగిరివచ్చెను గాని ఏలియా దేవునిసన్నిధికి ఎగిరివెళ్లెను. దేవుడు ఈ మాటలను దీవించునుగాక ఆమేన్.

8-11-1959వ సం॥ము గుంటూరులో దేవదాసు అయ్యగారు చేసిన ప్రసంగము

# 11-3-58 మంగళవారం ఉదయం

## ఎజ్రా 5:8లో మహా దేవునియొక్క మందిరమున్నది.

ఈ వాక్యములో ఉండే ముఖ్యమైన అంశములు మనము చదివినాము. అన్యులైనవారు, దేవుని బిడ్డలు కట్టుచున్న ఆలయమునకు ఒక పేరుపెట్టిరి. ఆ పేరు వారికి తోచిన బిరుదు. అదేమనగా **"మహా దేవుని గుడి"** అది మహా దేవుని గుడి అని ఎందుకు అనవలెను? వాళ్లుకొలిచే దేవుడు మహాదేవుడు కావాలిగాని, యూదులు కొలిచే దేవుడెట్లు మహాదేవుడు? ఆయన నిజముగా మహాదేవుడైన యెడల వారే వచ్చి కొలవాలి గాని రాజుకెందుకు అట్లు ఉత్తరపునఖలు వ్రాయాలి? వారేవచ్చి ఆ మహాదేవుని కొలవాలి, నమస్కరించాలి. బైబిలులో ఇది అన్యులనుగూర్చి ఉన్న ఒక మహా విడ్డూరంగా వ్రాయబడిన జరిగిన సంగతి. వారు (ఇతర మతస్థులు) ఒప్పుకొనుచున్నారుగాని, క్రైస్తవమతము మహాదేవుని మతమని తెలుసుగాని వారు ఆటంక పరచక మానరు. క్రైస్తవ మతసంస్థలు మంచిపనులు ఎన్నిచేసినా వారు ఆటంకపరచక మానరు. వారి ప్రయత్నములు ఎట్లు సాగెననగా, ఇశ్రాయేలీయులు చేయుపని వృద్ధి అగుచున్నది అని ఉన్నది. ఈ గుడి పని వృద్ధి అగుచున్నదని కన్నులారా చూచిరిగాని, వారి దుష్టనైజమునుబట్టి ఆపుచేయుటకు అట్లు చేసిరి. అట్లే మన ఇండియాలో క్రైస్తవమతము వృద్ధిచూచి మనము ఆపినా ఇది ఆగదు అనుకున్నారు. **మన దేశాధికారి నెహ్రూగారు ఒక సభలో ఏమి చెప్పిరనగా క్రైస్తవ మతము ఎంత ఆపవలెనన్నా అంత వృద్ధిలోనికి వస్తున్నదని చరిత్రనుబట్టి చెప్పిరి.** కాబట్టి క్రీస్తుమతము వృద్ధిలోనికి వచ్చివేసెను, ఆపుచేయలేమని అన్నారు. ఇప్పుడు విరోధులు క్రైస్తవమతమును ఆపవలెనని (ఆర్య సమాజకులు) ప్రయత్నించుచున్నారు. ఆర్యసమాజకులు "ఇవన్నీ తెలిసిన **నెహ్రూగారు సింహాసనముమీద ఉన్నంత కాలము క్రైస్తవమతము ఉండునుగాని మరొకరు వచ్చినా ఉండదు" అన్నారు.**

ఇదే క్రైస్తవమతము గూర్చి ఆనాడు రోమావారు "ఊహించిన" ఆగిపోవును అని అన్నారు గాని ఆగిందా? ఆ పని జరిగిందా? లోకచక్రవర్తులు ఆపవలెనన్నా ఆగిందా? క్రైస్తవ మతముయొక్క ఖ్యాతి ఈ 20 వందల సంవత్సరములలో మరింత వృద్ధిలోనికి వచ్చెను, ఆగదు. ప్రభువున్నంతకాలము. నెహ్రూగారున్నంత కాలముకాదు. కాబట్టి విశ్వాసులారా! కష్టములు రాక తప్పవు. శరీరానికి, జీవనానికి, శత్రువుల వల్ల దెబ్బలు వస్తాయి. మనము ప్రార్థనలో ఉంటే వారు గెలువరు. లేకపోతే జయమురాదు. మోషే చేతులెత్తినప్పుడు జయము కలిగింది. దింపినప్పుడు

అపజయము కలిగింది, సన్నిధి కూటములో ఆయా అంశములు పెట్టుచున్నారు గాని శత్రు భయముగూర్చి పెట్టుటలేదు.

యేసుక్రీస్తువారి (పై వస్త్రము-అంగీ) బట్ట ముట్టుకొనవలెనని విశ్వాసము ముదిరి 12సం॥ల నుంచి రక్తస్రావముచే బాధపడిన స్త్రీ బట్ట ముట్టుకొని బాగుపడింది. యాయీరు ఇంటిలో చిన్నది చచ్చేపోయింది. ప్రభువు ఆ బిడ్డను బాగుచేసిరి. ఇక్కడ ఈమె బ్రతికి ఉంది గానీ అక్కడ ఆ చిన్నది చచ్చే ఉంది. గనుక ప్రభువు బ్రతికున్న 12 యేండ్ల రక్తస్రావ స్త్రీయొక్క రక్తస్రావాన్ని, 12 యేండ్లు చనిపోయిన 12సం॥ల చిన్నదానిని బ్రతికించారు (మత్తయి 9:18-26; మార్కు 5:42). ఇది పన్నెండేండ్లే అది పన్నెండేండ్లే. *ఈమె పుట్టుగనే ఆమెకు వ్యాది ప్రారంభించింది.* ఆమెను ఈమెను ఒకేసారి బ్రతికించిరి. బైబిలులోని 66 పుస్తకములలో ఉన్న 62 పుస్తకాలలో **దేవుని మహిమ ఉన్నది. మిగిలిన 4 సువార్తలలో అధిక మహిమ ఉన్నది.**

4 సువార్తలు చదివినచో ఎవరికి జ్ఞానమురాదు? ఇందులోనే అసలు జ్ఞానముంది. అయితే, మనుషులు మరొక జ్ఞానమును వృద్ధిచేసికొనిరి. **అది గ్రంథాలయములవల్ల వృద్ధిచేసికొనిరి. వీటికి తోడు 4 సువార్తలలోని జ్ఞానము చేర్చాలి. అప్పుడు మనిషి జ్ఞానము సంపూర్తియగును.** రక్త స్రావ స్త్రీ వృత్తాంతములో ఒక స్త్రీ జబ్బుగానుండి మందు వేసికొంది. డబ్బు ఖర్చుచేసింది. డబ్బు ఖర్చు అయినది కాని బాధపోలేదు, పోలేదు, పోలేదు సరికదా! కాని డబ్బు పోయింది. ఆమె జబ్బు పోలేదుగాని, డబ్బుపోయింది అప్పటికి 12 సం॥లు అయిపోయాయి. వైద్యులయొద్దకు వెళ్లి ఈ 12 సం॥లు తీసికొన్న మందులు అవి అరిగిపోయాయి. ఇక మిగిలింది యేసుక్రీస్తుప్రభువే. గనుక 12సం॥లు నమ్మలేదు. ఈ 12 సం॥లు ప్రభువు మనస్సులో ఉన్నవి. ప్రభువు ఆ పనిమీదనే రోగులను బాగుచేయుటకే ఆయన వచ్చారు (మత్తయి 9:12,13). అవిశ్వాసులను, శరీర రోగులను బాగుచేయుటకు ప్రభువు వచ్చారు. జబ్బులకు ముందువాడే కథ తెలుసు ఆమెకు. ఆ రెండవ కథ తెలిసికొనుటకే ఆ 12 సం॥లు ఉంచాడు. అప్పుడీ ఆ అమ్మాయికి విశ్వాసము కుదిరినది. అక్కడ ఆ బిడ్డ పుట్టిందిగాని ఈమెలో 12సం॥లు పట్టింది. ఆ బిడ్డకు 9 నెలలే పట్టింది. ఈ మనుష్యుల కథ ఇట్లుంది. ***ప్రార్థన అయిపోయి ఆమేన్ అనగానే జబ్బు పోయింది అని అనుకొనవలెనట.*** పోలేదంటే దయ్యం, అవిశ్వాసముకూడా ఉంటుంది. పోయింది అనగానే పోతాది. క్రైస్తవులందరు చేసే గొప్ప పొరపాటు అదే. దేవుడు కలుగజేసిన మనిషికి అంత జ్ఞానముంటే దేవునికి ఇంకెంత జ్ఞానమున్నది? ***పోయిందనుకుంటే దయ్యము, జబ్బు, అవిశ్వాసము నుండి రక్తస్రావముతో బాధపడుచున్న బ్రతికి ఉన్నా, చచ్చినట్లుగా ఉన్న 12 యేండ్ల రక్తస్రావ రోగిని, చనిపోయిన 12 యేండ్ల చిన్నదానిని ప్రభువు బ్రతికించారు. అన్నీపోవును.*** ఆమేన్.

# ప్రభువు రక్తముద్వారానే జయము

ఆదాము, హవ్వ ఏదెను వనములో పాపములో పడకముందు ధనము, జ్ఞానము, శక్తి, పని లేకుండెను ఆది. 1:27-29; 3:23. వారు అప్పటివరకు జీవవృక్ష ఫలము తినలేదు, కానీ వారు దేవుని మాటకు విధేయత చూపిన అదికూడా వచ్చియుండును. మన ప్రభువులో నిత్యజీవమున్నది. మనమును ఆయనవలె ఉండగోరిన ఆయన జ్ఞానము, శక్తి మనకును వచ్చును. యేసుప్రభువునకు ఉన్న జ్ఞానము, ఆదాము జ్ఞానము కంటె గొప్పది. మనము జ్ఞానమును ప్రభువుయొద్ద సంపాదించినయెడల, పరసంబంధమైన జ్ఞానము మనకు వచ్చును. 1కొరింథి. 12 అధ్యా॥. యేసుప్రభువు పునరుత్థానుడైన తర్వాత ఆరోహణుడై వెళ్లేటప్పుడు నేను మరల తిరిగి వస్తానని వాగ్దానము చేసినాడు. ఆయన నిజముగా వస్తూయున్నారని గురుతులు కనబడుచున్నవి. ఎవరు సిద్ధపడిరో ఎవరు ఎదురు చూస్తూయున్నారో, వారు ఆయనద్వారా పైకెత్తబడుదురు. ఆ దినమున ఆయనను చూతురు ఆయన రహస్యములన్ని తెలుసుకొందుము. నిరీక్షణ కలిగిన మహిమ. దృష్టాంతము: పిల్లవాడు బడికివెళ్ళి అన్నీ ఒక దినమే నేర్చుకొనజాలడు. ఆలాగే మనమును అన్నీ ఒకసారి నేర్చుకొనలేము. పాఠశాల బిడ్డలు తమ తరగతుల వరుసలో పై తరగతికి వెళ్లుదురు. ఈ నిరీక్షణ బిడ్డలకుగలదు. మనము దైవిక జ్ఞానము పొందవలెను. ఇవియొక దినము తెలియును. జ్ఞానము ఆయనదూతలను బట్టియు కెరూబులనుబట్టియు, మహిమనుబట్టియు వచ్చును సామె. 8:4, జ్ఞానము ఘోషించుచున్నది. మనుష్యుడు : మనము బుద్ధిహీనులమై పోయినాము తీతు 3:3 మనము అవివేకులము.

యేసుప్రభువును పొందనివారు బుద్ధిహీనులుగాను ఉన్నారు. ఇది పాపియొక్క స్థితి. అవిధేయులు అవివేకులు, మోసపర్చబడినవారు, నానావిధమైన దురాశలకు లోనగుచున్నారు. ఇది మన అంతరంగము. మనమాయనను పొందినప్పుడు జ్ఞానులమగుచున్నాము 1కొరింథి 13:7-10 సామె 8:5 బుద్ధిహీనులలకు బుద్ధి ఎట్లున్నది తెలుసుకొనవలెను. దేవుని ఆత్మ ఇప్పుడు పిలుస్తూనేయున్నది. దేవుని ఆత్మకు హక్కు ఉన్నది. యేసుప్రభువు సత్యమైయున్నాడు. ఆయన సత్యము మిమ్ములను స్వతంత్రులనుగా చేయును (యోహాను 8:31-33). అనేకమంది చిన్నబిడ్డవలెనే ముంటున్నారు. ఆత్మీయ జీవితములో ఎదగనే మనము ఆయనలో నివసించినప్పుడు అప్పుడాయన అనేక రహస్యములు మనకు బైలుపరచును సామె 8:4. తెలివి జ్ఞానముతో నిండి ఉన్నా ఆయనకు విధేయత చూపవలెను యోహాను 7:17. ఆయన చిత్తము చొప్పున చేయవలెను. సామె 8:11 జ్ఞానము ముత్యములకన్న శ్రేష్టమైనది. లోకమంతా పొందిన ఏమిలేదు, జ్ఞానము పొందవలెను. ఇదే నిజమైన దైవజ్ఞానము సామె 8:14. పరాక్రమము 8:34 నా గడపయొద్ద కనిపెట్టుకొని; 8:35 నన్ను కనుగొనువాడు జీవమును

కనుగొనును. బిక్షగాండ్లను పోలియుండకుడి. దృష్టాంతము: ఒకరు బాగా చదువుకొని డాక్టరైయుండును, గాని తెలివిలేని బుద్ధిహీనునివలె అనవసరమైనవాటికి డబ్బు వ్యర్ధముగా ఉపయోగించును.

హెబ్రీ. 1:13,14; 1కొరింథి. 6:3లో మనము దేవదూతలకు తీర్పుతీర్చుదుము అని వ్రాయబడియున్నది. పనులలో సహాయపడుటకు అందరకు అనేకమంది సేవకులున్నారు. మనకు దేవదూతలు సేవచేయుదురు. మనము క్రీస్తు రక్తముచేత కడుగబడితే దేవదూతలు సేవచేయును హెబ్రీ. 1 చివర వచనము. ప్రభువు శరీర రక్తములద్వారా కలిగే ఈ శక్తి, అధికారము ఆదామునకు ఇచ్చినదానికంటె మనకు ఎక్కువ. రోమా. 8:29,30. ఆయన తన కుమారుని సారూప్యమునకు మనలను మార్చును ***పరసంబంధమైన రహస్యములను మనమాయనకు లోబడితే గ్రాహ్యమగును (అర్ధమగును).*** మనలను తన సారూప్యము గలవారినిగా చేయవలెనని తలంచవలెను. ఆయనవలె మనము అయ్యేవరకు ఆయనకు తృప్తిలేదు. గనుక నీకాలమును నీసమస్తమును దేవునికొరకు వాడవలెను మత్తయి 12:36. మనము చేయు వ్యర్ధమైన ప్రతి సంగతికి లెక్కచెప్పవలెను. యేసుప్రభువు మాటలలో వ్యర్ధమైన మాటలులేవు. ఆయన చెప్పినది నెరవేర్చును. అంధకారశక్తులను చంపుటకు దేవునిశక్తి పొందవలెను. వాక్యము చెప్పునప్పుడు నిద్రపోకూడదు. లోకస్థులు సినిమాలకుపోయి నిద్రపోరు. దేవుని వాక్యము దగ్గర నిద్రవచ్చును. ***దేవుని వాక్యమును శ్రద్ధగా ఆలకించినయెడల దేవుని సింహాసనముమీద కూర్చుండుటకు నేర్చుకొందురు.*** జయించువారు వీటిని స్వతంత్రించుకొందురు. ఆ మహిమను ఎక్కువగా కోరండి. యోహాను 14:2లో ఆన అంటున్నారు. నా తండ్రి ఇంట అనేక నివాసములుకలవు నేను మీకు స్థలము సిద్ధపరుచుదును. మిమ్మును తీసికొనివెళ్లుదును. మీరు ప్రభువు ఆత్మతో నింపబడినప్పుడు మీరు ఆయనలో నున్నప్పుడు ఆయన దృష్టిలో మీరు ఎంతో గొప్పవారు. పౌలు కొరకు ఏ రక్తము చిందింపబడెనో అదే మనకును చిందింపబడెను.

ప్రకటన 12:11 గొర్రెపిల్ల రక్తమునుబట్టి జయించినవారు ఎట్లు సైతానును జయించిరి. రక్తముద్వారా మీరు ప్రభువునకు మహిమనిచ్చిన జయించెదరు. ప్రతి దినము మీ పాపములు ఒప్పుకొనిన ప్రభువు తన రక్తముతో మిమ్మును కడుగును. ప్రభువా! నీ రక్తముచేత నా నోటిని, కండ్లను, చేతులను కడుగుము. ఇట్లు ప్రతిదినము ఒప్పుకో! ప్రతిదినము తప్పుమాట విషయము, మాటల విషయములలో నీ రక్తముతో కడుగుము అని అడగండి. నీ సాక్ష్యముద్వారా నీ ప్రభుని రక్తమని నీవు మహిమపరచెదవు. అదే రీతిగా జయించెదవు. ఆయన రక్తముద్వారానే జయము. నీవు ప్రతిదినమును కడుగబడినట్లయితే నీకు దేవుని సంగతులకొరకై ఆకలి దప్పులు వచ్చును. మీరు జయజీవితము పొందేదానికి ప్రార్థిస్తూయున్నారా? విడువక విసుకక ప్రార్థించిన యెడల జయము పొందెదము.

# కాకాని స్వస్థశాల బ్యాటరీల పాఠము 30-1-56

ప్రార్థన:- పరిశుద్ధాత్ముడవైన దేవా! ఇక్కడ ఉన్న మాలో ప్రతివారితో మాటలాడుము ఆమేన్.

1. సజ్జనులారా! ఆశగలిగి ఉన్నందువలన సజ్జనులని పేరుపొందిన వారలారా! మీలో ఆశ ఉన్నది గనుక మీరు సజ్జనులే. ఎందుచేత? దుర్జనులైనను మీరు సజ్జనులే. ఎందుకంటే **ఆశ మీలో ఉన్నది** గనుక.
2. ఇంకా ఎందుకు సజ్జనులంటే **ప్రయాసపడి ఇంతదూరము** వచ్చినారు గనుక సజ్జనులే.
3. ఇంకా ఎందుకనగా **అల్లరి చేయక, పరాకుగా ఉండకుండ** ఉంటారు గనుక సజ్జనులే.
4. వినుటే కాదు గాని, విన్నదానిని **నమ్మి తలంచుకొంటారు** గనుక సజ్జనులే.
5. మీలోని కష్టాలు, నష్టాలు, చిక్కులు **పోగొట్టుకొనుటకు** వచ్చినారు గనుక సజ్జనులే.
6. ఈ జీవాంతమందు ఆయన **మోక్షానికి మిమ్మును చేర్చుకుంటారని** నమ్మి వచ్చినారు గనుక సజ్జనులే.
7. మేము **దేవుని బిడ్డలమే గాని దయ్యము బిడ్డలము కాదని** అనుకుంటున్నారు గనుక సజ్జనులే ఇన్ని కారణములున్నవి గనుక ఇక (1) పాపులు కాదు, (2) రోగులు కాదు, (3) బీదలు కాదు, (4) అజ్ఞానులు కాదు. జ్ఞానులే. ఎందుకనగా మమ్మునుబట్టికాక క్రీస్తునుబట్టే. మమ్మును బట్టి, మిమ్మునుబట్టికాదు గాని క్రీస్తునుబట్టి పరిశుద్ధులము.

   బ్యాటరీ అనగా ఏమిటంటే అది నొక్కితే వెలుతురు వచ్చును. ఇది రాత్రికాదు గనుక ఆ బ్యాటరీని గురించి అక్కడ పెట్టివేయండి.

ఆసుపత్రినుండి వచ్చిన వారెవరైనా ఉన్నారా? వారికి తెలుసు. వాతము నొప్పులు గలవారికి బ్యాటరీ పెట్టించిన (ఎక్కించిన) వాతమును హరించును. దానిలోని కరెంటు శక్తి శరీరములోనికి వెళ్ళి శరీరములోని వాతమును బైటికి లాగివేయును. ఎప్పుడైనా విన్నారా? బ్యాటరీలో కరెంటు ఉండి శరీరములోనికి వెళ్ళి పనిచేయును.

50 సం॥రాల క్రితము రాజమండ్రిలో మిషనెరీలు బ్యాటరీని చూపించిరి. అప్పుడు 10 మంది పిల్లలను వరుసగా నిలువబెట్టి మొదటి కుర్రవానికి ఆ బ్యాటరీ

అంటించగా, చివరి కుర్రవాడు అబ్బా! అన్నాడు. ఎందుకనగా ఒకరికొకరు అంటుకొనియున్నారు. ఒకరి చెయ్యి ఒకరు పట్టుకొని యున్నారు గనుక మొదటి వానినుండి చివరి వానిలోనికి కరెంటు వచ్చినది. అనగా వెళ్ళినది. మనిషిలో చెముడు, మూగ, కడుపు నొప్పి, చర్మవ్యాధి, జ్వరం, గాలి (దయ్యము), కన్ను నొప్పి, పన్నునొప్పి మొదలైనవన్నీ మనిషి శరీరములో అలుముకొని ఉన్నవి. కాబట్టి దేవుడు మనకొక బ్యాటరీ ఇచ్చాడు. ఆ బ్యాటరీని నొక్కితే ఒంటిలో ఉన్న ఈ జబ్బులన్నీ బైటికిపోవును. ఆ కరెంటు అన్నిటికి వెళ్లును. ఇందాక ఆ 10 మందిలోనికి కరెంటు వెళ్ళినట్లు అన్ని జబ్బులలోనికి వెళ్ళును.

**ఆ బేటరీ బైబిలులోని దేవుని వాక్యమే.** దీనిలో ఎవరికి తగిన వాక్యాలు వారికి ఉన్నవి.

**1. 1యోహాను 1:7లో యేసురక్తము ప్రతిపాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును అని ఉన్నది.** ఒకప్పుడు ఒక ముసలాయన చావ సిద్ధముగా నుండి మంచము పట్టి బైబిలైనను చదువ శక్తిలేక, మనుమరాలిని పిలిచి, కూర్చొనమని బైబిలు చేతికిచ్చి చదవమన్నాడు. 1యోహాను 1:7 చదివెను. బైబిలంతా ఒక బేటరీ. ఈ ఒక్క వాక్యమే ఒక బ్యాటరీ. ఇది పాపాత్ముల బేటరీ. ఒకవేళ ఇక్కడ పాపముగలవారు లేకపోయినా, పాపమువలన వచ్చిన బాధగలవారికికూడ ఈ వాక్యమే బేటరీ. ఇందాక బేటరీ వాతము గలవారికి; ఈ బేటరీ పాపముగలవారికి, పాపఫలితములు గలవారికిని. ఈ బేటరీతో పాపము పోతుంది. ఈ రెండు బేటరీలలో రెండవ బేటరీ గొప్పది. ఇది పాపాన్ని, పాప ఫలితాన్ని పోగొడుతుంది. దీనిలో బేటరీ శక్తి రక్తమే. ఆ రక్తము యేసుప్రభువు జీవము. మన శరీరము తెగితే రక్తము వచ్చును. యేసురక్తము అట్టి మన రక్తము వంటిదికాదు. ప్రభువు రక్తమునదే జీవము. ఆ జీవము రక్తమునుబట్టి వస్తుంది.

మంచముమీద తాత మనుమరాలితో– 'పాపము పోవునని ఉన్నదిగదా?' అలాగైతే ఆ వాక్యం మరలా చదువుమనగా చదివెను. ఓహో, పాపము పోవునని ఉన్నది గనుక నావ్రేలు రక్తము అని ఉన్న ఆ వాక్యముమీద పెట్టుమనగా పెట్టెను. నావ్రేలు అక్కడపెట్టి మరలా చదువుమనగా చదివెను. అప్పుడు తాత అన్నాడు **'ఓహో! నా వ్రేలులోనుండి జల్ జల్మంటు ఏమిటో లోపలికి వెళ్లుచున్నదన్నాడు** అదే రక్తముయొక్కయు, వాక్యముయొక్కయు కరెంటు. మరలా చదివించెను. తాతగారు సంతోషించి దాని పవర్ నాలోనికి వెళ్ళిందనెను. హా! నాపాపాలన్నీ పోయినవనెను. ఇక సుఖంగా నిద్రపోతానని కండ్లు మూసికొని పరలోకానికి వెళ్లెను.

పాపాలు పోయెను గాన మోక్షానికి వెళ్లెను గనుక మీరును మీ ఇంటికి వెళ్లి పాపము కనబడితే ఈ వాక్యము తీసి దానిమీద మీ వ్రేలు పెట్టి చదివించి, యేసుప్రభువా! ఈ వాక్యము లోని కరెంటు నాలో వ్యాపింపజేయుమని ప్రార్థించిన ఆయన రక్తములోని జీవము కరెంటువలె లోనికి వచ్చివేయును.

**2. నిర్గమ. 15:26 నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే.** యెహోవా అనగా దేవుడు. ఆయన చెప్పినది మిమ్మును అని అనలేదుగాని **'నిన్ను** స్వస్థపరచు యెహోవాను నేనే' అనెను. నిన్ను అనగా ఒక్కొక్కనిని అన్నమాట. కాబట్టి మీలో ఎవరికైనా జబ్బు చేసినా, అనారోగ్యం ఉన్నా, ఈ వాక్యంపై మీ వ్రేలు పెట్టండి. ఇక్కడ పాపమున్నవారు కాదు. జబ్బుగా నున్నవారు, వ్రేలు పెట్టాలి. అప్పుడు వాక్య కరెంటు శరీరములోని జబ్బులోనికి వెళ్ళును. నీ శరీరములో (ఎన్ని జబ్బులున్నా) అన్ని జబ్బులలోనికి ఈ కరెంటు వెళ్లుచున్నది. జబ్బులో ఈ వాక్యము చదవండి. మీరేకాదు, ఎవరైనా జబ్బుగలవారు వచ్చి అడిగిన వారి వ్రేలుపెట్టి చదవండి, చదివించండి.

**3. మత్తయి 6:25-34 బీదల కొరకు.** బీదలకొరకు; ఇంకా ఉప్పు, నీళ్ళు, దొరకని ఇబ్బందిపరులకొరకు; ఇట్టి వారందరి కొరకు ఇంకొక బ్యాటరీ ఏమి తిందుమో అని విచారించకండి. ఏమి త్రాగుదుమో అని విచారించకండి. ఏమి ధరించుకొందుమో అని విచారించకండి, చింతింపకండి. 1) తినుట, 2) త్రాగుట, 3) ధరించుకొనుటనుగూర్చి చింతించవద్దు. ఆహారమున్నది, నీరున్నది, వస్త్రములున్నవి. పరలోకమునుండి ప్రభువు సప్లై అందిస్తున్నారు. ఇబ్బందిలో ఇది చదివి, చదివించుకొనండి. వ్రేలు దీనిపైపెట్టి చదివిన వాక్య కరెంటు శరీరములోని (1) ఇబ్బందిలోనికి వెళ్ళుచున్నది, (2) కొదువలోనికి (3) పేదరికములోనికి (4) కరువులోనికి వెళ్ళుచున్నది. ఈ నాల్గింటిలోనికి ఈ కరెంటు వెళ్ళిన, కొదువలు తీరి, భాగ్యవంతులకంటే భాగ్యవంతులగుదురు. బ్యాంకులో సొమ్ము లేకపోయినా, మత్తయి 6:25-34 వాక్యంలోని భూలోక బ్యాంకులో దొరుకును. ఆలాగు చేసి చూడండి. మూడు రకాలు చెప్పినాను అట్టి స్థితిలో వారున్నారు గనుక అవి వారికి అవసరము.

**4. యాకోబు 4:7 అపవాదిని ఎదిరించుడి అప్పుడు వాడు మీయొద్దనుండి పారిపోవును.** అపవాది అనగా (1) దయ్యమును, (2) సాతానును ఎదిరించుడి. అప్పుడు వాడు మీయొద్దనుండి పారిపోవును. (3) గాలిని ఎదిరించుడి, (4) భూతమును ఎదిరించుడి, (5) పిశాచిని ఎదిరించుడి, (6) అపవాదిని ఎదిరించుడి.

అప్పుడు వాడు మీయొద్దనుండి పారిపోవును. ఇప్పుడు ఇక్కడ ఉన్నవారిలో ఎవరిలోనైనా పైవన్నీ ఉన్నా, వాటిలో ఒకటియైనా ఉన్నా; ఈ వాక్యం పై వ్రేలుపెట్టి చదివి, చదివించాలి. అప్పుడు వాడు పారిపోవును. వాక్యంలోని కరెంటు వానిలోనికి, వాటిలోనికి వెళ్ళును. అప్పుడు అపవాది పారిపోవును. ఈ వాక్యాన్నిబట్టి వాడు పిరికివాడే. దయ్యానికి ఈ వాక్యం అన్నా అదురు, బెదురు, భయము, దుడుకు.

**5. యోహాను 14:14 నా నామమును బట్టి మీరు నన్నేమి అడిగినను నేను చేతును.** 'ఏమి' అనగా ఏమి అడిగినా సరే. ఇందులో పాపాన్ని, జబ్బులనుగూర్చి, పేదరికము, దయ్యాల్నిగూర్చికాదు. ఇవన్నీ, ఇంకా ఏమైనా ఉంటే అవికూడా కలిపిన వాటినిగూర్చికూడ అని ఉన్నది. 'ఏమి' అనేదానిలో కరెంటు ఉన్నది. ఇందాక చెప్పిన జబ్బులు, పాపాలు, అవస్థలు, ఇంకా ఏమైనా ఉంటే అవి కలిపినవి. ఈ 5 బేటరీలలో ఏది గొప్పదనగా: 'ఏమి' అని ఉన్నదే, అదే గొప్పది. దానిలో అన్నీ ఉన్నవి. మీరు తెలివిగలవారైన, మీ బైబిలు అట్టమీద యోహాను 14:14లోని వాక్యము వ్రాసికొనండి. అనగా మొదటి ఆకు మొదలు చివరి ఆకు వరకు మనిషికి కావలసినవి: 1) విశ్వాసము, 2) పరిశుద్ధత, 3) పాడే శక్తి, 4) చదివే శక్తి, 5) మోక్షానికి వెళ్తాననే ధైర్యము, 6) ప్రార్థనలన్నీ నెరవేర్చుననే నమ్మిక, 7) నాకు కావలసినవి, అడుగనివి, తెలియనివి, అన్నీ ఇస్తారు; 8) మంచి సంగతులు బోధపడే శక్తి, 9) అన్ని భాగ్యాలు, 10) అన్ని అవస్థల నివారణ; ఈ బేటరీలో ఉన్నవి. ఏమి అనే దానిలో బైబిలులోని 365 బేటరీలు ఉన్నవి.

ఒక సంవత్సరమునకు 365 రోజులు. రోజుకు ఒక బేటరీ వాడుకొనండి. సంవత్సరానికి చాలును. మీరెంత భాగ్యవంతులు! ఈ బైబిలు గ్రంథమున్నవారు ఆ కరెంటు ఉపయోగించిన ధనికులు, జ్ఞానులు, శక్తిగలవారగుదురు. ఇది (బైబిలు) లేనియెడల అది (బేటరీ) మీకుండదు. ఈ సంగతులను మర్చిపోక అందరికి చెప్పండి.

ఆశీర్వాదముకూడా 365 బేటరీలలో ఒక బేటరీ. ఈ దీవెన చెప్పుచుండగా మీదృష్టి దానిపై ఉంచండి. ఇది నా దీవెన కాదు. యేసుప్రభువు దీవెన.

ప్రార్థన:- ఓ యేసుప్రభువా! ఈ తైలమును దీవించుము. ఈ తైలమును ఎవరు వ్రాసికొందురో వారిని దీవించుము. ఈ తైలములోనుంచి, దీవెనలోనుంచి కరెంటు ప్రతివారిలోనికి వెళ్ళునట్లు దీవించుము. ఆమేన్.

బేటరీ అబ్బాయి చేతికి అంటించినప్పుడు కదలవద్దు, మెదలవద్దు, జాగ్రత్త అంటారు. దీవెన తలంచండి, వేరే తలంపు అక్కరలేదు. ఆమేన్.

# మతోద్ధారణ పండుగ

**ఎఫెసీ 5:15,16; కొలస్సీ 4:5; 2కొరింథీ. 6:2-11; సౌలు, పేతురు అపో॥కార్య. 16:25,26; 12:5-10.**

**ప్రార్థన:-** తండ్రీ! నీ అమూల్య వాక్యవర్తమానము అందించుము. వర్షాకాలమందు గొట్టములలోనుండి పడు నీళ్లక్రింద పిల్లలు శుభ్రపడునట్లు మా ఆత్మీయ జీవితమును ప్రతిదినము శుభ్రముచేసి, దిద్దుబాటుచేయుము. ఈ వర్తమానము చదువు ప్రతి ఒక్కరు ఈ వర్తమానము నాకుకాదు అని అనుకొనక దానిని అంగీకరించు కృప దయచేయుము. దేవుని వాక్యమును విని, నమ్మి, ప్రవర్తించుట వలన ఒక అనుభవము. దేవుని వాక్యమును ప్రకటించుటవలన మరియొక అనుభవము వచ్చును. దేవుడు మోషేగారి ద్వారా శాపములు, దీవెనలుగల ప్రసంగములు రెండుసార్లు ఇశ్రాయేలీయులకు వినిపించెను (లేవీ. 26; ద్వితీ 28). మోషే మొదటగా లేవీయకాండములో ఆయన సేవలోను, రెండవదిగా ద్వితియోపదేశకాండములో తన జీవితాంతమందు వినిపించెను, చివర ఆయన మరణము చివరి అధ్యాయములో నున్నది. దేవుడు జర్మని దేశములో లూథరును లేపి గ్రంథమును బైటికి తీసెను. బైబిలు గ్రంథములోని వాక్య ప్రసంగములను కూడా వినిపించెను. బైబిలులో వర్తమానములు తీయుట గొప్ప పని. బైబిలు బైటికి తీయుటనుబట్టి డి.యల్. మూడీ మొదలైన భక్తులైన వారు వర్తమానములు తీసి వ్రాసిరి. 20వ శతాబ్ధములో రేడియోలద్వారా ప్రసంగములు అన్ని దేశములకు పంపి వినిపించుటకు 14 దినములలో లూథరు స్థితి ఐరోపా అంతా వినబడెను.

అధునిక సమాచార పద్ధతుల ద్వారా ఇప్పుడు ప్రసంగము చేసిన అన్ని దేశములకు ఒకేసారి, ఒకే సమయమందు వినబడును. అందరు ఒకచోట ప్రసంగించినవి బైబిలు గ్రంథములోనివే. ఈవేళ మతోద్ధారణ పండుగ. దేవుడు మోషేకు ప్రవక్తలకు, శిష్యులకు, యోహానుకు కాల క్రమమున బైలుపర్చినాడు. తుదకు "బైబిలు మిషను" బైలుపడినది. రాకడకు ఇంకా బైలుపర్చును. వెయ్యేండ్లలో ఇంకా బైలుపర్చును. లూథరు 16వ శతాబ్ధములో బైబిలు బైటికి తీసెను. దానిని ఇప్పుడు ఆచరించి దీవెనలకు స్తుతించుచున్నాము. లూథర్‌కు బైబిలు విషయము ఇంతవరకు వచ్చునని తెలియదు గాని, ఇంకను వృద్ధిలోనికి వచ్చుచున్నది. లూథరు బైబిలు బయటికి తీసి ఆకాల ప్రజలకు చూపించగానే శత్రువులు రేగిరి. ఎలాగంటే దీపము వెలిగించగానే పురుగులు చేరును. మార్టిన్ లూథర్‌ను ఆనాటి క్రైస్తవ

మతసంఘ పెద్దలు ఆయనను పంది అనిరి. ద్రాక్షతోట పాడుచేయు పంది అనిరి. త్రాగుబోతు అనిరి. లూథరు తన జీవితములో 67 సం॥లు జీవించి లూథరు అనేక గ్రంథములు చదివి, చివరి దశలో గుండెనొప్పి చేత చనిపోయెను. అయినప్పటికిని నేటికిని జర్మనీ దేశములో వ్రాతలున్నవి. వాటిలో కొన్ని జర్మనీ భాషనుండి తర్జుమాకానివి కలవు. అవి ఎంతో సంతోషకరమైనవి. అటంకములు, నిందలున్న దేవునిరాజ్యము సాగవలెను. లూథరు ధైర్యముగానేయుండి ఒక్కసారె నిరాశపడెను. ఆయనచుట్టు శత్రువులుండిరి. వారిచుట్టు ఫెడ్రిక్ గవర్నమెంటు సంబంధీకులు వ్రాతలో మిలాంగ్టన్ అనే స్నేహితుడు శత్రువులున్నా స్నేహితులున్నారు గనుక సాగించెను. అది మాత్రమేగాక ముఖ్యముగా కష్టకాలములు రాకమానవు గనుక ఉపయోగము చేసికొనండి. దీనికున్న ముగింపుకాదు మనము పెట్టుకొన్న ముగింపు దేవుడు ఈ వర్తమానమును దీవించునుగాక!

ప్రార్థన:- కష్టములు ఎట్లు నివారణగాని ఎట్లు వచ్చినదని నాడు ఆలోచన, పాము వచ్చింది చంపునట్లు ప్రయత్నించవలెనుగాని ఎట్లు వచ్చినదని ఆలోచింపకూడదు. అలాగే కష్టములు, కరవులు మొదలైనవి వచ్చినవి. చిక్కు విడదీసుకొనే ఉపాయము కలిగించుము. నాకేమి కొదువ అని సంతోషముతో పౌలు సీలలు పాడినట్లు పాడవలెను. బద్ధకమునకు అజ్ఞానమునకు చోటియ్యక, పాము వివేకము, పావురమువలెను నిష్కళంకముగా నుండునట్లు కృప దయచేయుము. 4వేల సం॥ల క్రింతము జరిగినవి జ్ఞాపకముంచుకొని సంతోషించుచున్నాము. బైబిళ్లు దొరకు కృప దయచేయుము. లూథరు గారికి దొరికినట్లు అందరికి అంచ్చులో దొరికే కృప దయచేయుము. ఈ గ్రంథము చదువుచు వ్రాసికొనే కృప దయచేయుము.

# 22-9-57 సంస్కార, బాప్తిస్మ ఆదివారము

**ఆది 2:1; మార్కు 16:15; 1కొరింథీ. 11:23.**

విశ్రాంతిని కోరే ప్రియులారా! నేడు రెండు విశ్రాంతి ఆచారములు మన ఎదుట ఉన్నవి. 1) స్నాన సంస్కారము 2) ప్రభు భోజన సంస్కారము. ఈ రెండును మనకు విశ్రాంతిని అనుగ్రహించే ఆచారములు. 1. స్నానము= అనగా బాప్తిస్మము అంటున్నాము. ఇది బైబిలులో ఉన్న పేరే. 2. ప్రభు భోజన సంస్కారము అంటున్నాము. స్నానమంటే అనుదినము మనము చేసే స్నానముకాదు, భోజనము అంటే అనుదినము మనము చేసే భోజనం కానేకాదు. స్నానమనేది ఎందుకేర్పడింది? (బాప్తిస్మము) అని అంటే మనము అనుదినముచేసే స్నానము ఎందుకేర్పడిందో బాప్తిస్మముకూడా అందుకే ఏర్పడింది. తేడా బహిరంగ శరీరానికి స్నానము. ఆత్మ స్నానానికి బాప్తిస్మము. 1. అనుదిన భోజనం శరీరానికి 2. సంస్కార భోజనము ఆత్మకు. (1) శరీర స్నానమెంత అవసరమో ఆత్మ స్నానము అంత అవసరము. శరీర భోజనం ఎంత అవసరమో ఆత్మ భోజనం అంత అవసరము. అది ఇది అవసరమే. రెండు తప్పవు. ఏది విడిచిపెట్టకూడదు.

1. శరీర స్నానము వలన మలినముపోయి, శరీర శుద్ధి అనే మేలు కలుగుచున్నది. ఈ శరీర స్నానమువలన శరీరమునకు ప్రాణములో హాయిగానుండి విశ్రాంతి కలుగుచున్నది. ఆత్మస్నానమైన బాప్తిస్మమువల్ల రెండు ఉపకారములు : ఆత్మకు అంటిన పాపము శుద్ధియైపోతుంది. 2. ఏ మతానికి సంబంధించిన వారిక్కడికి వచ్చి బాప్తిస్మము పొందుచున్నారో ఆ మతాచారము మలినముపోయి. 3. పాపపరిహారము అంతమువరకు చేసిన. 4. పూజ దానికి సంబంధించిన ఆచారములు అంతరించును. దానికి సంబంధించిన.

5. సిద్ధాంతములన్నియు పోవును గనుక శరీర స్నానముకంటే ఆత్మస్నానమే గొప్పదిగా కనిపించును. శరీరస్నానము వల్ల శరీర శుద్ధేగాని ఆత్మ మలినము పోదు. గడచిన 20 సం॥ల వల్ల శరీర స్నానము వల్ల శరీర మలినము పోయింది గాని 1) పూజలు 2) ఆచారములు 3) సిద్ధాంతములు మొ॥వి పోలేదు. ఈ క్రొత్త మతములో ఈ క్రొత్త బాప్తిస్మము పొందగానే ఈ నాలుగు పోయినవి. ఆత్మకు సంబంధించిన బాప్తిస్మమువల్ల ఒక మతములోనుండి వచ్చి మరొక మతములోనికి ప్రవేశము దొరుకుతుంది. 4) మతప్రవేశమువల్ల పరలోక ప్రవేశము దొరుకుతుంది, లభించుచున్నది

గనుక బాప్తిస్మమువల్ల పై నాల్గు ఇంకా 5) క్రైస్తవ సంఘ ప్రవేశము. 6) ఈ ప్రవేశమువల్ల ప్రపంచములోని సుమారు వందల కోట్ల క్రైస్తవులు బంధువులౌతారు. 7) పరలోక పరిశుద్ధులు బంధువులౌదురు. ఈ 7 ఉపకారాలు ఆత్మస్నానమువల్ల కలుగును.

8) ఈదినము నుండి వారు క్రీస్తు బిడ్డలు. ప్రభువు ఒక్కమాటచెప్పిరి. నమ్మి బాప్తిస్మము పొందినవారు రక్షింపబడుదురు. 9) వారు నా శిష్యులగుదురు. ప్రభువుయొక్క శిష్యత్వము దొరుకును. వారు ప్రభువుకు శిష్యులైనట్లు ఈ దినము బాప్తిస్మము పొందినవారు శిష్యులు అగుదురు.

10) రక్షణ భాగ్యము దొరుకుతుంది. ఈ లోక భాగ్యములన్నిటిని మించినది. 11) నమ్మకమనే గుణము వారిలోనికి వచ్చివేస్తుంది. ఈ నమ్మకమనే గుణమువల్ల రక్షణ బాప్తిస్మము నమ్మకమునుబట్టి జీవాంతము వరకు స్థిరమైపోవును. (1) బాప్తిస్మము పొంది (2) రక్షణ పొంది నమ్మకము పోగొట్టుకున్న ఈ రెండు పోవును. నమ్మకము–బాప్తిస్మము రక్షణకు ముద్రవేయును. గనుక బాప్తిస్మము వలన 12 మేళ్లు వచ్చును. ఇప్పుడు పొందేవారు, పొందియున్నవారు, వీటియందు జాగ్రత్తగా ఉండి 12 మేళ్లను కాపాడుకోవాలి.

II. బాప్తిస్మము ఒక్కసారే. అయితే ప్రభు భోజనం అనేకసార్లు. ప్రభువు నికొదేముతో తిరిగి జన్మించాలని చెప్పెను. జన్మించినవారికే పరలోక బాగ్యము, దాని ప్రవేశము దొరుకును. బాప్తిస్మము జన్మస్థితి. నరుడు పుట్టుట ఒక్కసారే. బాప్తిస్మమును ఒక్కసారే. పుట్టిన మనిషి అనేకసార్లు తినవచ్చును. బాప్తిస్మమైన తరువాత అనేసార్లు తిని త్రాగుట అనేకసార్లు ఉండవచ్చు. లూథరన్‌వారు మూడు నెలలకొకసారి, చర్చి మిషను వారు వారానికి ఒక్కసారే, బాప్టిస్టువారు నెలకు ఒక్కసారి, అమెరికాలో సంవత్సరములో ఈస్టరునాడు ఒక్కసారే తీసికొంటారు. ఎందుకనగా ప్రభువుభోజనముయొక్క గౌరవము తగ్గిపోరాదని, సంవత్సరానికి ఒక్కసారైతే భయము, గౌరవము, భక్తి ఉంటుందని. కాని బైబిలులో ఇంతకాలానికి సంస్కారము పుచ్చుకోవాలని వ్రాయబడలేదు. రోజు తీసికొంటే ఈలోక భోజనమువలె సామాన్యమై భక్తి తగ్గిపోతుంది. ఎప్పుడు సంస్కార సమయములో ప్రభు శరీర రక్తాన్ని జ్ఞాపకం చేసికోవాలి.

1. 1. నన్ను జ్ఞాపకము చేసికొనండి. 2. పుచ్చుకొనండి బైబిలులో ఈ రెండు ఉన్నవి. కొందరు తినుటకాదు. జ్ఞాపకము చేసికోమన్నారు. రొట్టె, ద్రాక్షారసముతో పై రెండు ఇక్కడ లేవు అంటున్నారు. ఆ రెండు లేకపోతే మామూలు భోజనమే అగును. ప్రభువన్నారు– నా సహోదరులకు మేలుచేస్తే నాకు చేసినట్లే

అన్నారు. మన లెక్క ప్రభువునకు చేస్తే ప్రభువుకే, సహోదరులకు చేస్తే సహోదరులకే అని లెక్క. ఆ మాటను బట్టి చూస్తే రొట్టెతో శరీరము, ద్రాక్షరసముతో ప్రభువు రక్తమన్నట్లే విశ్వాసమునుబట్టి భావించాలి. గుడిలో సంఘ ఏర్పాటును బట్టి సంస్కారాన్ని మూడు నెలలకు, ఒక నెలకు, ఒక వారమునకు తినవచ్చును. సంఘాన్ని ఒకొక్కప్పుడు ప్రేరేపణనుబట్టి పాదిరిగారిని పిలిచి నాకు కోర్కెగా ఉన్నదని చెప్పి పుచ్చుకోవచ్చు.

2. పాదిరిగారు వీలులేక ఒప్పుకోలేకపోయినట్లయితే ప్రభువా పాదిరిగారు వచ్చి నాకివ్వడం నీకు అంగీకారం. ఇవి స్థాపించిన నీవే వచ్చి సంస్కార ఇవ్వమంటే ప్రభువు పాదిరిగారివలె డ్రస్సువేసికొని వచ్చి పుచ్చుకొనండని మీకొరకు చిందించినదని చెప్పి పాదిరిగారివలె చెప్పి ఇచ్చును.

1. ద్రాక్షారసము – జీవానికి సంబంధించినది. 2. రక్తము అనగా సిలువపై చిందించినదికాదు. ఆత్మజీవనమునకు వృద్ధి కలుగజేసేది. మహిమ శరీరములోనికి మహిమరక్తము వచ్చెను. రక్తము = జీవము. ఉదా:– ఒక కానిస్టేబుల్ వచ్చి అయ్యా మా అబ్బాయికి పేరుపెట్టమని యేసుపాదము అడిగెను (తాడేపల్లిగూడెం). అతని తమ్ముని పేరు యేసుపాదమేనట. ఒకరికి పెట్టినావుగదా! అని అడుగగా ప్రభువుకు రెండుపాదాలుగదా! వీరికికూడా యేసుపాదమని చెప్పిరి. పెద్ద యేసుపాదము కుమారుని పేరు యేసుజీవము. ఆ జీవమే = రక్తము.

గనుక దర్శనము నమ్మనివారికి ఇది తప్పక జరుగును. ఒకప్పుడు ఐ.బి.యం. స్థాపనప్పుడు లూథరన్స్‌లో సంస్కారము జరుగుచుండగా దానికి అయ్యగారు వెళ్లిరి. కాని వారివ్వలేదు. వారు రావద్దన్నా ఆ బల్లమీదే ఉండి ప్రార్థించగా ప్రభువా! సంఘము నాకు ఇవ్వనన్నారు గనుక నీవే వచ్చి ఇవ్వమన్నారు. అప్పుడు సమరయ స్త్రీ వచ్చి నీళ్లు చేదుచుండెను. దాని అర్థము ఇంకా ప్రభువ చెప్పలేదు. సంఘమంతా సంస్కారము తీసికొంటున్నారు. నాకు ఆ ప్రక్క ఈ ప్రక్క మనుష్యులున్నారు. మధ్య తెల్లబట్టపరచిన ఒక బల్ల వచ్చెను. తెల్లని అంగీతో ప్రభువు వచ్చిరి. పాదిరిగారు చెప్పినట్లు ప్రభువు చెప్పి, అయ్యగారికి ప్రభువే సంస్కారము ఇచ్చిరి. పాదిరిగారు సంఘానికిచ్చిరి. అయ్యగారేంటి రావడంలేదని సంఘము చూస్తూనే వెళ్లిరి. అయ్యగారికి ఇచ్చినట్లు మనకును ఇస్తారు. సన్నిధి కూటాలు ఎక్కువగుచున్నట్లు దర్శనములు ఎక్కువగుచుండెను. దర్శనములోనే బాప్తిస్మము, సంస్కారము ఇస్తారు. ఇది ఆత్మకు శరీరానికి పాదిరిగారివ్వాలి. నేను చెప్పిన సంగతులు మీ గ్రహింపులో బైలుపడునుగాక! ఆమేన్.

## రెవ. డా॥ జె. జాన్ సెల్వరాజ్ అయ్యగారి పుస్తకము (1)

# 3-11-59

### దానియేలు 2:9; ప॥గీ॥ 4:11

పాట: బైలుపరచినావు....

**ప్రభు భోజన సన్నాహోపదేశము ప్రవేశము**

ఎ) పదియాజ్ఞలలోనున్న విషయములు ముందుగా నేర్చుకొని ఆ ప్రకారము చేసి అప్పుడు సిద్ధపడవలెను. 10 అజ్ఞలు క్రైస్తవుని ఆత్మీయ వ్యాధులను చూపించే ఒక పరీక్షపత్రము.

బి) విశ్వాస ప్రమాణము అనునది వ్యాధులను కుదుర్చనట్టి వైద్యుని చూపించునది. దానిలో సృష్టికర్తయొక్కయు, క్రీస్తుప్రభువుయొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు పనులు అనగా క్రైస్తవుని క్షామార్ధమై తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలు చేసినట్టియు చేయనైయున్నట్టియు పనులు.

10 ఆజ్ఞలు మనిషియొక్క పాప వ్యాధిని చూపించి భయపెట్టును. అయితే విశ్వాస ప్రమాణము పాపావ్యాధులను పోగొట్టునట్టి వైద్యుని చూపించును.

సి) ప్రభువు ప్రార్ధన అనునది ఆ వైద్యుని ఎట్లు వేడుకొనవలెనో నేర్పును. జబ్బు తెలిసిన తర్వాత జబ్బును కుదుర్చు వైద్యుడున్నాడని తెలిసిన తర్వాత అప్పుడు మందు వేయవలెను.

డి) మొదటి మందు బాప్తిస్మ సంస్కారము. ఇది పొందినవారికి పాప పరిహారము మొదటి జరుగును. అనగా పాపవ్యాధి పరిహారము కలుగును అప్పుడు విశ్వాసికి నాలురెట్లు సంతోషము. 1. జబ్బు తెలుసుకొనుట 10 ఆజ్ఞలకు. 2. ఆ జబ్బును కుదిర్చే వైద్యుని తెలిసికొనుట. 3. బాగుచేయడము. ఎలా అడగాలో తెలుసుకొనుట: ప్రభువు ప్రార్ధనలో. 4. వ్యాధి పోగొట్టుకొనుట: బాప్తిస్మ సంస్కారముద్వారా.

షరా:- మనిషిలో ఉన్న జబ్బులు. ఆజ్ఞకు ఒక్కొక్క జబ్బు చొప్పున ఒక్కొక్క ఆజ్ఞ ఒక్కొ పాప వ్యాధిని చూపించును. జబ్బు ఉన్నదని తెలిసికొనుట మంచిదేకదా తెలియకపోతే హాని.

ఒక మనిషికి ఒక వ్యాధి ఉన్నది ఆ వ్యాధి ఉన్నట్లు అతనికి తెలియదు. ఎక్సరే తీయిద్దామనుకొనెను. అనుకొనని రీతిగా వెళ్లి ఎక్సరే తీయించుకున్నపుడు నీ జబ్బు ముదిరిపోయింది ఒక్క గంటలో ఆపరేషన్‌చేసి అరటికాయ వంటి కణితె తీసివేసిన తర్వాత బ్రతికినాడు.

ఇ) పాప పరిహారమైనది బాప్తిస్మకాలములో అయినది నేను రక్షించబడ్డానని మురిసాడుకాని మరల పాపములో పడ్డాడు. ఇప్పుడేమి చేయాలి? మళ్లీ బాప్తిస్మము పొందాలి. లేదా గోదావరిలో ముంచాలి. అందుచేత ప్రభు సంస్కార భోజనము ఏర్పరచినాడు. అందువల్ల పాపములో పడకుండా బలము దొరుకును. బాప్తిస్మము తర్వాత చేసిన పాపమునకుకూడా పరిహారముకూడ దొరుకును.

షరా:- ఇది ఎలాగుందనగా: మనము పుట్టటము ఒక్కసారే, తినడము రోజు. అలాగే పాపపరిహారము పొంది నూతన జన్మము కలిగియుండడము ఒక్కసారే. కాని ప్రభు భోజనము అనేక పర్యాయములు.

అయ్యగారు- దేవా నాకు సహింపు దయచేయుమని ప్రార్ధన చేసికొన్నారు.

షరా:- బైబిలు మిషనులో దర్శనమందు ప్రభువే స్వయముగా సంస్కార భోజనము వడ్డించుచున్నారు ప్రతి లక్ష్మివారము. అయినప్పటికిని ప్రతిరోజు ఇస్తాను అని అంటున్నాను ఇదేవరకే.

1 మందులేకుండానే జబ్బులు బాగవును అనుట ఒక దుర్భోద.

2. పాదిరిగారు లేకుండానే సంస్కారము ఇస్తారు అనుట రెండవ దుర్బోధ. ఈ రెండు దుర్భోధలను బట్టి నాయందు నా స్వంత మిషను వారికి ద్వేషము కలిగినది. అయ్యగారు అటు ఇటు చూడలేదు. మొదటి ఆజ్ఞలో బైలుపడు పాపములు. మనలో ఏ తప్పులున్నవో 10 ఆజ్ఞల చొప్పున తెలిసికొనకపోతే రాత్రి ప్రభు భోజనము దగ్గరకు ఎలా వెళతారు.

ఎ. దేవుడు కలడు అని నమ్మి దేవుడు లేడు అన్నట్లుగా మెలిదిరిగి నడుచుకొనుట పాపము. నేనింత పాపముచేస్తే ఆయనకెలా తెలుస్తుంది. ఇసుక రేణువంత పాపముచేస్తే ఆయనకేలాగు తెలుస్తుంది.

బి. ఇసుకరేణువంత తలంపు పాపముంటే మనస్సులో ఉంటే అది ఆయనకు ఎలాగు తెలుసును అని అనుకున్నయెడల అది పాపము.

సి. పెద్ద పాపాలుంటే మాత్రము దేవుడు క్షమింపగల శక్తిమంతుడు కాడా? చచ్చిపోయెటప్పుడైనా నేను ఒప్పుకుంటాను అని అనుకొనుట వల్ల దేవుని లోకువకట్టినట్టు ఇదియొక పాపము.

డి. ప్రార్థన నెరవేరనప్పుడు ఏమి దేవుడు అని తల కట్టిపండుకొనుట ఇది ఒక పాపము.

ఇ. ధనము, విద్య, గొప్పవంశము, పొలములు, ఇతర ఆస్తులు ప్రజల వలన గౌరవము ఆరోగ్యము ఈ మొదలైనవి అంతరంగ విగ్రహములైయున్నవి. ఈ విగ్రహములుంటే దేవుని తలంపు ఉండదు. సొమ్ము ఉన్నది ఇక దేవుడెందుకు? విద్య ఉన్నది ఇక దేవుడెందుకు? నమ్మకముగల భార్య, పిల్లస్త్ర భక్త బంధువులు. వీరందరివల్ల సుఖజీవనము కలుగుట. ఇవన్నియు ఇన్ని విగ్రహములు. లూథరు ఏమిచెప్పినారంటే వాటిని ప్రత్యక్షతగలవారికందరికి బోధపడును. ఇవన్ని కలిగియుండి సంతోషించుట మంచిదే కాని వాటిని ప్రేమించుటను మించి వీటిని దేవునికంటే ఎక్కువ ప్రేమించకూడదు.

ఎఫ్) వీటిని నమ్ముకొని మరియొక పాపము ఎలాగంటే నాకిన్నియున్నవి. ఏమికొదువలేదు అని అనుకుంటే ఏదో గాలి తుఫాను వచ్చి అన్నిటిని ఒక్కనాడే కొట్టుకొని పోవును ఎందువల్లనంటే దేవునికంటే ప్రేమించుటవల్ల ఇది భయపడడం ఎక్కువ నమ్మటం. బయలుదేరేటప్పుడు దేవా నేను ఊరికి వెళ్లుతున్నాను నీ దేవదూతలు కావలయుంచుము. భయము ఇదొక పాపము. ఇదొక విగ్రహారాధన.

జి) నేను తప్ప వేరొక దేవుడు లేడు అని మొదటి ఆజ్ఞనలో చెప్పిన దేవుడే కదా తక్కిన తొమ్మిది ఆజ్ఞలు చెప్పినాడు గనుక ఆ తొమ్మిది ఇందులోనే జ్ఞాపకము వచ్చును. ఇదొక పాపము ఇదొక విగ్రహారాధన. ఇన్ని పాపములుంటే ఇన్నిటికి ఒక ఇరుగుడు (ఒక మాత్ర) యాకోబు 2:10. ద్వితీయోపదేశకాండ కొండమీద ప్రసంగంయున్నవి ఇవన్నీ ఆజ్ఞలు.

హెచ్) నేను నీ దేవుడైన యెహోవాను నేనే. నిర్గమకాండములోనిది. బహిరంగ ఆజ్ఞలు ఇప్పుడు అయ్యగారు చెప్పినది అంతర (ఆజ్ఞలు) విగ్రహారాధన.

ప్రార్థన:– దయగల ఓ తండ్రీ మీయొక్క మహామహోపద్యాయుడైన తండ్రీ నీకు వందనములు. మాయందు నీకు అధికమైన ప్రేమ అందుచేత ఆకాశము, భూమి మా యెదుట పరచి ఇవిగో ఇవి మీ కొరకే ఇవిగో నేను నీ కొరకే అని చెప్పగల దేవుడవు గనుక నీకు స్తోత్రములు. దయగల తండ్రీ ఎవరు తైలము తెచ్చుకొన్నారో వారిని ఆ తైలమును వారు సద్వినియోగపరచునట్టి చర్యను దీవించుము. అది నీవు నీ గ్రంథము చెప్పే తైలము ఎవ్వరైతే ఈ గదిలో ఆత్మశుద్ధి లేకుండా ఉన్నారో అట్టివారిని శుద్ధీకరించుము మరియు శరీరములో ఎవరికి అనారోగ్యమున్నదో వారికి స్వస్థత దయచేయుము. మాకందరికి సుఖనిద్ర దయచేయుము. ఇప్పుడు ఎవరైతే క్రొత్తగా ప్రార్థన కొరకు వచ్చినారో వారిని కనికరించి వారియొక్క కోరిక నెరవేర్చుము. ఓ తండ్రీ ఈ విగ్రహములో ఈ కంపౌండులో కాకానితోటలో పట్టణమంతా ఉన్న ఒక్కొక్కరిని దీవించుము. మా తరగతిని దీవించుము. రేపు ఎవ్వరు సిద్ధముగా ఉందురో వారికి అంతరంగ సంస్కార భోజనము అనుగ్రహించుము. ఓ తండ్రీ! మా జీవితకాలము అంతయు శరీర ఆహారము భుజించుచున్నాము మూడు నెలలకు ఒక పర్యాయము కాక ఒక నెలకు ఒక పర్యాయము కాక ఎప్పుడుపడితే అప్పుడే సంస్కార భోజనము కొరకు ఆశించే శ్రద్ధ దయచేయుము. అప్పుడు మా శరీరాత్మలకు బలము ఉండును. సైతానుయొక్క యత్నములన్నియు నాశనము చేయుము. భూతము కనబడగానే మేము స్వభావ సిద్ధముగా భయపడుదుము. అలాగుకాక మాలో నీవు సంస్కార భోజనము ఉ ండుట కావలి. దూతలు ఉండుట చూచి సైతాను భయపడవలెను కాని మేము భయపడకూడదు అట్టి సింహపు గుండె దయచేయుము. రేపు సంస్కార భోజనము తీసికొనేటట్టు ఆకలి దప్పిక శ్రద్ధ దయచేయుము. ఈ రాత్రి సర్వగండములనుండి కాపాడుము. మాయొద్ద నీ దూతలను కావలిగా ఉండుము ఆమేన్.

అయ్యగారికి రాజమండ్రిలో ఎంత స్పష్టమైన సంస్కారభోజనము ఇచ్చినారో మాకును అనుగ్రహించుము ఆమేన్.

# 10-2-46. యోనా 1:17

ఈవేళ యోనాయొక్క చరిత్ర ఉపవాస చరిత్ర బైబిలులో ఉన్న చరిత్ర చెప్పుచున్నాను. ఈదినము ఈ కథ తీసికొన్నాము. ఇది వరకు మోషే, ఏలియా 40 దినములు ఉపవాసమును గురించి చెప్పినాను. మత్యగర్భమందు యోనా మూడు దినములుండెను. సముద్రములో, తుఫాను, ఓడలో గలిబిలి.

**1. యోనా మారుమనస్సు పొందుట:-** నన్ను శిక్షించితేనేగాని ఈ ప్రజలు రక్షింపబడుదురు అని మారుమనస్సు కలిగినది. ఒకరు అపరాధము చేసినప్పుడు మారుమనస్సు పొందితే దేవుడు తప్పు క్షమించును. యోనాను మ్రింగిన చేప తిమింగిలము చాలా పెద్ద చేప. దేవునివల్ల ఏర్పాటైనది (ఈచేప 18 బస్తాల బరువున్నది) గనుక చేప సరిగా అక్కడ ఉన్నది యోనాను చేప మ్రింగెను. మనిషి అరిగిపోవలసినది గాని లోపల ఉన్నాడు ఉపకారార్థముగా దేవుడు చేప కడుపులోకి యోనాను పంపెను. తుఫాను ఆగినను చేప గర్భములో ఉన్నప్పుడు యోనా చరిత్ర వివరము తాను చేసినది గొప్ప అరాధమే అని తెలిసికొన్నాడు తానును చేసినపనికి ఒక మంచి లక్షణము కలిగినది తన తప్పు తెలిసికొనెను.

2. యోనా చేప కడుపులో ఉన్న వార్త. రెండు భాగములు 1) చేప కడుపులో యోనా పడిన అవస్థ. 2) అతనిలో క్రొత్తగా కలిగిన దైవభక్తి.

**1వ భాగము:-** చేప కడుపులోనికి వెళ్లిన తర్వాత మనిషికి 1) కావలసినంత గాలి మనిషికి దొరుకుందా? దొరకదు. 2) సరే నిర్మలమైన గాలి. గాలి తక్కువ. 3) ఆహారము దొరుకుతుందా? మూడు దినములు ఆహారములేదు. 4) త్రాగటానికి నీళ్లులేవు. 5) మసలటానికి ఖాలీస్థలము లేదు. ఈ ఐదు ఇవి తానుచేసిన అపరాధమునకు శిక్ష. అక్కడకు వెళ్లడముతోనే ప్రార్థన ప్రారంభించెను. ఈ ప్రార్థన ముందే చేస్తే బాగుండును. శిక్ష అనుభవించుచున్నాడు కష్టస్థితిలో ఉన్నవారందరు జ్ఞాపకముంచుకొనవలసిన ప్రార్థన.

1. ఉపద్రవములలో ఉన్నాడు,
2. పాతాళ గర్భములో ఉన్నాడు,
3. కేకలు వేసినాడు,
4. అగాధములో ఉన్నాడు,

5. ప్రవాహములు చుట్టుకొని ఉన్నవి,

6. వెలివేయబడియున్నాడు,

7. నాచు తలకు చుట్టుకొనియున్నది,

8. ప్రాణాంతములో ఉన్నాడు,

9. ఘడియలు (భూమి గొల్లెములు) వేయబడియున్నవి,

10. పర్వతపు పునాదులలో ఇరికియున్నాడు,

11. అడుగు లేక కూపములోకి పోయినాడు,

12. మూర్ఛపోయినాడు ఈ కష్టములలో యోనాకు దూషణ రావలసినది. గాని దేవా నన్ను రక్షించుమని ప్రార్ధించినాడు. మనిషి వచ్చు అవస్తలు చాలా ఉన్నవి దేవుని సెలవు లేనిదే ఏ అవస్థరాదు. మనిషి అపరాధముచేసే తప్పక అవస్థ వచ్చును. యోనాకు అవస్థలు వచ్చినవి గాని మరణమురాలేదు. యోబునుగూర్చి సాతాను సెలవు అడిగినప్పుడు దేవుడు ప్రాణానికి సెలవు ఇవ్వలేదు. అపరాధము బట్టి అవస్థలు వచ్చును. చేపకు అవస్తే. ఎందుచేత యోనా అరగడు. యోనాకు అవస్తే కేకలు వేసినాడు. ఈ మూడు రోజులు అవస్థపడమే. ఎక్కువ బాధ చావు కోరుకొన్నను రాదు. ఏడేండ్ల పరిపాలనలో బాధపడలేక చావు కోరుకొంటారు. చావురాదు. యోనా సముద్రములో పడలేదు. చేప కడుపులో పడలేదు. మరి ఎక్కడ పడ్డాడు. అవస్థలలో పడిపోయినాడు. దైవాజ్ఞలకు అప్పుడప్పుడు వచ్చును. ఇట్టి అవస్తలు వచ్చాను. దేవుడు న్యాయవంతుడు గనుక సామాన్యులకు విశ్వాసులకు భక్తులకు అందరకు దైవాజ్ఞకు వ్యతిరేకముగా (విరోధముగా) నిడిస్తే దుష్ట ఫలితము తప్పదు. యోనా తెలిసి చేసినాడు. తప్పు చేస్తే శిక్ష తప్పదు. యోనా మారుమనస్సు పొందిన తరువాత తప్పు తెలుసుకొని తన్ను తాను శపించుకున్నాడు. ఎన్ని శపించినా తనజన్మమునే. ఇది భక్తులకు గొప్ప అంతస్తు. నోటితో దూషించని దైవభక్తులు మనస్సుతో దేవునిదూషిస్తారు. యోబు ఏమి పాపము చేయలేదు. తననే శపించుకొనెను గాని దేవునిని దూషించలేదు. అట్లే యోనాకూడా అనలేదు. ఇది భక్తుల శ్రేష్టత. ఎన్ని శోధనలు వచ్చిన దేవునిమీద విసుగుకొనరాదు. విసుగుకొనకూడదు దేవుని పక్షముగా దేవుని ప్రతినిధులై యోనావలె యోబు ఉండవలెను.

1) సముద్రము మ్రింగినది 2) చేప మ్రింగినది 3) అవస్థలు మ్రింగినది. దేవునిని దూషించవలసిన కోపము. ఈ మూడు చూపించినవి. ఈ మూడు ఏకకాలమందే మ్రింగినవి. దేవుడు మనమీద ఏదైనా కోపము వచ్చిన కోపము

చూపడు కాని అవస్థలు మూలముగా కోపము వచ్చును. దేవునిలో దివ్యలక్షణములు ఉన్నవి. 1. దేవుడు ప్రేమగలవాడు 2. శక్తిగలవాడు 3. జ్ఞానము గలవాడు 4. నిర్వకారుడు 5. జీవము గలవాడు 6. నిత్యుడు 7. కృపగలవాడు 8. వెలుగు కలవాడు 9. శాంతలవాడు 10. న్యాయవంతుడు 11. సర్వవ్యాపి 12. పరిశుద్ధత గలవాడు 13. న్యాయలక్షణము చేప యోనాను మ్రింగే సమయములో న్యా లక్షణము యోనాను మ్రింగివేసినది. మూడు రోజులవరకు మ్రింగుచునేయున్నవి తరువాత చేప మ్రింగినది. తరువాత సముద్రము మ్రింగినది. తరువాత అవస్థలు మ్రింగినవి గనుక మొట్టమొదట మ్రింగినది దేవుని న్యా లక్షణము.

1వ ఉదా:- పిల్లి ఎలుకను పట్టుకొని విలవిలలాడించినట్లు యోనాను దేవుని న్యాయలక్షణము మూడు రోజులు భుజించినది.

2వ ఉదా:- పులి మేకను పట్టుకొని గుంజినట్లు యోనాను న్యాము గుంజినది. వెంటనే దేవుని ప్రేమ బయలుదేరి యోనాను రక్షించినది.

3వ ఉదా:- సాధుసుందర్‌సింగ్‌గారిని పట్టుకొని పాడు నూతిలో పడవేసిరి. అంధకారము గ్రమ్ముకొన్నది. శవముల కంపుగా లేదు ఉన్న గాలి కంపు తాళము వేసిరి. తాళపు చెవి రాజుగారి దగ్గర ఉన్నది. సాధుసుందర్‌సింగు ప్రార్ధన:- నా దేవా నా దేవా నన్నెందుకు చెయ్యి విడిచితివి అని ప్రార్ధనచేసినాడు. 3 రోజులు తర్వాత దేవదూతలు గొలుసు వేసి బైటకు తీసినారు. దేవుని మహిమ కొరకు హతసాక్షులైనను మనము దేవుని కొరకు కొన్ని భయంకరమగు శ్రమలు వచ్చును.

# (9-3-1958) కానుకల పండుగ

## ఆది. 4:1-9; ద్వితీ.12:11; 2కొరింథి. 9:5-9.

1) ఓ తండ్రీ! మాకు కావలసినవి యిమ్ము. 2) మేము నీకు ఇవ్వవలసినవి పుచ్చుకొమ్ము. యేసు నామమందు అంగీకరించుమని వేడుకొంటున్నాము ఆమేన్.

1. ప్రభువా! నీవిచ్చేవి మాకిమ్ము. 2. మేమిచ్చేవి పుచ్చుకొమ్ము. నీకు జ్ఞాపకముంటే మీ జీవితకాలమంతా ఈ రెండు మాటలే తలంచుకొండి. ఆయన ఇవ్వకపోతే మనము ఇవ్వము. బైబిలులోని కథ జ్ఞాపకము చేస్తాను.

1. హేబేలు కథ. 2. ఆమె కథ బీద విధవరాలి కథ. ఈ రెండు బైబిలులోనే ఉన్నవి. 3. ఆ బిడ్డ కథ. ఆ బిడ్డ కథ లోకచరిత్రలోనే యున్నది. ఈ రెండు బైబిలు చదివిన వారికి తెలియును. ఈ బిడ్డ కథయు బైబిలులోనే యున్నది గనుక అందరికి తెలుసు. హేబెలు కథ జ్ఞాపకము చేయకముందు నేనొకటి చెప్పవలయును అని నా మనస్సునకు తోచినది గనుక ఈ సంగతి సరిగాయుంటే అంగీకరించండి లేనియెడల త్రోసివేయండి.

అయ్యగారికి ఈ ఉదయం ఊహలో ప్రభువు చెప్పినట్లు ఉన్నది. నీవు కానుకల పండుగ రోజున ఒక రూపాయి చందా వేసినావు నీవు వేసిన రూపాయి దేనితో చేసింది? వెండితో కదా! ఆ వెండి ఎక్కడిది? నేనేకదా కలుగజేసినది అది. నేను కలుగజేసినదే రూపాయిగా మార్చుకుని కానుకగా ఇచ్చావు గాని, ఏమి? ఎక్కువ వేసినావు! నేనిచ్చిందే నీవు నాకు ఇచ్చావు. అదేమి కానుక! అట్టుకు అట్టున్నర ఇస్తే అదే గొప్ప.

ద్వితీ. 12:11లో నీ శ్రేష్ట కానుక నా దేవాలయములోనికి తెచ్చివేయండని ఉన్నదనిగాని తోచినంత అనిలేదు. గాని శ్రేష్టమైనదనే ఉన్నది. ఒకరు రూ. 1000 ఇస్తే మనదృష్టిలో ఎక్కువగాని పెద్దదికాదు. ప్రభువంటారట ఇంతేనా? అని అంటారట. వినబడేటట్లు ప్రభువంటే సిగ్గుపడాలి. అంతకంటే ఎక్కువ ఏమి ఇవ్వగలనో అని అనవచ్చు. మనిషిలో 1) శరీరము 2) ప్రాణము 3) ఆత్మ ఉన్నవి. ఈ మూడు కలిస్తేనే మనిషి. నీవిచ్చిన రూపాయికి ప్రాణము, ఆత్మలేదు. గాని శరీరమున్నది. ఈ రూపాయి విలువ ఎక్కువ? 3 కలిగిన మనిషి విలువ ఎక్కువ? అనే ప్రశ్న మనలెక్క ప్రకారము దేనివిలువ ఎక్కువనగా మనిషి విలువే ఎక్కువున్నట్లు తోస్తుంది. దేవుని దృష్టిలో అలాగే. ఎలాగంటే 2వ కథయైయున్న ఆమె కథలో తన కున్నదంతా వేసింది. అదే ఎక్కువ.

శాస్త్రులు సంచులతోనే కానుకలిచ్చిరిగాని ప్రభువు సంచుల విలువ ఎక్కువగా ఎంచక స్త్రీ కానుక ఎక్కువుగా ఎంచెను. కలిగినదంతా ఇచ్చి తనకేమి ఉంచుకోలేదు. మనస్సులోనున్నదంతా ఇచ్చింది. దేవునికి ఏమికావాలి? 1. కానుక ఇచ్చే మనిషియా? 2. మనిషిచ్చే కానుకయా? ఆయనకు రెండు కావాలి. ఈ కానుక ఇచ్చే మనిషి సన్నిధికి వచ్చేటప్పుడు మొదటి తన ప్రాణమును, ఆత్మను, శరీరాన్ని నీవశము చేస్తున్నానని సమర్పణచేయాలి. తరువాత కానుక ఇవ్వాలి. ఇది హేబెలులో జరిగినది. ఆ హేబెలున్నాడే తన మందంతటిలో ఉన్న శ్రేష్టమైన గొర్రెపిల్లను ఇచ్చెను. ఆయనకు ఇష్టమే. దేవుడుకూడా హేబెలుయొక్క శ్రేష్ట కానుకకు ముందు హేబెలునే కానుకగా తీసికొన్నాడు. బైబిలులో రెండు అంగీకరించినట్లు ఉన్నది. మనిషియొక్క శ్రేష్టతనుబట్టి కానుకను అంగీకరించెను. అయితే పిశాచి తన అన్నలో ప్రవేశించి అసూయ కలిగించినందున అతడు తమ్ముని చంపెను. చంపబడినను దేవునిదగ్గరకే హేబెలు వెళ్లెను.

1. హేబెలు చనిపోయినను దేవునికి కానుకగా అయిపోయినాడు.

2. అయితే చంపినవాడు దేవుని సన్నిధిలోనుండి వెళ్ళిపోయెను. అయితే హేబెలు దేవుని సన్నిధిలోనికి వెళ్లెను. హేబెలు కానుకగా (దేవునికి) పరలోకానికి వెళ్లిపోయెను. అది హేబెలుకు తెలియదు. 1) భూలోక దేవాలయములో శ్రేష్టమైన కానుక ఇచ్చాడు గాన ఆయనే పరలోకానికి శ్రేష్ట కానుకగా వెళ్లెను. ప్రభువన్నారు అమ్మా! నేను నీ ఇంటికి వస్తే భోజనము పెట్టావు అని అనగా నేనెప్పుడు పెట్టాను ప్రభువా? అని స్త్రీ నవ్వెనట! బీదరాలుకు పెట్టినావు గాన నాకిచ్చినట్టే అనెను. బీదరాలుకు ఇచ్చినట్లున్నది గాని ఆమె ప్రభువుకిచ్చినట్లు ఆమెకు తెలియదు.

హేబెలు గొర్రెపిల్ల అర్పించేటప్పుడు తనకు అతని శరీరము, ప్రాణము, ఆత్మను దేవునికిచ్చినట్లు అతనికి తెలియదు. గాని పరలోకానికి వెళ్ళాక తెలిసినది. 1) మా అన్నయైతే భూలోకములో నన్ను చంపెను. అయితే 2) పరలోకపు తండ్రి బ్రతికించి నన్ను ఇక్కడకు తెచ్చెను అనుకున్నాడు. ఆ హేబెలుకంటే ఎక్కువ తెచ్చిన మనము ఈ పండుగలో దేవునికి కానుకవేస్తే కూర్చున్న స్థలములోనే సమర్పించుకుని కానుకవేయండి. మీరింతేనా నాకు వేసేది? అనే మాట ప్రభువుతో అనిపించుకోకూడదు. ఒకసారి గుడిలో ఒక గొప్పాయన దగ్గర (యం.డి. అయ్యగారు) నేనుకూర్చున్నాను. ఆయన తన గుప్పిటిలో గట్టిగా పట్టుకొని సంచిలో వేసేటప్పుడు చూస్తుండగా అది 'కాణి'. అది చూచి అయ్యగారు గుండె కొట్టుకొనెను. అయ్యగారు అనుకున్నారట దేవుడు ఇతనికి ఇంత ఇస్తే ఇంతేనా ఈయన దేవునికి వేయవలసినది

అని అనుకున్నారట. తక్కువ జీతముగల నేనే ఇంత ఇస్తే ఎక్కువ జీతముగల ఆయన ఇంతేనా వేసేది అనుకుని గుండె బాదుకున్నారట యం.డి. అయ్యగారు.

ఆయన ఇప్పుడు లేడుగాని ఆయనకు తెలియదేమో! నేనీ సంగతి ఎవరికి చెప్పలేదు. నేడే ఈ ఉపన్యాత్ములకు చెప్పుచున్నాను. గనుక ప్రియులారా మీ శరీరాన్ని, ప్రాణాన్ని, ఆత్మను దేవుని వశము చేయండి. 1. శరీరములో పాపము, 2. ప్రాణములో పాప తలంపులున్నవి. ఈ రెండు కలిగియున్నందువలన శరీరములోఏదో ఒకటి జబ్బు, చింత అనే కళంకమున్నది. **నా ప్రార్థన ఆలించలేదే అనే చింతైనా ఉండవచ్చు. ఇన్ని ఉన్నా నేను కానుక ఇస్తే అంగీకరించునా? అని అనుకొనక కానుక వేయండి.** మీరే కానుకయైపోయారు గాన ఆయన మీ కానుక తప్పక తీసికొంటారు. మీ 1. పాపాలు 2. పొరపాట్లు 3. చింత 4. కష్టాలు మీరు మీలో ఉంచుకుంటే హానియే. ఉదా:- నిప్పు చేతిలోనుంటే హానేకదా. వాటిని నాకు ఇస్తే మీకు కీడులేకుండా పరిహారము చేసివేస్తాను (దశమభాగము నిప్పు).

యెషయాతో అదే చెప్పెను. 1) మీ పాపములు క్షమించి 2) పరిహరించి 3) కప్పివేసి అనగా కనబడకుండాచేసి, 4) ఎన్నడు జ్ఞాపకము చేసికొనను గనుక మీ చెడుగు మీలోనే ఉంచుకున్న మీకు హాని. నాకిచ్చినయెడల పరిహారిస్తాను. మంచి ఉంటే అదైనా నాకివ్వండి. అప్పుడు దానిని జాగ్రత్తచేస్తాను. చెడుగు+మంచి నాకివ్వండి. అప్పుడు మిమ్మును నాకు మీరే కానుకగా ఇచ్చినట్టే. అప్పుడు మీ కానుక నాకివ్వండి. ఈలాగు చేసినట్లయితే ఆ కానుక ఎక్కువైనా తక్కువైనా దానికి విలువ ఉన్నది. ఇదే హేబెలు కథలో కనిపించేది. దేవుడు 1. శ్రేష్టమైన గొర్రెపిల్లను 2. శ్రేష్టమైన హేబెలును అంగీకరించెను. హేబెలు ముందు గొర్రెపిల్ల ఇచ్చినట్లే బైబిలులో ఉన్నది. 1) తన అర్పణను 2) హేబెలు అంగీకరించినట్లున్నది. ముందు తననే దేవునికిచ్చుకున్నందున శ్రేష్టమైన కానుక ఇచ్చెను. గనుక రెండు శ్రేష్టమైన కానుకలను దేవుడంగీకరించెను. ఈ దినమున ఎవరైతే దేహాన్ని కానుకగా ఇచ్చి, తమ కానుకను తరువాత ఇస్తారో దానిని దేవుడు అంగీకరించును. ఈదినము హేబెలు కథ, బీదరాలి కథ చెప్పితిని.

**3. బిడ్డ కథ:-** ఒక తల్లి తన చంటి బిడ్డను ఎత్తుకొన్నట్లున్నది. ప్రతిరోజు ఆ బిడ్డ ఎత్తుకుంటున్నను ఆమె తమ్ముడు అరటి పండు తెచ్చి చంటిబిడ్డ చేతిలో పెట్టెను. ఈ కథ ఇంతే. అప్పుడే పిల్ల వెంటనే తినక ముందు ఆమె ఆ పండు ఇచ్చిన ఆయన నోటిలో పెట్టగా గొప్ప సంతోషము ఆ పండు ఇచ్చిన ఆయనకు వచ్చును. ఆ మంచి గుణము ఆ పిల్లకు బోధవల్లకాదు తల్లి చెప్పినందునను కాదు,

గాని సృష్టికర్త నైజములోపెట్టిన లక్షణమేగాని ఎవ్వరుపెట్టలేదు. ఆ పిల్లకు ఆ మంచి గుణమున్నదని మేనమామకు చెప్పలేదుగాని ఆ పెట్టుట అనే క్రియవల్ల తెలిసింది. అలాగే ఈ దినము మీలోనున్న కృతజ్ఞత అనే లక్షణాన్ని గుర్తుగా కానుక ఇవ్వండి. అలాగే మేనమామ ఆ పండు నోటిలో పెట్టుకున్న పిల్లను ఎత్తుకుని బిడ్డ నీవు చేసిన పని మంచిదని ఆ పండుకొంచెము తిని తిరిగి ఆ పండును బిడ్డకే ఇచ్చెను. అలాగే మీ కానుకకు దేవుడు ఋణము తీర్చుటకు ఎక్కువే ఇచ్చును. కాబట్టి మీరు ముందు ఏది ఇవ్వాలో అది ఇస్తే ఆ ఎక్కువ తక్కువ కానుకల ఋణము ఆయనే తీర్చును.

నేటి కానుకలు రెండు. బీద విధవరాలు రెండు దమ్మిడీలు ఇచ్చినట్లున్నది. 1వ కానుక నీవే 2వకానుక నీ ఆస్తి. ఈ రెండును చందా పెట్టె దగ్గర ఇచ్చిన ఆమెను అంగీకరించినట్లు 1) నిన్ను 2) నీ కానుకను అంగీకరించును. హేబెలుకు చాలా గొర్రెలున్నవి. ఆయన వాటిలో మిక్కిలి శ్రేష్టమైన దానిని దేవునికిచ్చెను. ఇతడు మిక్కిలి ధనికుడు. బీద విధవరాలు హేబెలువంటి ధనికురాలు కాదుగాని బీదరాలి కానుక అంగీకరించుట ఆశ్చర్యము. 1. మన దృష్టిలో పరిసయ్యులు ధనికులు. 2. దేవునిదృష్టిలో బీదవిధవరాలు ధనికురాలు. మన దృష్టిలో బీదరాలు బీదరాలే. దేవుడు పరిసయ్యులను మెచ్చుకొనక బీదరాలిని మెచ్చుకున్నాడు. 1) ఉన్నదంతా ఇచ్చిన బీదరాలు ఎక్కువ ధనికురాలు. 2) దేవునిదృష్టిలో బీదలు ధనికులు. ధనికులు బీదలు. గనుక మీరందరు ఇప్పుడు బీదలా? ధనికులా? గనుక మీరు ఇప్పుడు ఆత్మ ప్రేరేపణతో ఇస్తున్నారా? మనస్సు ప్రేరేపణతో ఇస్తున్నారా? ఉదా:- అనపర్తిలోని ఒక స్త్రీ ఇచ్చిన బియ్యపు చందాలో కొన్ని వెనుకకు తీసివేసికొని రాగా ఆత్మను పొందిన 9, 10 సం॥ల వయస్సుగల పిల్లలు ఆత్మప్రేరేపణతో ఆమె చేసిన పనిని చెప్పగా ఆమె సిగ్గుతో ఇంటికి వెళ్లినది. ఇంకా ఎక్కువే ఇచ్చింది. ఆ పిల్లలు ఆత్మప్రేరేపణగలవారు గాని పశువులుకాచే పశువుల కాపరులు. మీరందరు సన్నిధిలో ఉంటే ఆత్మ మర్మములు తెలియును. గాని లేనియెడల తెలియదు. ఇట్టి సంగతులు తెలియుటకు మీ ఇంటిలో 1. ఒక హేబెలు, 2. ఒక బీదవిధవరాలు 3. ఒక చిన్నబిడ్డ ఉండాలి. ఈ మూడు మాటలు మీకు మూడు కథలుగా అందునుగాక! ఆమేన్.

కె. అజర్యా గారి పుస్తకము నెం (2)

# 30-11-52

**“బాప్తిస్మము”** : ఇది తెలుగుమాట కాదు. యేసుప్రభువు వాడిన మాట గ్రీకు భాష. సువార్తికులు వాడిన మాటకు అర్ధము ముంచడము, చిలకరించటము, క్రుమ్మరించటము, కడగటం, స్నానము చేయడం, శుద్ధిచేయడం. దీనినిబట్టి చూస్తే బాప్తిస్మము ఏవిధముగా పొందినా ఒక్కటే. ఏవిధంగా ఇచ్చినా బాప్తిస్మమే. ఎవరికి ఏ పద్ధతిని కావలెనో ఆ పద్ధతి ప్రకారముగా పుచ్చుకొనవచ్చును. తలపై నీళ్లుపోయుట చిలకరింపుకాదు. ముంచి బాప్తిస్మము ఇచ్చుట, చిలకరింపు బాప్తిస్మమిచ్చుట, నీళ్లుపోసి బాప్తిస్మమిచ్చుట, ప్రాణాపాయ వ్యాధులలోనున్నవారికి నీళ్లుచల్లుట, అన్నిటికి నీరే.

కొందరు నీటికి కొలతలు వాడెదరు. నదిలోనున్న నీరంతా వాడవలెనా? లేక చెంబుతో వాడవలెనట. ముంచడము అన్నిటిలో పెద్దకొలత. కొన్నిటితో ఇస్తేనే బాప్తిస్మముకాదు అనేమాట బైబిలులో కొలతలేదు. కాని నీటితో బాప్తిస్మము ఇవ్వమని ఉన్నది. ఏదైనా నీటితో ఇవ్వవలెను. గిన్నె నిండా అన్నము ఉంటే భోజనము అనెదరు. సాసరు అన్నము తిన్నా భోజనం అందురు. ఆకులో తిన్నా భోజనము అందురు. గరిటెలో తిన్నా భోజనము అందురు. అన్నిటిలోనున్నది అన్నము. ఎంత ఉన్న భోజనమే. సలీమురేవులో నీళ్లు విస్తారముగానున్నవి. తీర్ధముచేసే స్థలాలు నీళ్లులేని ప్రదేశములో పెట్టెదరా? నీళ్లు ఉన్నంతమాత్రమున స్నానమునకేనని అనకూడదు. త్రాగుటకు కావలెను అనేకమైనవి తీర్చుకొనుటకు కావలెను. అనేకమంది తీర్ధానికి వస్తారుగనుక ఎక్కువ నీళ్లున్న ప్రదేశములు ఏర్పర్చవలెను. ఒక్కొరికైతే అన్ని నీళ్లు అక్కరలేవు. నీళ్లలోకి వెళ్లి ఎంతమాత్రమున మునిగినాడా? అనేది సబబుగా ఉండదు. నీళ్లు త్రాగుటకు నీళ్లలోనికి దిగి నీళ్లు పాయలుచేసికొని మంచివి తీసికొని త్రాగెదరు. నీళ్లలోకి పోయినంత మాత్రమున మునిగినాడా అనవలెనా? రేవు గనుక కొద్ది లోతునకైనా వెళ్లవలెను. అందుకని నీళ్లలోనికి వెళ్లితే మునిగినాడని ఊహించినారుకాని మునిగినట్లులేదు.

యోహాను అదివరకు యేసుప్రభువు చెప్పులవారునైనా విప్పుటకు తగను అనెను. అటువంటి యోహాను ఆయనను పట్టుకొని ఏలాగు ముంచియుండును. అది రూలు గనుక ఆయన పొందవలెను. ఈయన ఇయ్యవలెను. అది నెరవేరుటకు అట్లు జరిగెను. నేను నీళ్లతో ఇస్తున్నాను. నా వెనుక వచ్చువాడు పరిశుద్ధాత్మతో ఇచ్చును అని ఉన్నది. నీళ్ల బాప్తిస్మము పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఇవి రెండు అయినవి.

కాని పౌలు ఒకే బాప్తిస్మము అని చెప్పెను. ప్రభువు నీళ్లతో పొందగానే వెంటనే ఒడ్డునకు వచ్చెను. వెంటనే పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందెను. మనకు ఆలాగు రాలేదు.

ఉదా:- భోజనము చేసి నేను ఇంకా తినలేదు అనంటే అబద్ధము. కాని అది నిజము. ఎందుకంటే నీల్లింకా త్రాగలేదు. అది తిన్నప్పుడు ఇది త్రాగవలెను. అది త్రాగితే సంపూర్తి. అప్పుడు పూర్తి గనుక అవి రెండుకాదు ఒక్కటే కాని వాడినపుడు సంపూర్తి. అలాగే నీళ్ల బాప్తిస్మముపొందిన తరువాత పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందితే అది సంపూర్తి. కాని ఇది పొందినంత మాత్రమున పూర్తికాదు. గనుక అది పొందినపుడు (పరిశుద్ధాత్మ బాప్తిస్మము) పూర్తియగును.

బాప్తిస్మము పొందవలెనన్న ఆటంకములున్నవి గనుక ప్రభువుని నీవు నాకాలాగు పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఇవ్వమని అడిగిన ఆయనకు ఆటంకములేదు. పాదిరిగారికి నీళ్ల బాప్తిస్మమిచ్చుటకు ఆటంకమున్నదిగాని ప్రభువునకు లేదు. గనుక **(పరిశుద్ధాత్మ బాప్తిస్మము) ఇదైనా ముందు పొందవచ్చు. ఆలాగు జరిగినది (అపో॥ 10:44-48).** తరువాత నీళ్ల బాప్తిస్మము పొందవచ్చును. ఈ రెండు జరిగినపుడు సంపూర్తి.

నీళ్లతో యోహాను బాప్తిస్మము ఇచ్చెను. పరిశుద్ధాత్మ యేసుప్రభువు ఇచ్చేది. ఆయన పైకి వెళ్లిన తరువాత పరిశుద్ధాత్మ వచ్చినది. నీళ్ల బాప్తిస్మమునకు ఆభ్యంతర పడినవారు ఆత్మ బాప్తిస్మము పొందిన తరువాత ఆ నడవడి, శక్తి, పవిత్రత చూచి అంగీకరింపవచ్చును. నీళ్లు, అన్నము, కూర అంతా కలిపి భోజనము. అలాగే నీళ్లతో, పరిశుద్ధాత్మతో, అగ్నితో ఇవన్నీ కలిపి బాప్తిస్మము అనవలెను. అన్నీ కలిపి ఇవ్వవలెను. తరువాత భాషకూడ వచ్చును. ఇవన్నీ ఒక పర్యాయమే రావలయును. ప్రభువా! ఇవ్వండి అనవలెను. ఇవ్వకపోతే కనిపెట్టవలయును. వారికిచ్చినపుడు నాకు ఇవ్వకూడదా అని అనకూడదు. కనిపెట్టవలెను.

అనురాగరావు గారి. పుస్తకము (3)

# 27-10-57. బాప్తిస్మ ఆదివారము

**మార్కు 16:15,16.**

ఈవేళ నేను మాట్లాడవలసిన విషయము వేరే ఉన్నది. గనుక ఈ దినము రేపల్లె తాలూకానుండి హిందూ విశ్వాసులు బాప్తిస్మము + ప్రభుసంస్కారముల కొరకు వచ్చియున్నారు. గనుక అంశము మారింది. యేసుప్రభువు పరలోకానికి శిష్యులయొద్ద సెలవు తీసికొని వెళ్లేటప్పుడు వారికి పని అప్పగించిరి. అప్పుడు ముఖ్య శిష్యులు 11 మంది. కాని వారికి అప్పగించిన పని చాలా విశాలమైన పని. ప్రభువు మాటలు వినండి:-

1) సమస్త జనములకు సువార్త బోధ చెప్పండి. 2) సమస్త లోకమునకు సువార్త చెప్పండి. 3) సర్వసృష్టికి బోధ చెప్పండి. 4) భూదిగంతముల వరకు సాక్షులైయుండండి అని చెప్పిరి.

మనుష్యులు కొద్దిమందేగాని పొలములు ఎన్నో. కోట్ల ఎకరాల పొలము.

**చివరిమాట భూదిగంతములన్నారు:-** భూమికి నాలుగు దిక్కులున్నవి. తూర్పు, పడమర, దక్షిణము, ఉత్తరములు ఉన్నవి. నాలుగు దిక్కులకు మధ్య మూలలున్నవి. ఈశానం, వాయవ్యము, ఆగ్నేయం, నైఋతి మూలలు. అక్కడకు దిక్కులైనవి. 8 దిక్కులు, 4 స్థలాలు. ప్రభువు ముఖ్యమాటన్నారు. 11మంది శిష్యులైన మీరు బోధచేసి శిష్యులుగా చేయమన్నారు. చాలకష్టమైన పని. ఈ 11 మంది శిష్యులను యూదాకాక వారిని నిజశిష్యులుగా మార్చాలంటే 33 1/2 సం॥రాల 12 దినాలు పట్టినవి.

ఇది సన్నిధి కూటములో చెప్పిరి. 33 1/2 సం॥ల 6 మాసముల 12 దినాలు. ఇది ప్రభువు వయస్సు. అదివరకు వారికి పాతనిబంధన ఉన్నది. ఆ భక్తులను నిజ శిష్యులుగా చేయాలంటే 33 1/2 సం॥ల 6 మాసముల 12 దినాలు పడితే ఏమి తెలియని వారిని శిష్యులనుగా చేయాలంటే ఎంత కష్టము.

**1) కష్టమైన పని 2) విశాలమైన పని:-** బోధించుట సులువే. వారిని శిష్యులుగా చేయుట కష్టము. ఈ దినము బాప్తిస్మము పొందవచ్చిన వారెంతో కాలము నుండి వింటూ, ఇప్పటికి దారిలోపడిరి. ఎంతవరకుంటారో, అదివారికి ప్రభువుకు తెలియాలి. స్వంత జిల్లాలోనేగాదు, అన్ని విదేశాలకు వెళ్లండి ఇది ప్రాముఖ్యమైన మాట.

బాప్తిస్మము 1) పొందినవారు 2) పొందనివారు వెళ్లండి. 11మంది శిష్యులైనట్లు అందరిని శిష్యులుగా చేయాలి. మన గురువు ప్రభువు. మనందరము

ఆయన శిష్యులుగా ఉండాలి. భూదిగంతాలకు వెళ్లలేకపోయినా వెళ్లండి అన్నారు గనుక వెళ్లగలిగినంతవరకు వెళ్లవలెను. 8 దిక్కులు 4 జనాంగాలు 1వెళ్లండి. తక్కిన 12కు వెళ్లండనేది తాళపుచెవి.

ఈ దేవాలయములో మన సంఘములో బాప్తీస్మము పొందేవారెంద రున్నారు. పొంది ఇంట్లో ఉన్నారా? ప్రభువు చెప్పినట్లు వెళ్లి చెప్పుచున్నారా? అందరు అనుకొండి:- 1) వెళ్లుచున్నానా? 2) బోధించుచున్నానా 3) శిష్యులుగా చేస్తున్నానా? అని ప్రశ్నించుకొండి అందుకనే పౌలు సువార్త ప్రకటించకపోతే శ్రమ అని వేదన ఉన్నట్లు చెప్పిరి.

11 మంది ఆ కాలములో అంతా విడిచిపెట్టి వెళ్లిరి. మనమైతే ప్రభువు ఇష్టములేని గుణములు విడిచిపెట్టి వెళ్లండి. ఒక భక్తుడన్నాడు విడిచిపెట్టి వెళ్లునప్పుడు గేటు దగ్గర పేతురుండి రక్షించబడిన నీవు ఎందరిని రక్షించావు అని అడుగునట. ఒకాయన నాకు తీరుబడి లేదన్నాడట. నీకు రక్షించుటకు తీరుబడిలేకపోతే నీకు బహుమతి ఇవ్వను, మాకు తీరుబడి లేదన్నారట. 1) పాస్టర్లు 2) సూపర్వైజర్లు 3) కేటకిస్టులు 4) ఇవాంజలిస్టులు అందరు సువార్త ప్రకటించాలి. అందరు గుంటూరంతా తిరిగిబోధిస్తే ఎంత బాగుండును.

1) నమ్మి 2) బాప్తిస్మము పొంది 3) రక్షణపొందాలి. నమ్ముటనగా ప్రభువును గూర్చిన బోధ నమ్మి బాప్తిస్మముపొందాలి. నమ్మినాను బాప్తిస్మమెందుకని కొందరందురు. నమ్మిన నీవు బాప్తిస్మముపొందాలి. పొందకపోతే నమ్మలేదన్నమాట. నమ్మి పొంది అప్పుడు రక్షణ.

**దీపములో 1) ఆకారము 2) వెలుగు 3) అగ్గి ఉన్నట్లు:-** నమ్ముట, బాప్తిస్మము పొందుట, రక్షణ ఇది దీపమే 13+13=16 మాటలైనవి. 16 ప్రసంగాలు. మాటకు ఒకటి చేయాలి.

న్యాయతకు బాప్తిస్మము పొందాలనేవారికి 16 ప్రసంగాలు చేయాలి. అవన్నీ చెప్పను. ముఖ్యమాట నమ్ముటే చెప్తాను. మీరు బాప్తిస్మానికి వచ్చినారు గనుక వచ్చిన మీరు పొందండి అని చెప్పను. నమ్ముచున్నామని వచ్చిన మిమ్ము నమ్ముచున్నారా అని అడుగముగాని బాప్తిస్మము పొందుచున్నారని మాకు తెలుసును.

మీరు నమ్మినారో లేదో నమ్మకం ఉంటుందో లేదో అది ప్రభువుకే తెలుసు. పశ్చిమ గోదావరి నుండి వైశ్య కుర్రవాడు 16 సం॥ల అబ్బాయి అయ్యగారి దగ్గరకు వచ్చి ఎల్లప్పుడు మీ దగ్గరే ఉంటానన్నాడు. వాదములో గట్టివాడు అన్నాడట. మీరు వృద్ధాప్యములో తిరుగలేనప్పుడు యింటింటి దగ్గర బియ్యము, కూరగాయలు అడిగి తెస్తాను, వైష్ణవుడను గనుక అడుగ సిగ్గుపడనని చెప్పెను. గుంటూరు వచ్చాడు

అయ్యగారిమీద విశ్వాసము పోలేదు. 25 సం॥రాలైనది జరిగి. గుండ్లవల్లేరులోని చిన్నకూటానికి అప్పుడే సన్నిధి కూటముగూర్చి బోధించి సన్నిధికి గది కట్టండి అన్నారట. సన్నిధిగూర్చి జీవితములో వినలేదన్నారట బాప్తిస్టువారు. ఆ వైశ్య కుర్రవాడు విని చెప్పిందంతా సత్యమని ముద్రవేసికొన్నాడట. అయ్యగారు బోధకు పంపిస్తే తను వెళ్లినచోటెల్లా మా మతములు మంచిది, మా ప్రభువే మంచివాడు మీరందరు మాలోనికి రావాలని బోధించగానే కయ్యము వచ్చేది.

ఆ అబ్బాయి బోధ వింటూ ఆ ప్రకారము చేస్తున్నారో లేదో అని చూచేవాడట, రెప్పవేయడట. కన్నుతిప్పడట, ఇట్లు అయ్యగారి దగ్గర ఉంటూ వేరే మిషను వారి దగ్గరకు సహవాసానికి వెళ్లగానే వారన్నారట- ఏమంటే నీ నదిలో ముంచబడితే 1) వరాలు వస్తాయి 2) నీవు బాగా వాక్యము చెప్పుతావు 3) అనేకులు నీవశమౌతారు అని చెప్పగా ఈ మూడు మాటలు నచ్చి పోయాయి.

ఒక సం॥ము బోధ విడచిపెట్టి కృష్ణాలో ఒకరాత్రి ముంచగా పైకిచూస్తే ఆత్మరాలేదు. చుట్టుచూస్తే వరాలు రాలేదు. వారిని అయ్యగారిని విడిచి కమ్యునిస్టులో చేరి నాయకుడై జైలుచేసి అయ్యగారివద్దకు రాగా బైబిలు చదివి ప్రార్థిస్తున్నావా? బోధ ఎవరికైనా చెప్పుచున్నావా? అన్నారట. లేదని చెప్పి నాకు కమ్యునిస్టు బోధ బాగుందన్నాడు. గనుక అక్కడే ఉండిపోయినాడు. గనుక ఈదినము బాప్తిస్మము పొందువారు పెడబోధ విన్నట్లయితే కడకు పోతారు. దానికి ఒక సూత్రమున్నది.

గనుక మిక్కిలి తరచుగా ప్రభువు భోజనము తీసికొన్నా బలము వచ్చి కడకు పోకుండా ఉంటారు. సన్నిధి సభ్యులు ప్రతి లక్ష్మివారము మోకాళ్లూని సంస్కారము కొరకు అడగండి అని చెప్పిరి. వారట్లు చేయగా ప్రభువు సంస్కారము ఇచ్చిరి. దేవదూతలు వచ్చిరి. ఒక్కొక్కరి వద్ద నిలిచిరి. సన్నిధిలో బల్ల ఉన్నది. రూపాయి బిల్లంతా రొట్టె, దేవదూత ఒక్కొక్కరి దగ్గర నిలిచి దీవించుట, కాపాడుట, జరిగెను. **19 సం॥రాల క్రితము దేవాలయములో ఏప్రిల్ 24వ తేది పగలు 10 గం॥కు 1938 సం॥ము ఆరాధనలో అయ్యగారికి ప్రభువు ఇచ్చిరి.** అందరు బల్ల దగ్గరకు, పాదిరిగారి దగ్గరకు వెళ్లుచుండగా ప్రభువు నా దగ్గరకు వచ్చి ఇచ్చిరి. ఇది ప్రక్కనున్న డాక్టర్లకే తెలియలేదు. ఈ సంగతి సన్నిధి కూటాలకు చెప్పగా వారట్లు చేసిరి. ప్రభు **సంస్కారమిస్తూ- "గుడిలోనిది మానవద్దు, సంఘము ఎప్పుడిస్తే అప్పుడు పుచ్చుకొనండి. నేనిచ్చినప్పుడు నా దగ్గర పుచ్చుకొనండి".** నేనిచ్చినప్పుడు నా దగ్గర పుచ్చుకొనండని చెప్పిరి. ఈ కొద్దిమాటలు దేవుడు దీవించునుగాక! ఆమేన్.

## 27-10-57 ఆదివారం రాత్రి ఉపవాస ప్రార్థన

**వాక్యము:- కీర్తన 46.**

బైబిలంతటిలో భక్తులయొక్క జీవితాలున్నవి. అయితే వారందరు గతించి పరలోకానికి వెళ్లిపోయిరి. బైబిలు బైబిలులాగే ఉన్నది. బైబిలులోని భక్తులు పరలోకానికి వెళ్లిరిగాని బైబిలు భూమిమీదే ఉన్నది. బైబిలు వ్రాయబడిన తరువాత బైబిలు ప్రక్కనే క్రొత్త సంఘము ఏర్పడినది. ఆ సంఘము బైబిలులోనే ఏర్పడినది. ఈ బైబిలులో ఆదికాండము నుంచి మలాకీ వరకు పాతనిబంధన సంఘమున్నది. అయితే క్రొత్త నిబంధన పుస్తకము వచ్చినప్పుడు క్రొత్త సంఘమేర్పడింది. అది అపో॥కార్య॥ గ్రంథములో ఏర్పడింది. అదివరకు యూదులే సంఘస్తులు. ఈ అపో.కార్య. 15వ అధ్యా॥ మొదలుకొని ఇప్పటివరకు లోకాంతము వరకు అన్యులు, యూదులు సంఘము.

దా.కీర్తన. 46వ అధ్యా॥లో దేవుడనైన నేను అన్యులలో మహోన్నతుడనగుదునని ఉన్నది. యూదులలో దేవుడు మహోన్నతుడు. సంఘము వచ్చాక అన్యులలో మహోన్నతమైన సంఘము వచ్చెను. అన్యులనగా యూదులు కానివారు. బైబిలులో భక్తులెలాగున్నారో అన్యులు, యూదులు కలసిన సంఘములోను దేవుడు గొప్ప భక్తులను లేపెను. వారిలో ఒకరు డా॥ మార్టిన్ లూథర్. ఆయన ద్వారా క్రైస్తవ సంఘములో దేవుడు గొప్ప మార్పు చేయించెను. ఏలాగంటే అంతకుముందు గొలుసులతో బంధించిన బైబిలును డా॥ మార్టిన్ లూథర్ద్వారా తీయించి అందరికి అందేటట్లు అచ్చులో వేయించెను.

1) బైటికి తీయించుట 2) అచ్చు ఆఫీసులో పడవేయించుట 3) సంఘాలలో కొన్ని పొరపాట్లు దిద్దించుట మొదలుపెట్టెను. గనుక ఈ అక్టోబర్ 31వ తేదీని లూథర్ మిషనువారు గొప్ప పండుగ ఆచరిస్తారు. ఎందుకనగా బైబిలు బైటికి వచ్చింది గనుక స్తుతించే పండుగ. అంతకుముందు బైబిలులేదు. ఇప్పుడు అన్ని మిషనుల వారికి బైబిలు వచ్చింది గనుక అన్ని మిషనులవారు స్తుతించి దేవునికి స్తుతి పండుగ చేయవలెను. ఆ పండుగకును దేవుడు చేయించిన పనికిని, 18 ప్రశ్నలు వ్రాసి మనమధ్య ఉన్నవి. ఎన్ని ప్రశ్నలు అడుగగలమో అన్ని ప్రశ్నలకు జవాబు పొంది మిగతా వాటిని తరువాత అడిగి తెలిసికొందాము. ఎందుకు అడగాలనగా లూథర్ కాలములో జరిగిన చరిత్ర చదివి బాగుపడక బేధాభి ప్రాయములు కలిగించుకొనిరి. అవి పోవాలంటే ప్రభువునడిగి తెలిసికొంటే బేధాభి

ప్రాయములు సద్దణగును. గనుక ప్రభువా! నీ వర్తమానమును నీద్వారానే అందించుమని వేడుకొంటున్నాము. ఆమేన్.

1వ ప్రశ్న:- లూథర్ బైబిలును దొంగిలించినాడని అనుచున్నారు. దీనికి జవాబేమి? ఇది నిజమా?

జ:- ఈ ప్రశ్న అవ్వమ్మను సృష్టించుటలో ఆదికాండములోనే బైలుదేరినది. గాఢనిద్ర కలుగజేసి నేను ఆదాము ప్రక్కటెముక దొంగిలించినానని అంటున్నారు. అది దొంగతనమా! అవసరమునుబట్టి ప్రక్కటెముకను బైటికి తీసినట్లు సంఘమునకు బైబిలనే అద్దము అవసరమును బట్టి బైటికి తీసినాడేగాని దొంగిలించలేదు. అది దొంగతనము చేయుటకాదు. వాడుకలో లేనిదానిని వాడుకలో పెట్టుటకు బైటికి తీసినాడుగాని దొంగకాదు.

2వ ప్రశ్న:- లూథర్‌కు స్వదేశీయ భాషావరము పొందినాడని కొందరు వ్రాసినట్లు అంటున్నారు ఇది నిజమా? ఈ సంగతి లూథర్ మిషను పుస్తకములోలేదు. ఇతర పుస్తకములలో ఉన్నది. ఇది నిజమా?

జ:- అవును. స్వర్గీయభాష ఆత్మను పొందినందున మాట్లాడినాడు. అందుకనే మీలో అనేకులు ఆత్మను పొందినప్పుడు ఆయనకూడ వచ్చుచున్నారని చెప్పిరి. అప్పుడు ఒక పెద్ద వ్యక్తిగా లూథర్‌గారు దర్శనములో కనిపించిరి. అందుకు మనిషి రోడ్డుమీద కన్పించిన నాకు భయము పుట్టియుండును. అది ఆయన ధైర్యమును జ్ఞాపకము చేసినవి.

3వ ప్రశ్న:- ఈ వ్రాయబడిన పుస్తకము అమెరికాలో ఒక దొరగారి వద్ద దొరుకునని ప్రభువు చెప్పిరట. అది ఎట్లు దొరుకును? అడ్రస్ ఏది?

జ:-

4వ ప్రశ్న:- మాతో మాట్లాడినట్లు ఆయనతో మాట్లాడినావా? మేము విన్నట్లు ఆయన విన్నాడా? మాకు కనబడినట్లు ఆయనకు కనబడినావా?

జ:- లూథర్‌కు వ్రాతద్వారాను, దర్శనముద్వారాను, స్వరముద్వారాను మనోప్రత్యక్షతద్వారాను, స్వప్నములద్వారాను మాట్లాడితిని. 1వ నిశ్చయము: లూథర్‌గారు భాషతో మాట్లాడెను. 2వ నిశ్చయము: దేవుడాయనతో మాట్లాడెను. 3వ నిశ్చయము: ఆయనకు దర్శనవరమున్నది. ఏ.సి. కాలేజిలో బ్రిటానికా అనే పుస్తకమున్నది. అది రెండు బైబిళ్లంత ఉన్నది. దానిలో ఈ సంగతులున్నవి.

5వ ప్రశ్న:- చిన్నపిల్లలకు బాప్తిస్మము ఇవ్వవచ్చునని లూథర్ బోధించెనట. ఇది నిజమా? జిక్రావ్ అనే బోధకులు చిన్నపిల్లలకు కూడా బాప్తిస్మము ఇవ్వకూడదని

బోధించినప్పుడు కోటలోనుండి బైటికి వచ్చి లూథర్‌గారు, చిన్నపిల్లలు జన్మపాపము ఉండును గనుక బాప్తిస్మము ఇవ్వాలి. ఇవ్వకూడదని ప్రభువు అయ్యగారికి చెప్పిరి. మీరేమి చెప్పుతారు? లూథర్‌గారు చెప్పినది వ్రాసినది చిన్న పిల్లలకు బాప్తిస్మము ఇవ్వవచ్చునని. తేడా ఉన్నది గనుకనే ప్రభువును అడుగవలెను.

జ:- చిన్నపిల్లల బాప్తిస్మము గురించి శిష్యులకేమి నేర్పినాను. వెళ్లి చెప్పండి నమ్మినవారికి బాప్తిస్మము ఇవ్వమన్నారు. చిన్నపిల్లలైతే వాక్యము విని వారు నమ్మలేరు. నమ్మనివారు బాప్తిస్మము పొందలేరు. చిన్నవారికి బాప్తిస్మమిచ్చుట అనగా సిద్ధముగాని నేలలో విత్తబడిన విత్తనములే. దానిలో ఫలితముండదు. గవర్నమెంటులోను 20 సం॥లు క్రిందివారిని మైనార్టీలో లెక్కించుదురు. గనుక పరలోకపు గవర్నమెంటును నమ్ముట చేతకానివారిని బాప్తిస్మములో ఎంచకూడదు. **బాప్తిస్మముగూర్చిన క్రమమును స్థిరపరచుటకే నేను 30 సం॥ల వయస్సులో పొందినాను అని చెప్పిరి.**

6వ ప్రశ్న:- దర్శనాలు, తప్పుడు సిద్ధాంతములు అని లూథర్‌గారు అన్నట్లు పుస్తకములో వ్రాసినారని ఉన్నది నిజమా?

జ:- ఒక బోర్డు కనబడినది. బోర్డ్‌మీద 1) వ్రాత 2) చిత్రకళ = బొమ్మలు 3) చెవి బొమ్మ చిత్రించి ఉన్నది. ఈ మూడింటి భావమేమిటి ప్రభువా అని అడుగగా ఆయనకు 1. వ్రాతవరము 2. చిత్రకళ అనగా దర్శనవరము 3. చెవి బొమ్మ అనగా స్వరము వినేది. అనగా స్వరప్రత్యక్షత ఉన్నది. సత్యవేద గ్రంథమును నేనే ఉండి వ్రాయించినాను. మత గ్రంథములలో ఎ) ఆత్మ ప్రేరేపణ బి) జ్ఞానము కలిసి ఉన్నది. బైబిలులో మాత్రమే ఈ మాట ఉన్నది. (1) తీసివేయకూడదు. (2) లేనిది పెట్టవద్దనియు సున్నాయైన పొల్లయినా తీసివేయబడదని చెప్పిరి.

లూథర్‌గారు 1) ప్రవక్త 2) అనేక వరములు గలవాడు అని ఇతర పుస్తకములలో అయ్యగారు చదివిరి గాని లూథరన్ పుస్తకములలో మాత్రములేదు. అయ్యగారు ఈ కాలములోను ప్రభువు మాట్లాడతారని లూథరన్ వారితో వాదించిరట.

7వ ప్రశ్న:- లూథర్‌గారి దగ్గరకు ఒకసారి సాతాను వచ్చి ఆయన పాపాలనుగూర్చి ఆయనతో వాదించినప్పుడు సిరా బుడ్డితో దానిని కొట్టినాడట. ఆ సిరా మచ్చ గోడమీద ఉన్నదట. సిరా బుడ్డియు ఉన్నదట. పిశాచి వచ్చినదన్నమాట నిజమా?

జ:- నడిచే మనిషి ఒక కాలు ముందు ఒక కాలు వెనుక పెట్టి ఉన్నట్లు సాతాను కన్పించి అవును అన్నది. ఛీ! సాతానా! నిన్నెవరడిగినారు? నీవు వచ్చినావు

నేను నిన్ను అడుగలేదు. ప్రభువునడిగితే నీవెందుకు వచ్చావ్? అనగా అప్పుడు సాతాను అన్నది. "సాతాను దయ్యములు సంఘకార్యములకు సాధనములుగా నుండును తెలుసునా"? అని మీరే వ్రాసికొన్నారుగదా? 1) అప్పుడు నేను వచ్చినానని నాచేత ఒప్పించుటకును 2) సాతాను లేదనేవారికి చెప్పించుటకును దేవుడు నాకు సెలవిస్తే నేను వచ్చాను. నీకంత కోపము వచ్చిందేమి అని అన్నది సాతాను.

8వ ప్రశ్న:- లూథర్ పేరుమీద లూథర్ మిషను పేరుపెట్టి మిషను స్థాపించిరి. అది లూథర్‌గారికిష్టమా?

జ:- నాకిష్టములేదు. హేళనగా శత్రువులు లూథరన్స్ అని పిలిచిరి. అయితే లూథరన్‌లు నాయందు గౌరవముంచే నా పేరున పిలువబడుటకు నాపేరు మీద మిషనును స్థాపించిరి. నాపేరు కంటే స్థాపన ముఖ్యము గనుక. ప్రభువు అడ్డగించక ఉన్నట్లు చెప్పమని నాకు ప్రభువు సెలవిచ్చినందున చెప్పుచున్నామనిరి. (అయ్యగారి ఆర్డర్‌లో) జర్మనీ దేశములో క్రైస్తవులు లూథర్‌గారి బోధ వినుచున్న గుంపునుచూచి అరుగో ఇరుగో లూథరన్స్ అని హేళన చేసిరి. లూథర్‌గారికి ఆ హేళణ వచ్చినది. ఆ పేరు అలాగే వచ్చెను. ఆపేరుమీద సంఘస్థాపన జరిగినది. స్థాపన ముఖ్యము గనుక దేవుడు అడ్డగించలేదు. ఇప్పుడు నాకు సెలవిస్తే నేను చెప్పుచున్నానని భూలోకానికి వచ్చి చెప్పుచున్నారు.

9వ ప్రశ్న:- లూథర్‌గారు భూలోకములో ఎక్కడ తప్పులున్నవో అవి దిద్దుటకు సంచారము చేయుచున్నట్లు ఒకరు చెప్పిరి. ఇది నిజమా?

జ:- ఆ దిద్దుబాటు సన్నిధికూటమే. పెద్ద లూథర్‌గారు తాటిచెట్టును చూచినట్లు చూడాలి. 30 సం॥రాల వయస్సు ఉండి చురుకుదనముతో తిరుగుచున్నారు. చెయ్యెత్తి ఏమో చెప్పుకుంటు తిరుగుచున్నారు. ఇదేమి ప్రభువా అని అడుగగా:- ప్రభువన్నారు. ఇంత పెద్దవ్యక్తి వ్యక్తిగతముగా ఎందుకు వచ్చిరనగా మేడగది సంఘము దిద్దబడి శుద్ధి పొందిన సంఘము ఈ విధముగా లోటుపాటులలో పడిపోయినందువలన దిద్దుబాటు చేయుటలో ఈయనతో సమమైన పెద్దపులి లేనేలేదని చెప్పిరి. 16వ శతాబ్ధములో ఉండేవారందరికి గిరజాలుండును. లూథర్ గారు 16వ శతాబ్ధములోనివాడు. 67 సం॥రాల వయస్సులో చనిపోయెను. విస్తారముగా బోధించిరి. గుండెనొప్పి వలన చనిపోయిరి. మార్కు 16:17వచనము వ్రాయలేదని ఎవరో కల్పించిరని పండితులు అంటున్నారు గనుక ఆయన రావడము ఆ వాక్యము ఎత్తడము నిజము. ఆయన సంచారము చేస్తూ ఇప్పుడు తిరుగుచున్నారు.

1) ప్రతి దిద్దుబాటుకు మార్టిన్ లూథర్ 2) ప్రతి క్రిస్మస్‌కు మరియమ్మ అయ్యగారికి (యం.డి.) కన్పించుచున్నారు.

10వ ప్రశ్న:- మియన్న పోలిస్ అనే ప్రాంతములో 11వేల మంది గుడిలో వెలుపల స్థలములేక 7వేల మంది ఉన్నారు. ఆ మీటింగునకు లూథర్‌గారు వెళ్లారా? అయ్యగారు "యేసుప్రభువు కనబడుచున్నారు. బైబిలు వివరించుచున్నారు". ఇది మీరుకూడ చర్చించండి అని టెలిగ్రామ్ ఇచ్చిరి. బైబిలుమిషను చరిత్రకూడా వ్రాసి రాజారావుగారికి చూపించారు.

జ:- ఇప్పుడు మీకు యవ్వన లూథర్‌వలె కన్పించిన కారణము మియ్యన్న పోలిస్‌లోని యవ్వనులను ప్రేరేపించి ఈ సంఘపు పునాది యేసునాధుడే అని పాడుతూ ఓ యవ్వన వంతులారా! ఈ సంఘపునాది శ్రీ యేసునాధుడే అని పాడుచున్నారు. ఎఫెసీ వ అధా॥ము వచ్చెను.

11వ ప్రశ్న:- ప్రభువా! మా కూటాలకు లూథర్‌గారిని పంపి కొన్ని హెచ్చరికలు చెప్పిస్తారా?

జ:- సన్నిధి సభ్యులు కన్పించుచున్నారు. మార్టిన్ లూథర్‌గారు వచ్చి ఒక చెయ్యి ఒక్కొక్కరి వీపుమీదను ఒక చెయ్యి పరలోకపు తట్టు ఎత్తి "మాకర్త గట్టి దుర్గము నేనమ్ముకున్న మా ఆయుధము" నాకు సంప్రాప్తమైన కష్టములన్ని తొలగించునని నమ్ముచున్నావా? నమ్ముచున్నావా? అనే ప్రతి ఒక్కొక్కరిని అడుగుచున్నారు. ఈ గట్టి దనము సన్నిధి ధ్యానము చేసి అనుభవించి స్థిరపడండి.

12వ ప్రశ్న:- ప్రభువా! నీ స్నేహితుడైన మిలాంగ్టన్‌ను తీసికొని వస్తారా? ఆయనచేత మాకేదైనా చెప్పిస్తారా? (లూథర్‌కంటే మిలాంగ్టన్ చిన్నవాడు) జర్మనీలో లూథర్ వ్రాసిన వ్రాతలు దిద్దుబాటు చేస్తారు. లూథరు కోపధారి మిలాంగ్టన్ శాంతిపరుడు. మిలాంగ్టన్ 18 సం॥ల వయస్సులో వ్యాకరణము వ్రాసిరి. తెలివిగలవాడు. లూథర్ వ్రాసిన ప్రతి వ్రాత ఈయనకు చూపిస్తారు. మిలాంగ్టన్ సమ్మతించేవారు. మిలాంగ్టన్ గొప్ప వేదాంతి.

జ:- మిలాంగ్టన్ అను నేను లూథర్‌గారి స్నేహితుడను మాత్రమే గాదు ఆయన ప్రాణమును కాపాడుటలో భటునివంటి వాడను. ఆయన వ్రాతలు దిద్ది సరిపెట్టుటలో సలహాలిచ్చుటలో పరిచారకుడనుకూడాయై ఉన్నాను. మీరుకూడా ప్రభువునందు మీ నమ్మకము నిలిపి శాంతి గొర్రెపిల్ల మనసు కలిగి ముందుకు సాగిపొండి అని చెప్పిరి.

13వ ప్రశ్న:- డా॥ మార్టిన్ లూథర్‌గారు ఫిలిప్ మిలాంగ్టన్ ఒకప్పుడు చావ సిద్ధముగా నున్నప్పుడు మార్టిన్ లూథర్‌గారు ప్రార్థించగా ఆయన బ్రతికి యున్నారు గనుక కాకానిలో జబ్బు పోతాయి అంటే కొందరు నమ్ముటలేదు. అది పిశాచి పని అంటున్నారు. అట్టి వారి దగ్గరకు వెళ్లి నీవే చెప్పు ప్రభువా! అని ప్రార్థించండి.

భీమవరంలో శేషారత్నంగారు మీటింగులు పెట్టినప్పుడు అది పిశాచిపని వెళ్లవద్దన్నారు. పేపర్‌లోకూడా పాపులకు రక్షణని వ్రాస్తున్నాము. కాకానిలో రక్షణ గూర్చే చెప్పుచున్నాము. లూథర్‌గారు చేసినట్లు లూథర్ మిషను పుస్తకములోనే యున్నది. అది నమ్మితే ఇదెందుకు నమ్మకూడదు.

14వ ప్రశ్న:- ఇప్పుడు నీవిచ్చిన జవాబులన్నీ అచ్చువేయచ్చునా? ఇది నీకిష్టమా?

జ:- ప్రభువు అయ్యగారికి 3 సంగతులు చెప్పి విశ్వాసులకే చెప్పు. అవిశ్వాసులకు చెప్తే వారింకా చెడిపోతారని చెప్పిరట. కనిపెడితే అందరికి ప్రభువు చెప్తారు.

15వ ప్రశ్న:- లూథర్ మిషను విడిచిపెట్టుమని లూథర్‌గారు అయ్యగారికి చెప్పిరట నిజమా?

జ:- అవును. ఎందుకనగా లూథర్ మిషనుకంటే మంచి మిషను లేదని 46 సం॥లు బోధలు చేసినాను. నా సేవకుడు గనుక లూథర్‌ద్వారా చెప్పిస్తే నేను చెప్పిన దానికి బలమని ఆయనద్వారా చెప్పించితిని. నా చిత్తము నెరవేర్చేటందుకు లూథర్ మిషనును విడిపింపచేయుటకు లూథర్ మిషనుకు మూలకారకుడైన లూథర్ గారి ద్వారా చెప్పించితిని.

16వ ప్రశ్న:- లూథర్ కుమార్తెలు, కుమారులు వంశములోనుండి వచ్చిన వారెవరైనా ఉన్నారా?

జ:- లూథర్ చనిపోయి 400 సం॥లు అయినది. వారెవరైనా తెలిస్తే జర్మనీలో వ్రాసిన వ్రాతలు వారి దగ్గర ఉండవచ్చు.

రెవ. డా॥ జె. జాన్ సెల్వరాజ్ గారి పుస్తకము నెం. 4,5.

# 14-11-55 ఆదివారము

**ధ్యానవాక్యము:- హబక్కూకు 2:4.**

బైబిలులో ఇద్దరు భక్తులున్నారు. ఒకాయన పేరు పౌలు, ఇంకొకాయన పేరు యాకోబు అనగా పత్రికలు వ్రాసిన యాకోబు. పౌలు ఒక అంశము ఎత్తుకున్నాడు. దానికి సంబంధించిన ఒక అంసమును యాకోబు ఎత్తుకున్నాడు. బాగుగా చదివితే దానికది దీనికిది వేర్వేరుగా నున్నది. ఇంకా బాగా పరీక్షించితే, రెండు ఒకటిగానే ఉన్నది. ఆయన సిద్ధాంతము, ఈయన సిద్ధాంతము విశ్వాసులందరు నేర్చుకొనవలసినదే. పౌలు ఏమని చెప్పుచున్నాడంటే విశ్వాసము వలన రక్షణ అని ఆయన. యాకోబు క్రియల రక్షణ అని చెప్పుచున్నారు. ఏది నమ్మగలము? విశ్వాసము వలననగా దేవుడు ఏమి చెప్పునో అది నమ్ముట. విశ్వాసులు పాతనిబంధనలో ఆదికాండములో అబ్రాహాము, దేవుడు చెప్పిన మాట వెంటనే ఆయన నమ్మెనని ఉన్నది. నమ్ముటే విశ్వాసము. అక్కడ క్రియలేదు. నమ్మినాడు. అంతే. అలాగు వెంటనే నమ్మినందున నీతిపరుడను బిరుదు వచ్చెను. మరొకటి విశ్వాసులకు తండ్రి అనే రెండు బిరుదులు. 1. నీతిపరుడు 2. విశ్వాసులకు జనకుడు. ఇది అబ్రాహామునకు బిరుదులు. అబ్రాహాము నమ్మెను ఆయనకు విశ్వాసముండెను. విశ్వాసమున్నను ఏ క్రియ చేయలేదు. క్రియలేకపోయిన నీతిపరుడని ఎంచబడెను. గనుక క్రియల కంటే మొదట విశ్వాసమే ముఖ్యము. అవసరమని అబ్రాహాము చరిత్రవలన తెలియబడుచున్నది. అబ్రాహాము అప్పుడు క్రియ చేయలేదు గాని తర్వాత చేసెను.

ఒక కథ:- వృద్ధాప్యమందు నీకు కుమారుని ఇచ్చెదను. అతని సంతానము ఆకాశ నక్షత్రములంత అగుననెను. వృద్ధాప్యములో బిడ్డలు కలుగుటకు ఆస్పదము లేదుగాని ప్రశ్నవేయక వెంటనే నమ్మెను. మనమైతే అనేక ప్రశ్నలు వేస్తాము. ప్రశ్నలు వేసేది వేదాంతులే. బైబిలు బాగా వచ్చి వృద్ధికి వచ్చినవారేగాని అబ్రాహాము వెంటనే నమ్మెను అది గొప్ప విశ్వాసము.

పౌలు విశ్వాసముంటేనే గాని రక్షణలేదు, నీతిపరుడుగాడు. అయితే అబ్రాహాము అనేక వందల సంవత్సరములకు హబక్కూకు వచ్చెను. ఆయన "నీతిమంతుడు విశ్వాసము వలననే జీవించునని చెప్పెను" ఈ ప్రవక్తయు క్రియను గూర్చి ఏమియు చెప్పలేదు. అయితే విశ్వాసము వలన నీతిపరుడైనాడని చెప్పి అబ్రాహామును గూర్చి మాట్లాడుచున్నాము.

ఈ హబక్కూకు చెప్పినది ఒక మనిషి విశ్వాసము సంపాదించును. నీతిపరుడనును. విశ్వాసము వలన జీవించునని చెప్పెను. 1) విశ్వాసము 2) విశ్వాసమున్నందున నీతిపరుడు 3) విశ్వాసము 4) విశ్వాసము వలన బ్రతుకును.

సంపాదించుట విశ్వాసమే. బ్రతుకుట విశ్వాసమే. అనీతిపరులను గూర్చి కాదు. నీతిపరులను, భక్తులనుగూర్చియే అవిశ్వాసులను గూర్చేమియు చెప్పలేదు.

పౌలు ఏమన్నాడనగా ఎన్ని క్రియలున్నా విశ్వాసములేని యెడల అంతా సున్నే అని చెప్పెను. అయితే విశ్వాసము గొప్పదిగదా, క్రియలు మాత్రము ఉండవద్దా? ఈ క్రియలు లేకపోతే విశ్వాసమేలాగు? పౌలు చెప్పెను క్రియలున్నా విశ్వాసము లేకపోతే లాభము లేదంటాడు. యాకోబు నీకు విశ్వాసమున్నను క్రియలు లేకపోతే ఏలాగు?

దృష్టాంతము:- బీదలకు నీవు సహాయము చేయవు. అనగా బీదలకు సహాయము చేసే క్రియలేదు. ఐతే దేవునియందు నీకు విశ్వాసమున్నది. ఐతే బీదలను కనికరించే క్రియలేదు. నీతిపరుడవే, విశ్వాసివే, అని పలుకుచున్నాడు. ఇక్కడ గొప్ప తర్కమున్నది. రెండు కలిపివేయాలి. మనిషికి విశ్వాసం, క్రియ ఉండాలి. క్రియ లేకపోతే విశ్వాసము సున్న, విశ్వాసము లేనియెడల క్రియ సున్న. పూర్వకాలమందు డాక్టర్ మార్టిన్ లూథరు బైబిలంతా చదివి హబక్కూకు వ్రాసిన 2:4 గట్టిగా పట్టుకొని ఇదే నాకు కావాలి. ఇదే బోధిస్తానని బోధించెను. ఏమి చెప్పెననగా నీతిమంతుడు విశ్వాసము వలన జీవించును గాని క్రియల వలన కాదని చెప్పెను. విశ్వాసము గొప్ప అవసరమని చెప్పెను. పూర్వకాలమందలి బోధపూసలు లెక్కించి ప్రార్థించినా మోక్షానికి వెళ్లుదురని బోధించిరి. ఆచార క్రియే గొప్పదని బోధించిరి. పరమునకు వెళ్లిన భక్తుల ఆచార క్రియల వలన మోక్షము బోధించిరి. అందుచేత మార్టిన్ లూథరును ఆలాగుచేసిరి. రోమ్ పట్టణము వెళ్తేనే మోక్షమని బోధించి చేసి చూచెను గాని ఆత్మకు తృప్తిలేదు. ఆ కాలపు బోధకులింకా ఏమి బోధించినారనగా ప్రాణం పోవునప్పుడు చందాపెట్టెలో ఎక్కువ గల్లుమని చందావేస్తే మోక్షమని, ఆచార క్రియలు చేస్తే మోక్షమని బోధించిరి. ఆచార క్రియలు చూచి, చేసిన మార్టిన్ లూథరు ఆచార క్రియలవలన మోక్షముకాదు. గాని విశ్వాసము వలన నీతిమంతుడు జీవించును, మోక్షమని బోధించెను. ఇదే నేటివరకేర్పడినది. సం॥రానికి ఒక దినము ఈ వాక్యము మీద బోధిస్తారు. బైబిలులో వేలకొలది వాక్యాలుండగా ఆత్మ ఆ వాక్యము మీదకు ఆయనను నడిపించెను.

ఆ వాక్యము చదివిన మార్టిన్ లూథరు పౌలు, యాకోబులు వ్రాసిన రెండు చదివిరి. వీరిద్దరు మార్టిన్ లూథరు కంటే ముందటి వారే. లూథరు ఇది చదివేటప్పటికి 14 సం॥ల వారు. దేవుడు మార్టిన్ లూథరుకు బైబిలు కంటబడేటట్లు చేసి హబక్కూకు 2:4 కంటబడగా బోధించెను. గనుక ఈ దినము నేర్చుకోవలసినది, పట్టుకోవలసినది. పౌలు పక్షంగా విశ్వాసమునూ, యాకోబు పక్షంగా క్రియలునూ కలిగి ఉండాలి. ముఖ్యముగా నేర్చుకోవలసినది ఏమతమువారైనా వారు మంచివారా? లేదా? వారిలో మంచి ఉన్నదా? లేదా? వారు మంచి క్రియలు చేస్తున్నారా? లేదా? అయితే వారెంత మంచివారైనా క్రీస్తులోనికి రాకపోతే మోక్షము లేదని బోధించెను. వారు మంచివారు గనుక మంచితనమున్నది గాని, దేవునియందలి విశ్వాసములేదు గాని మంచితనమందే విశ్వాసముంచాలని బోధించెను. నేనింత మంచి దానిని, ధర్మము చేస్తాను, నాకు మోక్షమున్నదనుకొనేవారికి మోక్షములేదు. దేవునియందు విశ్వాసముంచుటే మోక్షమని వ్రాసెను. దేవునియందు విశ్వాసముంచుట తెలియకపోతే సరిగాని ఇవన్నీ తెలిసి పై క్రియలు కలిగి విశ్వాసము లేకపోతే లాభములేదు.

అబ్రాహాము తన విశ్వాసము లోకానికి బైలుపర్చుటకుగాను కుమారుడు పుడతాడంటే ఎట్లు నమ్మెనో బలి ఇవ్వమంటేకూడ కత్తి ఎత్తెను. అబ్రాహాము ఒక సంగతి అడుగుట న్యాయం కుమారుని ఇస్తానని ఇచ్చావు. యుక్తవయస్సు వచ్చింది, వివాహము చేయాలిగదా? ఆకాశ నక్షత్రాలంత విస్తారమన్నానే అని అడుగవలసింది. అడిగి విశ్వాసమును బలహీనపర్చుకొనక ప్రశ్నవేయక, బూడిదలోనుండి కుమారుని తెచ్చి ఆకాశ నక్షత్రములంత చేస్తాడని నమ్మి ఇస్తాననుకొనెను. అటు దేవుడు చెప్పలేదు. గాని అబ్రాహాము నమ్మెను. విశ్వాసమును వృద్ధిచేసికొనును. అదే గొప్ప విశ్వాసము. మొదటిది విశ్వాసము రెండవది విశ్వాసపు క్రియ. క్రియా విశ్వాసములు 3వది విశ్వాసము యొక్క విశ్వాసము.

కుమారుని సంతానాన్ని నక్షత్రాలంత చేయుట అట్లుంచండి గాని అది రాకముందే విశ్వాసానికి విశ్వాసులు పుట్టి శరీర సంతానముకంటే విశ్వాస సంతానము గొప్పదైనది. అట్టి విస్వాసము ఇప్పుడును కలిగియున్న యెడల కుమారుడు కలిగిన తండ్రి అగుటకంటే విశ్వాసము కలిగి గొప్ప తండ్రియైనాడు. పౌలు విశ్వాసానికి, విశ్వాసముండాలని వ్రాసెను. శిష్యులును వృద్ధిచేయుమని ప్రార్థించిరి. పాఠములో విన్నట్లు మీయందరి విశ్వాసము, క్రియలు వృద్ధియైన యెడల మోక్షము, రాకడ భాగ్యము లభించును. ఈ కొద్దిమాటలు మీ ఆత్మకు దీవెన కార్యముకును, విశ్వాసమునకును, అభివృద్ధికరముగాను ఉండునుగాక! ఆమేన్.

# 26-10-55 బుధవారము ఉదయం

**వాక్యాలు:- 1యోహాను 3:8వ; ఎఫెసీ. 6:12.**

ప్రార్థన:- మహోన్నతుడవైన దేవా! నీవు సైతానుయొక్క కార్యములను లయపర్చుటకు ఏర్పాటైనావు. కాబట్టి స్తోత్రము. నీవుండి సింహాసనముమీద కూర్చున్నావు. భూమివైపు చూస్తున్నావు. జర్మనీ యుద్ధము జరిగేటప్పుడు ఒక ఇంగ్లీషు పటాలపు నాయకుడు పటాలములో లేనివాడు అదివరకనే యుద్ధములు చేసినవాడు కొండెక్కి దిగువను యుద్ధమేలాగు జరుగుచున్నదో సర్దాగా చూచుచున్నాడు. అలాగే యేసుప్రభువా! నీవు పరలోకములో నీవు సింహాసనముపై విజయ సింహాసనముపై కూర్చుండి చూస్తున్నావు. నా సంఘము పిశాచియొక్క సైన్యములతో ఎట్లు పోట్లాడుచున్నదో అని చూస్తున్నావు. సంఘమునకు అపజయము కలుగునని తోచునప్పుడు రెండు చేతులు జోడించి నీ తట్టు ముఖము యెత్తి సంఘము ప్రార్థించుచుండుము. అప్పుడు నీవు అద్భుతకరమైన సహాయము పంపుదువు.

ఏలాగంటే గొప్ప యుద్ధము జరిగేటప్పుడు యెరూషలేములో, ఊరిబైటనున్న ఒలీవా కొండమీద ఇంగ్లీషు పటాలము ఉండగా శత్రువులు ఆవరించి యున్నప్పుడు పటాలమును నడిపించు నాయకుడైన ఆలెన్ బీ అణే ఆయన ఏమి చేయవలెనో తోచక ఇంగ్లాండులో నున్న చక్రవర్తికి టెలిగ్రామునిచ్చెను. అప్పుడాయనేమి జవాబు చెప్పనంటే భయపడకుము, మోకాళ్లూనుము ప్రార్థించుము. అదైన తరువాత నీకేమి తోచునో అట్లు చేయుమనెను. నీకు విమానముమీద పటాలములను పంపిస్తాను అని చెప్పగా అనగా టెలిగ్రాము ఇవ్వగా ఆలెన్ బీ దొరగారు వెంటనే మోకాళ్లూని, తనతోపాటు సైన్యమంతయు మోకాళ్లూనియుండగా ఆయన సహాయము కొరకు ప్రార్థించెను. అలాగే ప్రభువు ఆ సాతానుయొక్క భూలోకములో కనబడుచున్నప్పుడు సంఘము నిన్ను ప్రార్థిస్తే, సంఘములో నీకును హాజరు ఆర్జీపెట్టుకుంటే (అందరు కలిసి, సంతకాలుచేసి) నీవు తప్పక వింటావు. సాహాయము చేస్తావు. ఉదా:- న్యాయాధిపతులు 5వ అధ్యాయములో ఉన్నట్లు ఇశ్రాయేలీయులకు సహాయము చేసేటందుకు, పరలోక సైన్యమును పంపినట్లు ఇప్పుడుకూడా పంపుదువు. ఆ పటాలము లోకస్తులు చూడలేరు. అయితే సంఘము చూడగలదు. ఇప్పుడు సంఘము ఆయుధపాణి సంఘముగా మారవలెను. లేనియెడల జయమురాదు. ప్రభువా మాకటువంటి శక్తి దయచేయుము. సైతాను క్రియలు లయము చేయుటకు నీవు ఏర్పాటైయున్నట్లు సంఘముకూడా ఏర్పాటైయున్నది.

సంఘముకూడా ఏర్పాటైయున్నదని సంఘమునకు తెలియజేయుము. 1) పిరికితనము చేత 2) పాపమువలన కలిగిన నీరసము చేత తలంపు చాటున సంఘము దాగియున్నది. అందుచేత సాతాను యొక్క ఆటలు సాగుచున్నవి గనుక ఓ ప్రభువా నీవు వచ్చి 1) సంఘమా మైదానములోనికిరా 2) నేను నీ దగ్గర ఉంటాను గదా? 3) భయమెందుకు 4) ఇదిగో ఆయుధములు 5) ఇదిగో బలము. 6) ఇదిగో ధైర్యము 7) ఇదిగో జయము 8) నీచేతిలో పెట్టుచున్నాను. (1) కర్రలమీద కర్రలు (2) బాణాలమీద బాణాలు (3) తుపాకుల మీద తుపాకులు (4) రాళ్లమీద రాళ్లు. (5) బాంబులమీద బాంబులు వదులునట్లు వధులుము. నీ ఆయుధము వదులుము అని సంఘమును ప్రేరేపించుము అని వేడుకొనుచున్నాము. మోకాళ్లమీదనున్న పాపులను సైతాను జయించలేదు. 1) ఈ సంఘమునకు ఈ సంగితి చెవిలో ఊదుము. 2) వాని ఆయుధాలు వేరు మన ఆయుధాలు వేరు. చాల వ్యత్యాసము. మన కత్తి అతనియొక్క వేయు కత్తులను పొడిచేసి విరుగగొట్టగల కత్తి.

యేసుప్రభువా! నీ అవతారము మా అవతారము ఎందుకంటే నీ అవతారము పరిశుద్ధ శరీరముగల అవతారము. యేసుప్రభువా నీ అవతారము పరిశుద్ధ శరీరావతారము. 1 అందుచేతనే నిన్ను సైతాను ఏమి చేయలేక పోయినాడు. 2. అందుచేతనే నీవు సమాధిలో నుండి లేచినావు. 3. అతడు నిన్ను జయిస్తే నీవు సమాధిలో నుండి లేవలేవు. పడిపోయిన సిపాయివలె నీవు మైదానములో పడి నశించిపోయి యుందువు. అయితే అది నీ విషయములో జరుగనేలేదు. కాబట్టి సంఘమునకు కూడా జరుగదు. నీ అవతారమే మా అవతారము. నీ అవతారము వంటిదే. మా అవతారము. నీవు పరిశుద్ధమైన ఆత్మను కలిగినవాడవు. గనుక 1) పాపము చేయలేదు 2) జంకలేదు. అట్లే సంఘమునకు కూడా నీవు ఆత్మనిస్తే 1. జంకలేదు 2. పాపముచేయదు. లోకసంబంధమైన యుద్ధాయుధములు దొరికితే ఇవి నేను 1) వాడను 2) మోయలేను అని దావీదువలె సంఘము పలుకును. పొడుగాటిరాజు జయించినాడా? పెద్ద సైన్యమా జయించినది? చిన్న రాయి జయించినది. చిన్న కుర్రవాడైన దావీదు జయించెను. సంఘము కుర్రవానికి సమానము. గనుక లోకస్తులను సంఘమనే కుర్రవాడు జయించును.

# 26-10-55 సాయంత్రం

**రోమా 16:20; ప్రకటన 2:1- చివరివరకు.**

పట్టీలోని 29లోని శూన్యమనగా నెరవేర్పు లేకపోవుట:- మనిషి ప్రార్థించినాడు. ఏదో కారణముచే దేవుడు వినలేదు. గనుక నరుడు చచ్చేపోవును. దేవునికి దూరముగా వెనుకకు పోయి.

ఉదా:- అనిబీసెంటు కుమార్తెకు జబ్బుచేగా ఆమె పట్టుదలతో ప్రార్థించెను. గాని కుమార్తె బ్రతుకలేదు. ఈమె ఒక పాదిరిగారి భార్య. అయినను ప్రార్థన వినలేదు. కుమార్తె చనిపోయెను గాన పూర్తిగా మతము విడిచెను. గాన పూర్తిగా మతము విడిచెను. ఆలాగే ప్రార్థన నెరవేరనప్పుడు దేవుని విడిచి దూరమగుదురు అనిబీసెంట్ పేరు తీసివేసికొని, సీతాదేవి అని పేరుపెట్టుకొనెను. ఈమె ఇంగ్లండు దేశస్తురాలు. ఆ దేశస్తులందరు నిందించగా అక్కడ ఉండలేక అక్కడనుండి వచ్చివేసి ఢిల్లీలో మకాముపెట్టెను. ఈమె మద్రాసులో అడియార్ అనే స్థలములో చనిపోగా మంచి గంధపు చెక్కలతో కాల్చివేసిరి.

ఈమె 1896 సం॥లో రాజమండ్రి వచ్చి మంచి ఉపన్యాసములిచ్చినది. నాన్‌కోపరేషన్ కాలములో ఇండియన్స్, ఇంగ్లీషువారమీద తిరుగుబాటుకు ఈమె కారకురాలు. మద్రాసులోని క్రైస్తవులు ఈమెను ఖండించుటకు కొన్ని పుస్తకాలు వ్రాసిరి. ప్రార్థన నెరనేరకపోతే దేవుని విడచిపెట్టుట గొప్ప పాపము. నెరవేరకపోవుట అనే హానికంటే దేవుని విడిచిపెట్టుట గొప్పహాని.

1. మంచిలో కీడు:- అనగా మేలు చేయుటకు వెళ్లితే అపకారము వచ్చిందనుట అదే ఇది.

2. అన్యాయము:- రాజమండ్రిలో మహమ్మదీయుడు జైలు సూపరిండెంటు అయిరి. ఆయన అన్నాడు నేనొక పాదిరిగారిని జైలులో వేస్తిని. విచారము పెట్టుకొని నేరము చేసినందుగాదు, అన్యాయముగా నన్నక్కడ ఉంచిరని విచారించుచు చివరకు చనిపోయెను. ఇట్టి అన్యావలకు స్వహత్యచేసికొంటున్నారు.

3. మతహింస:- చావు. షరా:- ప్రతిచావు క్రింద నరకము. అవిశ్వాసులకు. పైవాటన్నిటికి అనగా మోక్షమునకు సంబంధించిన గీతపై వాటన్నిటికి మోక్షము అని అనగా పైవాటన్నిటికి మోక్షము.

ఉదా:- ఒక వ్యాధిగ్రస్తుడు అవిశ్వాసమువలన నరకానికి, ఒక వ్యాధిగ్రస్తుడు విశ్వాసము వలన మోక్షానికి వెళ్లును. గనుక పైన మోక్షము క్రింద నరకము.

స్తుతిలో మినహా:- మరిన్నీ ఈ అవస్త వచ్చినప్పుడు వేము సహించుకొనుట ఇతరుల చూచి మాదిరి నేర్చుకొనుట ఇతరుల చూచి మాదిరి నేర్చుకొనుటకు రానిచ్చినావు. ఇందువలన నా సహింపును బట్టి నీకు మహిమ కలిగేటందుకు రానిచ్చినావు. నీకు మహిమ వచ్చుటనుబట్టి భూమిమీద మీ రాజ్యము వ్యాపించుటకు ఇదంతా మొదటి సంతతి. అనగా ఈ అంశములు మారి సాతానుయొక్క రెండవ సంతతియైయున్న అని స్తుతి చేయాలి. హవ్వ ఒక్క పాపమే చేసెను. ఇన్నివేల సంవత్సరములనుండి ఉన్న మనుష్యులందరు ఎన్ని పాపాలుచేసి ఉంటారు?

కొన్ని యేవనిన:- 10 ఆజ్ఞల విరోధ పాపములు 1. విగ్రహారాధన 2. దైవ దూషణ 3. పూజదినమును అతిక్రమించుట. 4. ఆజ్ఞ, పెద్దలను గౌరవింపకపోవుట 5. నరహత్య 6వ ఆజ్ఞ: కుటుంబ జీవితము చెడగొట్టుకొనుట 7వ ఆజ్ఞ: దొంగతనము 8. అబద్ధసాక్ష్యము (అల్లరి బాజావారికి, చెడుగు ప్రకటించే వారికి) రక్షణలేదు. 9,10 దేనికైనను ఆసించుట. 10. బైబిలులో ఉదహరింపబడిన పాపములు. 11. లోక చరిత్రలో ఉన్నా పాపములు. ప్రయాణములో ఒక ఆయన ఒకరితో భోషాణములో వెయ్యిరూపాయలున్నవి. మా చెల్లికి అప్పగించి వచ్చినానని చెప్పగా, ప్రక్కనుండి విన్న మూడవవాడు, సొమ్ముగల అతని చెల్లి దగ్గరకు వెళ్ళి, ఆ మాటలే చెప్పి మీ అన్న ఆ సొమ్ము తెమ్మన్నాడని మాయమాటలు చెప్పి ఎత్తుకొని పోయెను. అన్న తెమ్మన్నాడనుకొనెను అతని చెల్లి.

12. ఊహ పాపము:- ఒకరిమీద ఒకరికి కక్ష ఉన్నది. నేను మగవానినైతే చంపివేసియుందును గాని బెయిల్‌లోకి వెళ్ళవలసి వస్తుందని ఊరుకుంటున్నాను అనెను. ఇది ఊహే గాని పాపము.

13. మాట పాపము:- పోలీసు ఇన్‌స్పెక్టర్, పోలీసువారిని కోపము వచ్చి కాల్చివేస్తానన్నాడు. ఆ మాటకు పైవారు అతనిని డిస్‌మిస్ చేసిరి.

14. క్రియా పాపములు:-

15. ప్రయత్న పాపములు:- అనగా ఒకని జేబులోనున్న సొమ్ము తీయుటకు దొంగ చేయిపెట్టెను. సొమ్ముగలవాడు చూచినందున పారిపోయెను.

సాతానుయొక్క మొదటి సంతతి పాపములకు విరోధముగా చేయవలసిన ప్రార్థన:- 1) దేవా నన్ను పాపములో పడవేసేటంతటి ఉరవడిగల శోధన రానిచ్చినావు గనుక స్తోత్రము. పాపములో పడుటవేరు, పడనందువలన కలిగే ఫలితము వేరు. 2) నేనైతే పాపక్రియ చేయలేదు. గాని ఊహలో, మాటలో పాపము చేసినాను. అట్లు చేస్తుండగా నీవుచూచి ఊరుకున్నావు గనుక స్తోత్రము. 3) దేవా నేను ఎన్నటికి ఏ పాపములో పడను. నమ్ము నా మాట అని కొందరు సత్య ప్రమాణములు చేయుదురు. అది సాతాను ఆలకించుచుండును. ప్రయాణమైపోయింది. సైతాను వస్తాడు. వచ్చి అతనికి తెలియకుండనే పాపములో పడవేస్తాడు అప్పుడు ప్రార్థన, దేవా నేను పాపములో పడిపోతే పడవద్దు, పడవద్దు హాని అని అన్నావుగాదు. నీవు అంటే (పడేవుందునుగాదు) పడివుందును కాదు. అట్లు అనకుండా ఊరుకున్నందుకు నీకనేక వందనములు. సాతానుయొక్క మొదటి, రెండవ సంతానములను గూర్చి వాటిలో పడకుండ 1) ఆపుదల 2) కాపుదల దయచేయుము. దేవా నాకు (1) స్వతంత్ర్యము (2) బలము (3) జ్ఞానము (4) తప్పు ఒప్పులు చెప్పే మనస్సాక్షి ఇచ్చియున్నావు. అందుచేనే నీవు ఊరుకుంటున్నావు. గనుక నీవు న్యాయస్థుడవు గనుక స్తోత్రము.

4. తీరా పడిపోయిన తరువాత క్షమాపణ కోరితే ఇస్తావు గనుక స్తోత్రము. ఉదా:- మన్యమునకు వర్తకార్థమై తండ్రి తన కుమారుని పంపుచూ అవసరమైన చెప్పులు, గొడుగు, కర్ర, కత్తి, తుపాకి మొదలైనవన్నీ ఇచ్చి వాటిని ఆయా ఏ సమయములలో వాడుకొమ్మని చెప్పెను. అట్లే దేవుడు స్వతంత్ర్యత, శరీరబలము, జ్ఞానబలము, మనస్సాక్షికి ఇచ్చినాడు. మరియు పాపము చేస్తే హాని అనియు మనస్సాక్షి చేత చెప్పించుచున్నాడు. అందుచేత నరుడు పాపములో పడుచున్నను ఊరుకొనుచున్నాడు. ఐతే పడేటప్పుడు బలవంతముగా దేవుడు రెక్కపట్టుకొని లాగితే పడడు గాని, అంతరంగములో పడిపోయే ఉంటాడు. దానినిబట్టియైనా హాని రాకమానదు. అందుచేత దేవుడు ఊరుకున్నాడు.

**ప్రకటన 19:2వ:-** ఆయన తీర్పులు న్యాయములును, సత్యములునుయై యున్నవి. ప్రకటన 16:7లో ఉన్నవి. ఒక మనిషి తెలిసియే పాపములో పడ్డాడు. ఎందుకు పాపములో పడ్డావని దేవుడొచ్చి అడుగగా ఎందుకు పడనిచ్చావు అని అడిగెను. తీరా పడిందాక ఉండి తీర్పులో ఎందుకు అడుగుతున్నావు? పడేటప్పుడు అడుగకపోయావా? అని నేరస్థాపన చేసెను.

లూథరు గిరిలో 10 ఆజ్ఞలు వివరించి అయ్యగారు చెప్పుచుండగా ఇప్పుడు చెప్పుచున్నారేమి? గ్రామాలలో మేము పనిచేసి పాపము చేసిన తరువాతనా? ముందే చెప్పలేకపోయారా? ఇప్పుడు చెప్పుచున్నారని అడిగిరి. అట్లే దేవుని మీద నేరము మోపుటకు దేవుడు లోకువగా దొరికినాడు.

ఆదాము, హవ్వలను, ఆదామా ఎందుకు తిన్నావనగా నాకు జతగా ఇవ్వకపోయినా జరిగుండును. జతగా ఇచ్చిన ఆమెవల్ల ఇది వచ్చిందని దేవుని మీద ఆదాము నేరము మోపెను.

**16. మొండి పాపము:-** ఇంతమంది పాపము చేస్తే ఊరుకున్నా దేవుడు నేను చేస్తే ఎందుకు ఊరుకోడని చేయుట మొండిపాపము.

**17. కృపను లోకువ కట్టే పాపము:-** అనగా నేనెన్ని పాపాలు చేసినా మహాప్రభో అని అంటే, క్షమించు అని అంటే క్షమించునని బైబిలులో ఉన్నది గనుక నేనెన్ని చేసినా క్షమించునని ఆయన కృపను లోకువ కట్టి చేయుపాపము.

యం.డి. అయ్యగారు ఉపాధ్యాయుడుగా ఉన్నప్పుడు ఒకరికి దేవుని కృపను గూర్చి ఎక్కువగా చెప్పిరి. ఆయన కృపను లోకువగట్టుకొని అన్ని పాపాలు చేసి నేను జయించలేను. ఆయన కృపగలవాడు క్షమించునని పూర్తిగా పాపములు చేసి పూర్తిగా చెడిపోయెను. 1) సైతాను పాటము 2) సైతాను యొక్క మొదటి సంతతి పాటము 3) సైతాను యొక్క రెండవ సంతతి పాటము. ఈ మూడింటికి రెండే చెప్పిరి.

1వ పాఠము:- ఇప్పుడు పాపాత్ములయొక్క తండ్రి

పాఠము:- అనగా సైతాను గురించి పాఠము లక్ష ప్రశ్నలున్నవి.

1. ప్రశ్న:- దేవుని యొక్క లక్షణములుగల పరిశుద్ధ దూతలలో ఒకరికి ఎక్కడినుండి వచ్చి దుర్బుద్ధి ప్రవేశించినది. అదివరకు పరిశుద్ధత తప్ప ఆ పరిశు ద్ధత లేనేలేదు గదా అని అనేకులు ప్రశ్నించుచున్నారు. దానికి కొందరు భక్తులు ఒక జవాబు చెప్పుచున్నారు. ఒక యజమానుని ఇల్లు కాలిపోవుచున్నది. అతడు ఇంటికి వెళ్లి ఎవరు నిప్పు పెట్టినారని అడుగుచు తిరిగి ఇంటికి వచ్చెను. అప్పటి ఇల్లు ఏమైపోతుంది. బూడిదైపోతుంది. గనుక సైతానులో పాపము ప్రవేశించినది. ఆ పాపము మనుష్యులలో ప్రవేశించెను. ఆ పాపమును తీసికొవేసికొనే పద్ధతి ఆలోచించవలెను. గాని ఎవడు పెట్టెను అనేది ఈ పాపికెందుకు? అనవసరము. ఆ ప్రశ్నకు ఎవరు జవాబు చెప్పరు. ఆ ప్రశ్నకు జవాబు లేదు. లేని దానిని పట్టుకొని వ్రేలాడితే ఏమిలాభము?

2. దేవదూతకు దేవుడు అన్ని గుణాలతో పాటు స్వతంత్ర యిచ్చెను. ఎందుకంటే దైవ లక్షణములు తనలోనున్నవి. కాపాడుకొనుటకు, వాడుకొనుటకు ఆనందించుటకు ఇచ్చినాడు. ఆ స్వతంత్రత దూత వాడుకొనలేదు.

ఉదా:- ఒక బల్లమీద ఒక బీదవానికి, ఒక ధనవంతుడు రొట్టె, పండ్లు అన్నము, కూర, పది రూపాయలు పెట్టి కుర్చీమీద కూర్చుండబెట్టి ఇవన్నీ నీకే అని చెప్పి యజమానుడు లోపలికి వెళ్లెను. ఈ బీదవాడు అన్నీ తిన్నాడు. సొమ్ము వంక చూచినాడు. అది జేబులో వేసికొని వెళ్లితే బాగుండును గాని వదలిపెట్టి వెళ్లిపోయెను. గ్రామాలు తిరిగెను. నీవు బాగా ఉన్నావు. నీకేమిటి? బిక్షము అని తోలివేసిరి. అప్పుడే రూపాయిలుంటే కొనుక్కొని తిని ఉండును లేవు గనుక ఆకలితో బాధపడవలసి వచ్చెను. ఆలాగే దేవదూత అన్ని లక్షణములు వాడుకొని స్వతంత్రత అనే లక్షణమును వాడుకొననందున వాయుమండల లోకమునకు వచ్చివేయవలసి వచ్చినది. ఎంత చెప్పినా ఈ ప్రశ్నకు జవాబు నచ్చదు. దేవుడు ఇచ్చిన శక్తిని లక్షణాలను సైతాను వాడుకొనక పాపములో పడిపోయెను. ఇప్పుడు మనిషిలో కూడ పాపములో పడిపోయెను. ఇప్పుడు మనిషిలోకూడ దైవలక్షణములున్నవి. అందులో ఒకటి శక్తి. అది వాడుకుంటే మనిషి పాపములో పడదు.

**3. దుర్బుద్ధి పుట్టినందువలన:-** మోక్షములో ఉండలేదు. అందుచేత దేవుడు వాయుమండలమునకు పంపివేసెను. ఫ్రాన్సు దేశములో ఒక గొప్ప పండితుడు నాస్తికుడైనాడు. హేడెస్సుకు వెళ్లినాడు. అతని భార్యాపిల్లలు మోక్షములో ఉన్నారు. ప్రార్థించారు. ఇతడును ప్రార్థించెను. ఏమని నేను పాపముచేస్తే మాత్రము దేవుడు నన్ను మోక్షానికి చేర్చుకోకూడదా అని దేవునితో వాదించెను. అప్పుడు దేవుడు అతనిని తీసికొని వెళ్లి మోక్షములో పెట్టెను. అక్కడతడు కొన్ని నిమిషములుండి, నేనిక్కడుండలేను అన్నాడు. మహిమ చూడలేకపోయెను. మతాబీలు వెలిగేటప్పుడు ఎవరైనా దాని తట్టు తేరిచూడగలరా? అప్పుడతడు మరలా పాతాళ లోకమునకు పంపివేయబడెను. భార్యా పిల్లలు గొల్లుమన్నారు. అప్పుడు ప్రభువు వచ్చి వారిని రెక్క పట్టుకొని ఎక్కువ మహిమలోనికి తీసికొనివెళ్లి కూర్చుండబెట్టెను. అప్పుడు వారు పండితుని పూర్తిగా మరచిపోయిరి. అందుచేత వారికి దుఃఖములేదు. మనిషికి ఇష్టము లేకోపేత ప్రభువు అతనిని మోక్షములో చేర్చుకొన్నను ప్రయోజనము లేదు. ఎన్నో సం॥ములైనది. పిశాచి వచ్చివేసి గాని నేటివరకు మారుమనస్సు పొందలేదు.

## యోహాను 8:44.

1. నరహంతకుడు 2. సత్యమందు నిలచినవాడు కాదు 3. అబద్ధానికి జనకుడు. 4. అబద్ధికుడు.

ఇది చాలా భయంకరమైన స్టేట్‌మెంటు. ఇది ప్రభువు యూదులకు వినిపించిన వాగ్మూలము. గనుక అతడు రక్షించబడుటకు ఏమి సందులేదు. రేపు నరకములోనికి వెళ్ళేవారియొక్క గతికూడా ఈలాగే ఉండును. బోధకులు వెళ్లి మీరు నరకములోనుండి వచ్చివేయండని అంటేరారు. ఎందుకంటే సాతానుయొక్క గుణమే వారికి వచ్చింది. ఎప్పుడైనా మీకు ఏ చెడ్డ తలంపైనా పుడితే అది దయ్యము అని అనవలెను. నీకు ఏ చెడ్డపనైనా కనబడితే ఇది దయ్యము పని అనవలెను. ఒక మనిషి కాలువలో పడ్డాడు. ఈతగాడు ఒడ్డున నిలువబడి అతన రెక్క పట్టుకొని బైటకు లాగబోతే నేనెందుకు పడ్డానో నాకు ఈత బాగావచ్చును గాని దురదృష్టమని ప్రసంగము చేయబోయెను. అప్పుడు ఈతగాడు ఈ మాటలెందుకు నేను లేవనెత్తడానికి వచ్చానుగదా? నాచేయి పట్టుకో అన్నాడు. నాకు ముందు ఇది చెప్పండి తరువాత చెయ్యిపట్టుకుంటాననెను. అనేకమంది ఇప్పుడీస్థితిలో ఉన్నారు. క్రీస్తు వచ్చి రక్షించుటకు చేయి చాపుచుంటే అందుకొనక కుశల ప్రశ్నలడుగుచున్నారు. పేతురు ఆలాగు చేయలేదు. మునిగిపోవుచు రక్షించమన్నాడు. అప్పుడు ప్రభువు పైకి లేవనెత్తి రక్షించినాడు. అందరు పేతురు పద్ధతి అవలంబిస్తే ఎవరు నరకమునకు వెళ్ళవలసిన అవసరములేదు.

ప్రార్థన:- సైతానుకుగాని, అతని సైన్యమునకు గాని లొంగకుండా ఉండేటట్లు మమ్మును కాపాడుమని ఇప్పుడీప్రార్థన చేయండి. వెన్న వచ్చేవరకు గొల్లలు చిలుకుదురు. ఆలగే సంతోషము వచ్చేవరకు చిలకరించినట్లు ప్రార్థించండి. మనుష్యులను శోదించుటకు నీవు సైతానుకు సెలవిచ్చినావు గనుక నీకు స్తోత్రములు. ఆమేన్.

# 25-10-1955

**వాక్యము : హెబ్రీ. 11:1-7.**

దైవభక్తులైనవారు ప్రార్థనచేయుదురు గాని ప్రార్థనను అంతరంగములో కలిగియుందురు. ఒక అధికారియొద్దకు ఒకరు మాట్లాడేటందుకు మనవిచేయ వెళ్ళినప్పుడు వారి మనస్సులో మనవి ఉంటుందా? లేక ముందే మాట్లాడుదురా? మనవి ముందు మనస్సులో ఉండును. తరువాత మాట్లాడుదురు. మనవి విన్న తరువాత మాట్లాడుదురు. నీ మనస్సులో ఉండుట మొదటిది. మట్లాడుట తరువాత. మీరందరు పాతవారే, నేను పాతవాడనే గాని ఇప్పుడు వేసిన ప్రశ్న పాతదా? క్రొత్తదా? క్రొత్తదే. నేను అన్నము తినేటప్పుడు ఒకప్పుడు ప్రార్థన చేయడము, ఒకప్పుడు సగము తిన్నాక జ్ఞాపకము వచ్చి చేస్తాను. చేసినట్టా? చేయనట్టా?

జవాబు:- ఆశ మనస్సులో ఉన్నది గాని మరచిపోయినారు. గనుక మరచిపోయినను ప్రార్థన ఉన్నది. గాని చేసినప్పుడే చేసినట్టు. కాబట్టి మీరెప్పుడైనా ఒకప్పుడు ప్రార్థన లోపలున్నా చేయబోయినప్పుడు రాదు. గనుక దేవుడు లోపలున్నాదే వింటారా? చేస్తేనే వింటారా? గనుక విన్నట్టే.

**మనస్సులో:-** 1) ఆశ 2) మనవి. ఈ రెండును ఉన్నవి గాని చేయుటనేది లేదు. ఆలాగైనా ప్రభువు నెరవేర్చునా? నెరవేర్చడా?

1. ఒక ఆయన యొక్క మనస్సు నిండా ప్రార్థన ఉన్నది. గాని చేయుటకు రాదు. మొదటిది ఉన్నదిగాని చేయుటలేదు.

2. ప్రార్థన ఉన్నది గాని చేయబోతేరాదు. దేవుడు మనిషియొక్క ఈ రెండు రకాల ప్రార్థనలు అంగీకరించునా? బైబిలులో ఒక వాక్యమున్నది. నీవనుకున్నది నీ నోటికి రాకముందే నేనెరుగుదును. ముందే దేవునికి తెలియును గాన మొదటి రక ప్రార్థన, రెండవ రక ప్రార్థన దేవుడంగీకరించును. దా.కీర్త 37:4,5 ఆయన నీ హృదయ వాంఛను నెరవేర్చును. ఈ వర్తమానము ఎవరికంటే ఎవరి ప్రార్థన నెరవేరదో వారికి ఈ వర్తమానము. అదివరకు మీరు చేసిన ప్రార్థనలన్నీ నెరవేరినవా? నెరవేరినా, నెరవేరనిది ఒకటైనా ఉండును. అట్టివారికే ఈ వర్తమానములు ప్రభువు చెప్పినాడు. ప్రార్థన కలిగియుండుడి అనిగాదు ప్రార్థన చేయండనెను. ఏలాగు ప్రార్థన వచ్చునో ఆలాగే చేయుడి. తీరా చేసిన తృప్తితీరదు. ఎందుకనగా హృదయములో విచారమెక్కువుగానున్నందున.

ప్రార్థన వస్తుంది. గాని బాగారాదు. అట్టిప్రార్థన ఆయన ఆలకించునా? ఎందుకు ఆలకించును? రోమా 8: పరిశుద్ధాత్మ మనకు ప్రార్థన అందించును. అదే మన ఆధారము. ఆత్మ అందించకపోతే వట్టి జ్ఞానమే. అందించకపోతే గణగణలాడు తాళమైయుండును. అది జ్ఞానము చేయుటేగాని, ఆత్మచేయుట గాదు. గనుక దైవాత్మ 1) జ్ఞానానికి 2) ఆత్మకు సహాయము చేయుచున్నది. అప్పుడు ధారవచ్చును. రుచిగా ఉండును. నెరవేరును. అంతవరకు ప్రార్థనుంటుంది గాని నెరవేరదు. ఆత్మ అందించకపోతే నెరవేరదు.

ఈ వరండా మీదకు రాకముందు ఈ అంశముకాదు గాని అవసరమున్నది గాని ఇక్కడకు వచ్చిన పిదప ఆత్మ అందించినారు. 1) లోపల ఉంటే ఆలస్యంగా నెరవేరును. 2) ఆ ప్రార్థన ఆత్మ అందించి బైటికి వస్తే త్వరగా నెరవేరుతుంది.

దృష్టాంతము:- కలెక్టర్‌గారికి ఒకరు ఆర్జీ పెట్టుకొంటే వెంటనే జవాబు ఇవ్వక బల్లపైపెట్టి ఎప్పుడో ఒకప్పుడు దానికి ఎండార్స్‌మెంటు పంపును. గాని గోజులాడు స్త్రీవలె మాటిమాటికి వెళ్ళి గోజులాడిన వెంటనే నెరవేరుతుంది. లూకా 18వ అధ్యాయము. ఆ గోజులాడిన స్త్రీవలె మనము గోజులాడాలని మన కొరకు వ్రాయించెను. త్వరగా నెరవేరాలనుకొనువారు గోజులాట ప్రార్థన చేస్తే నెరవేరును. ఆలాగు గోజులాడి ప్రార్థించిన 6 నెలలకు నెరవేరవలసింది. ఇప్పుడు నెరవేరును. అట్లే భక్తులైనవారు ప్రార్థన మొదట చేయరు. ప్రార్థన గదిలోకి వెళ్లగానే వెంటనే ప్రార్థన చేయరు. కలెక్టర్‌గారి దగ్గరకు ఆర్జీ తీసికొని వెళ్లిన వాడు ఆర్జీ ఇచ్చునా? సంగతి చెప్పునా? ముందే దండము పెట్టును. ఆలాగే ముందే ప్రభువుకు స్తోత్రములుచేసినా మనస్సులోని ప్రార్థనలన్నీ నెరవేరును.

నెహెమ్యా 9:5. ఇక్కడ ముందే స్తుతించండని ఉన్నది గాన భక్తులందరు ప్రార్థనలోనికి వెళ్ళి ముందే స్తుతించుదురు. ఈ చెప్పిందంతా ప్రవేశము. ప్రసంగములోనికి మిమ్మును దింపకముందు ఈ మాటలు ప్రవేశమాటలు. యేసునామ స్మరణ అనగా స్తుతి, ఇంకా ఎక్కువ ధ్యానము.

ఒక్కరూ రావడమే కష్టం. లక్షరూపాయలు ఏలాగు వచ్చును. దేవుడు నీ ప్రార్థన ఎందుకు వినలేదంటే, ప్రార్థన చేయకపోవడమే. ఒక భక్తురాలు ప్రార్థన చేయకపోవడమేమిటి? ఉపవాస ప్రార్థన చేసినాననెను. స్తుతి ఆఖరున చేస్తాననెను. అయ్యగారన్నారు. మొదటే స్తుతి చేయమనిరి. ఈ మాట ఎవరికి సంతోషమో?

నెహెమ్యాకు సంతోషము. పరలోక సంగతులు చెప్పుమంటే పరలోక వాస్తవ్యుల రాకుందురా? మనము ఆ సంగతులు చేయుట మనకు క్రొత్త అయితే వారికి సంగతి క్రొత్తకాదు. గాని మనము చేయుట వారికి క్రొత్త. ఎందుకనిన ఇన్నాళ్లనుండి లేనిది ఇప్పుడు చేయుచున్నారు అని. గనుకనే నెహెమ్యా చెప్పినట్లు అందరును దేవుని స్తుతించండి.

**1. దేవునియొక్క లక్షణములున్న:-** 1) ప్రేమ 2) జ్ఞానము 3) జీవము 4) పరిశుద్ధత 5) న్యాయము 6) స్వతంత్రత 7) సర్వవ్యాపకత్వము 8) అనాది 9) దేవుడు తనకు తాను ప్రత్యక్షపరచుకొనుట అనేది లేకపోతే ఆకాశము, భూమి ఏమియు చేయడు. గనుక లక్షణములన్నిటిలో తనను తన పనిని ప్రత్యక్షపరచు కొనుటయే.

**2వ గది:-** ఆయన సృష్టి అంతా తలంచి స్తుతించుట మంచిదే. ఒక్కొక్కటి ఎత్తి స్తుతించుట మంచిది.

1) చెట్లనుగూర్చి స్తుతించినారా?

2. ఇసుక రేణువులు దేవుడు మనకొరకు చేసినాడు గాన స్తుతించవద్దా?

3) ఇండ్లు కట్టుకొనువారు ఇసుక ఉపయోగింతురు.

4) పాత్రలు తోమువారు ఇసుక వాడుదురు.

5) కాళ్ళకు బంద అంటుకొనకుండ నీళ్ళ రేవులలో ఇసుక పోయుదురు.

6) లంకలలోని ఇసుక డబ్బు ఖర్చులేకుండా గవర్నమెంటువారు ఇస్తున్నారు

7) కాలుకాలిన యెడల చీము పట్టకుండ త్వరగా మానుటకు ఇసుక వాడుదురు. టసుకతో కట్టుకట్టి నీళ్ళు పోయుదురు. ఇన్ని ఉపయోగములుగల ఇసుక నిమిత్తము స్తుతించాలి.

8) అబ్రాహామా నీ సంతానము ఇసుక రేణువులంత విస్తారము చేస్తానన్నాడు.

9) ఆకాశ నక్షత్రమువలె విస్తారము చేస్తానన్నాడు. అప్పుడు కాలిక్రింద ఉన్న ఇసుకను ఆకాశములో ఉన్న నక్షత్రములతో సమానము చేసెను. ఇసుకకు అంత గొప్పముండగా దాని నెత్తి ఎందుకు స్తుతించరాదు.

10) ఇసుకకు మెరుపున్నది. ఆ కళ మట్టికి లేదు. ఆ కళ సూర్యునిలోనిది. అట్టి కళగల ఇసుకనెత్తి స్తుతించాలి.

11) ఒకచోట ఇసుకున్న. దేవుడు పెట్టెను. వెయ్యి సం॥ల తర్వాత వెళ్ళి చూస్తే గొప్పరాయి అయినది. పగులగొట్టి చూస్తే ఇసుకే. ఇట్టి ఇసుక నెత్తి స్తుతించవద్దా? రోజుకు ఒకదాని నెత్తి స్తుతించవలెను. దేవుడు మనలను మెచ్చుకొనును. నేను ఇచ్చిది చిన్నదైనా నా బిడ్డలు నన్ను స్తుతించుచున్నాడని తండ్రీ సంతోషించును.

**3. నరుల సృష్టి:-** కుర్చీ, బల్ల, విమానము, మోటారు, సూది మొ॥నవి దేవునివలె నరులును సృష్టికర్తలే అయినారు. మందులు, బిందెలు, ఇండ్లు ఇట్టివి కల్పించే జ్ఞానము నరులకిచ్చినందుకు స్తోత్రములు అని స్తుతించవలెను.

**4. సైతాను సృష్టి:-** అతడు తెచ్చిపెట్టిన పాపములవలన ఎడబాటు నరునికి నలుగుడు వచ్చెను. దానిని తిని వేయుటకు దేవుడు చేసిన పని దేవుడు నరుడుగా రావడమే. ఆయన వచ్చి పాపాన్ని పరిహరించి పరిశుద్ధత ఇచ్చెను. గనుక అది క్రీస్తు చేసిన సృష్టి. నెహెమ్యా స్తుతిలో ఈ 5దు ఉన్నవి. ఇప్పుడే స్తుతించండి. ఎందుకనగా ఇదివరకు చేయలేదు గనుక.

**స్తుతి ప్రార్థన:-** 1) ఓ దేవా! నీవు నిన్ను మాకు బైలుపర్చుకున్నావు గనుక స్తోత్రములు. 2) నీవు బైలుపర్చుకున్నావు గనుక స్తోత్రములు. 3) నీ లక్షణములు మాకు ఇచ్చినావు గనుక స్తోత్రములు. 4) నీ లక్షణములను గురించి నీ వాక్యములో అక్కడక్కడ వ్రాయించినావు గనుక నీకు స్తోత్రములు. 5) నీ లక్షణాలను గురించి నీ బోధకులద్వారా వివరించినావు గనుక స్తోత్రములు. 6) నీ లక్షణములు మేము వాడుకొనేటందుకు మాకు స్వతంత్రత ఇచ్చినావు గనుక నీకు స్తోత్రములు. 7) నీవు అన్ని ఇచ్చి అది ఇవ్వకపోతే అన్ని ఇచ్చిన ప్రయోజనము ఉండదు. ఐతే వాడుకొనే స్వతంత్రత ఇచ్చినావు గనుక స్తోత్రములు.

**2వ స్తుతి:-** ఓ దేవా! మేము క్రింద ఉన్న నీళ్లలో ఉన్న ఇసుక రేణువులు మొదలుకొని ఎత్తైన కొండల వరకు ఇంకా ఎత్తైన మేఘముల వరకు ఇంకా ఎత్తైన నక్షత్రాల వరకు మా నిమిత్తమై కలుగజేసిన నీకు స్తోత్రములు.

**3వ స్తుతి:-** విడచిపెట్టుదాము.

**4వ స్తుతి:-** ఓ దేవా! నీవు సమస్తమును కలుగజేసిన రీతిగా నరుడుకూడా కొన్నింటిని కలుగజేసెను. శక్తిమంతునిగా మార్చినావు కాబట్టి నీకు వందనాలు.

చిన్న సూది మొదలుకొని ఆకాశమందు ఎగిరే విమానము వరకున్నా వాటిని నరుడు కలుగజేసేటందుకు 1) జ్ఞానము 2) శక్తి కాలక్రమేణ సమయము, అక్కర దయేచసినావు గనుక స్తోత్రము.

**5వ స్తుతి:-** యేసుక్రీస్తు ప్రభువా సైతానుయొక్క సృష్టిని లయపర్చుటకు వచ్చినావు స్తోత్రము. ఆరంభించినావు. వెయ్యేండ్ల చివరిలో ముగిస్తావు కాబట్టి నీకు వందనములు. ఆది. 3వ అధ్యా॥లో ఆరంభించి ప్రకటన చివరి ముగింపనైయున్న నీ గొప్ప నూతన సృష్టి నిమిత్తము నీకు అనేక వందనాలు. అది మాత్రమే కాకుండా, విశ్వాసులను శుద్ధిచేసి పరలోకమునకు చేర్చుకొందువు. కాబట్టి నీకు స్తోత్రములు. క్రీస్తు యేసునందు మనము నూతనసృష్టి అయనామని పౌలుచేత వ్రాయించినావు కాబట్టి మా విషయములో జరుగవలసిన నూతన సృష్టి కొరకు కనిపెట్టుచున్నాము. అట్లు కనిపెట్టుటకు నీవాక్యము వ్రాయించినావు స్తోత్రము.

ప్రతి సాయంత్రము 5గం॥లకు పిచ్చుకలకు స్తోత్ర సమాజము జరుగుచున్నది. ఒక గంట చేసి, చేసి ఆగిపోవును. ఉదయం 5 గం॥లకు టైము ప్రకారము వస్తున్నవి. యెషయా 43:20 అడవి జంతువులు, కుక్కలు, నిప్పు కోళు ళ్ళ నన్ను ఘనపరచును. అరేబియా దేశముయొక్క ఇసుక ఎడారిలో గవర్నమెంటువారు నీరులేని చేటో కాలువ త్రవ్వించుచున్నారు. నీరు ప్రవహించుచున్నది. వాక్యములోని జంతువులు త్రాగుచున్నవి. క్రీస్తుకు పూర్వము 8 వందల సం॥ల క్రితము వ్రాసిరి. ఆయన వచ్చి 20 వందల ఏండ్లయినది. గనుక 28 వందల ఏండ్లయినది. టప్పుడే ప్రవచనము నెరవేరినది. గనుక నీళ్ళు దొరకక అటు ఇటు తిరుగులాడిన కుక్కలు, నిప్పుకోళ్ళు త్రాగి దేవుని స్తుతించుచున్నవి. వాటికి సమయము లేదు. ఉదయము, సాయంత్రము స్తుతించుచున్నవి. వాటిని స్తుతిచేయుదుము రండని ఎవరు అనుచున్నారు? లోపలనుండే తల్పు గనుక మనుష్యులమైన మనమెంతగా స్తుతించవలెనో ఆలోచించండి.

ఓ ప్రభువా! జీవరాసులులున్నూ, మృగములున్నూ, నిన్నింతగా స్తుతించుచుంటే నరులమైన మేము నిన్ను ఎంతగా స్తుతించాలి? గనుక నిన్ను స్తుతించే శక్తి దయచేయుము. ఆమేన్.

ప్రార్థన:- ఐదు విషయములు జ్ఞాపకము చేసిన ప్రభువా నీకు మా వందనాలు. జీవితకాలమంతయు ఈ స్తుతులు చేసే భక్తి దయచేయుము ఆమేన్.

# దేవుని మందిరము (అరికిరేవుల ప్రార్ధన కూట ప్రతిష్ఠకు)

1. ఇద్దరు ముగ్గురు ఎక్కడుంటే అక్కడే ఉందునని ప్రభువు చెప్పినారు. చెప్పవలెనంటే న్యాయము చొప్పున ఇట్టియే స్థలమైన దేవుని మందిరమే. అయితే ప్రత్యేకముగా సంఘమంతయు కూడుకొనుటకు ఒక మందిరమును కట్టవలెనని దేవుడు సొలోమోనుకు చెప్పెను.

2. సొలోమోను కట్టినటువంటి గుడివంటి గుడి నేటికాలమందు లోకములో ఉన్న 74 కోట్లు క్రైస్తవులు చందావేసికొని భూలోకముయొక్క పేరుమీద, భూలోకములో ఎక్కడో ఒకచోట కట్టగలరు. కాని ఎవ్వరికి తోచలేదు. గొప్ప గొప్ప గుడులు అమెరికాలో, ఐరోపాలో ఉన్నవి. అవి అక్కడ వారికే. కాని అన్ని భాషల వారికి ఇండియాలో ఎవరైన అట్టి గుడి కట్టగలరా? సొలోమోను గుడిలో భాగాలు:- 1) పరిశుద్ధ స్థలము 2) అతి పరిశుద్ధ స్థలము అని ఏర్పాటులు ఉన్నవి. కాని ఇతరులు కూర్చుండుటకు కూడా ఏర్పాటులున్నవి. కాని, ఆ ఏర్పాటు మనకు అనగా ఏర్పాటులున్నవి. కాని, ఆ ఏర్పాటు మనకు అనగా క్రైస్తవ సంఘమునకు లోపలికి వచ్చివేసినది. గనుక అందరు రావచ్చును.

మన దేశములో హిందూమత గుడులు కొన్ని కేవలము బంగారముతో పొదిగారు. అంత మనకు అవసరము లేదుగాని, సామాన్యమైన రాళ్లతోనే మహా విశాలమైన గుడి ఒకటి కట్టుటకు ఇండియాయొక్క సముద్రతీరముగాని, అరికిరేవుల వంటి నదీతీరము గాని పనికి వచ్చును. నేను సలహా ఇవ్వడమే గాని ఎవ్వరు కట్టరు. కట్టితే ఇదే సమయము రాకడ బోధలు ప్రసిద్ధికెక్కినవి చేయుటకు.

కొర్నేలీ నీ ప్రార్ధన వినబడినదని పూర్వము దేవుని దూత తెలియపర్చెను. అట్లే ఎవరైన ఇప్పుడు చేస్తే నెరవేరదు? మన కాలములో ప్రయాణములు చాలా సుళువు. ఎందుకంటే ట్రైన్లు, కారులు, బస్సులు, విమానములు మొదలైనవి విరివిగా నున్నవి. అవి మాత్రమేకాక రేడియోలు, బ్రాడ్‌క్యాస్టులు ఉన్నవి. గనుక ఇక్కడ చేసే అన్ని ప్రసంగాలు అన్ని భాషలలో వినబడేటట్టు క్రొత్త మిషన్లు కనిపెట్టారు.

మీరు మళ్లీ సంపాదించుకొనవచ్చు గనుక మీవద్దనున్న సొమ్ము అడుగుబొడుగు ఊడ్చి ఇండియాకు పంపండి అని కొర్నేలియస్ వంటి ఒకరు లేచి ప్రయత్నము చేస్తే ఎందుకు నెరవేరదు. ఈయన పాకవేయుటకు తిరిగి 135 రూ.లు సంపాదించాడా? లేదా? అలాగే అందరు పోగుచేస్తే 135 కోట్లు పోగుకావా? మన ఇండియాలోనే పోగవును. ఎందుకంటే మనము 9 లక్షల క్రైస్తవులమున్నాము.

ఇదివరకు జరిగినటువంటి యుద్ధాలలో ఎన్ని కోట్ల రూపాయలు దినమునకు పోగైనదో తెలుసునా? ఒకరిని అడిగితే 23 కోట్లు (రోజునకు) చొప్పున 4 సం॥లు పోగుచేసినారు. అది మనుష్యులను చంపుటకు గాని ఇది మనుష్యులను రక్షించుటకే. మనిషిలో ఉన్న పాపేచ్ఛలను చంపుటకే.

**2. రెండవ సంగతి:-** దేవుని ఆరాధించుటకు ఏర్పడిన దేవాలయము మరియొక పనికి ఉపయోగిస్తే వర్తక వ్యాపారములు చేసిన వర్తకులను చుబుకుతో కొట్టిన క్రీస్తుప్రభువు వచ్చి కొడితే? న్యాయము కాదా? బాటసారులు వస్తే గుడిలోనే పడుకోబెడుతున్నాము. ఇంటివద్ద చుట్టాలుంటే నీవే గుడిలో పడుకుంటావు. పంచాయితీ కేసులు గుడిలో చేయునప్పుడు ఎన్ని చెడ్డమాటలు ఆడుకుంటారు. బోధకులు గుడిలో ప్రసంగములు చేయునప్పుడు సంఘములో ఎవరిమీదనైనా కక్ష ఉంటే పులిపీఠము మీదనే తీర్చుకుంటారు. వివాదములుగల ఇతర మీటింగులుకూడ అక్కడే పెట్టడము ఏమి బాగాలేదు. గుంటూరులో డాక్టరు జాన్‌గారు ఇటువంటి మీటింగుల కొరకు గుడిప్రక్కనే పెద్దహాలు కట్టించినారు.

3. అరికి రేవులలో ఈ చిన్నపాకలో ప్రతిదినము ఎవరో ఒకరు ప్రార్థన చేయుటకు కుటుంబాల వారిగా ఆరురోజులు ప్రార్థన ఎవరిమట్టుకు వారే చేయాలి. ఈ పద్ధతి రోమన్ కతోలిక్కులకున్నది. ఉపవాస ప్రార్థనలుకూడ చేసికొనవచ్చును. క్రీస్తుదాసుగారి గుడిలో ప్రతిరోజు ప్రార్థన ఉన్నది. 1. గొల్లలు మామిడేడ 2. మధులమీనాక్షి 3. నైజములో సిక్కు మతస్థుల గుడి బంగారముతోనున్నవి. మన క్రైస్తవ దేవాలయములలో, తెలుగు ప్రాంతములలోనున్న గుడులలో ఒంగోలు గుడి పెద్దదంటారు. ఈ పాకవేయుట పూనుకొన్నవారెవరో ప్రతిరోజు ఈ పాకలోనికి కోరుకొండ, నంబూరులోవలె ప్రతిరోజు దేవుని సన్నిధిలో ఒక గంటైనా ఉంటే ఎంత పనైనా జరుగును.

తండ్రియొక్కయు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామమందు ఈ పట్టణమును దైవారాధన నిమిత్తము ప్రతిష్టిస్తున్నాము. ఆమేన్.

ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడకూడి యుందురో అక్కడ నేనుందును అనువాక్యము ఒక కాగితము మీద వ్రాసి ప్రస్తుతము ఒక గోడకు అంటించవలెను.

ఇది మీకు తెలుసునా?:- ఎక్కడ ఇద్దరు ముగ్గురు మోకరించి ప్రార్థించుచుందురో అక్కడ ప్రభువునూ వచ్చి మనిషివలె వారితో మోకరించి యుండును. ఎదుట తండ్రితో ఆయనయు సింహాసనముపై ఉండును. ఇక్కడ మనిషి అక్కడ దేవుడు.

# 11-3-53. కానుకల పండుగ

**ఆది. 4:1-5; లూకా 21:1-4; 2కొరింథీ. 9:5-9.**

1. దైవసన్నిధాన వర్తులైన ప్రియులారా! ఎండాకాలము ప్రారంభమైనది. దప్పికవేస్తున్నది. నీళ్లు త్రాగుము అని ఎవరైనా వారికి చెప్పాలా? లేదా వారంతట వారే నీళ్లు త్రాగుదురా? ఎవరైన ఒకరు బహుమానము ఒకరిని ఇచ్చేటప్పుడు నాకు సలాము చెప్పుమని ఈయన చెప్పాలా? ఈయనంతట ఈయనే చెప్పునా? ఏటద బాగా ఉంటుంది. నీళ్లు తనంతట తాను త్రాగడం, ఇతరులు చెప్పకుండా త్రాగడం ఏది సహజమైనది. ఒకరు చెప్పుట వలనకాదు, తన మనస్సులో కలుగుట వలన త్రాగుట మంచిది, సహచము. సలాము చెప్పుట సహజము.

2. దేవుడు మన జన్మం నుంచి నేటివరకు అనేక బహుమానములు, ఉపకారములు ఇస్తున్నాడు. చేస్తున్నాడు గనుక సృష్టికర్తకు నమస్కరించుట స్వభావముగనే వస్తుంది. నమస్కరించాలనేది మనలోపలున్న మంచినైజము. ఉండవలసిన నైజము. దేవునివల్ల మనము ఉపకారము పొందినపుడు సంతోషము ఉండునా? విచారముగా ఉండునా? చిరకాలము నుండి జబ్బుగానున్న రోగి దగ్గరకు వెళ్ళి ప్రార్థించగా ప్రభువు అతని జబ్బు తీసివేసినప్పుడు అతనికి సంతోషముగా ఉండునా? విచారముగా ఉండునా? జబ్బు తనలోనుండి పోయిన వెంటనే సంతోషించును. మూడుసార్లు ఒకరు చెప్పుటవల్ల సంతోషించునా? చెప్పకుండా సంతోషించుట నైజమా? ప్రతిదీ నైజములోనికి వస్తుంది. దేవుడు మనందరకు చేస్తున్నా ఉపకారాలు, ఆయన నైజములో ఉన్న ఉపకారాలే. అవి అనుభవించునప్పుడు సంతోషించుట మన నైజములో నున్న సంతోషమే.

3. దేవునికి కానుకలు 1) సంతోషముతో 2) ధారాళముగా చెల్లించుట కూడా మన నైజములో నుండి వచ్చు సంతోషము. ఒకసారి ఒక కథ చెప్పినాను. ఒకరు అరటిపండు ఒలిసి చిన్న బిడ్డ నోటిలో పెట్టి తినిపిస్తున్నాడు. అప్పుడా బిడ్డ తన నోటిలోనున్న పండు చేతిలోని పండు కొంతతీసి తన సంతోషము వలన నోటిలో పెట్టబోయెను. సంతోషము చేసిన పని:- ఈ అరటి పండు ఇచ్చినాయనకు ఈ అరటి పండు బిడ్డ కిచ్చినందువల్ల కలిగిన సంతోషముతో సంతోషము. ఆలాగే మనకు కలిగిన ఉపకారములను బట్టి సంతోషము కలుగుచున్నది. ఉపకారమే సంతోషము కలిగిస్తున్నది. ఇది రెండు ప్రక్కల నుండి వచ్చిన 1) గొప్ప సంతోషము 2) ఆయన ఉపకారము చేయుటెట్లు సహజమో, సంతోషించుటయు మనకు

సహజమే. ఆ సంతోషము మనకు ఖాయమైతే దేవునికి మనము తిరిగ కానుకలిచ్చుటయు ఒక నైజమైయున్నది. దేవుడు మనకు చేయు ఉపకారములు రెండు. 1) మన బ్రతుకులో తటస్థించు (ఎ) గండాలు (బి) కష్టాలు. తప్పించుట. 2) మన జీవితములో మనకు కావలసినవి మనకు అనుగ్రహించుట ఉపకారములు. దేవుని ఉపకారములు అవిశ్వాసులకు చేసేవి కొన్ని. విశ్వాసులకు చేసేవి కొన్ని. అవిశ్వాసులు+విశ్వాసులు. దేవుని సృష్టిలోనివారే గనుక ఆయన ఉపకారాలు ఈ ఉభయులకును చేస్తున్నాడు.

**ఈ దినము కానుకల పండుగ:-** ఈవేళ మీరు తెస్తున్నా కానుకలు ఒకరు చెప్పకుండా, మీ మనస్సులో సహజముగా తెచ్చేవైతే దేవుడు అంగీకరించును. ఒకరు చెప్పవచ్చు. చెప్పిన పిదప దేవునికింత ఇవ్వాలనే మనస్సు, నైజముతో మీరు కానుక తీసికొని రావలెను. బోధకుడు బోధించినంత మాత్రానా కాదు. మీ అనుభవము మీకు బోధించగా తీసికొని వచ్చిన కానుక దేవునికి 1) ప్రీతికరమును, 2) ఇష్టమునైన కానుక. గనుక ఇప్పుడు వచ్చిన మీలో ఎవరు నైజమును బట్టి కలిగిన సంతోషమును అనుసరించి కానుక తెచ్చినారో ఎవరిమట్టుకు వారే ఆలోచించండి. నేను అట్టి సంతోషమును బట్టి తెచ్చినానేలేదా? అని పౌలు ఒక చిన్న మాట వ్రాసెను. "మీరు నిశ్చయించుకొన్నా ప్రకారము ఇవ్వవలెను" అని. దేవుని వల్ల పొందిన ఉపకారాలకు తగినంత విలువైన కానుక ఎవ్వరూ ఇవ్వలేరు. దేవుడు అదిచూడడు గాని ఎక్కువ, తక్కువ ఆయనకు లెక్కకాదుగాని హృదయములో ఎంత సంతోషము ఉన్నదో అది ఆయనకు లెక్క. కానుకల పెట్టె దగ్గర పరిసయ్యులు వేసిన కానుకలు పెద్ద మొత్తాలు గాని విధవరాలి కానుక చిన్న మొత్తమే. ప్రభువు లెక్క తప్పు చేసిరంట. అదేమంటే ఎక్కువను తక్కువన్నారు. తక్కువను ఎక్కువన్నారు గనుక అజ్ఞాని దృష్టిలో తప్పేగాని, జ్ఞానిలెక్కలో కాదు. ప్రభువు లెక్క సరి. జ్ఞానిని, విశ్వాసిని అడిగితే ప్రభువు చెప్పినదే రైటంటారు. ఐతే దేవుడు మనకిచ్చే కానుకలు ఒక్క నిమిషములో లెక్కపెట్టగలమా? మన బ్రతుకులో మనకెన్ని సంవత్సరాలున్నవో నిమిష నిమిషానికి చేసే ఉపకారాలున్నవి గాని తెలియవు. ఒకటి చెప్పవచ్చును. గుడికి వచ్చేటప్పుడు అందరిలో ప్రాణమున్నది. చావలేదు. ఈ మధ్య ఎన్ని నిమిషాలున్నవి? బ్రతికినామా లేదా? మనలను ప్రాణాలతో కాపాడినవాడా? లేదా? ఒక్కొక్క నిమిషము, ఒక్కొక్క ఉపకారము కాదా? నిమిషాలెప్పుడు లెక్కపెట్టము. లెక్కపెట్టలేము.

అబ్రాహాముతో నీ సంతానాన్ని ఆకాశ నక్షత్రాలంత విస్తారము చేస్తాను గాని లెక్కపెట్టలేవన్నారు. అట్లే ఆయనిచ్చు దానాలు లెక్కించలేము. ఆయన చేసేవి

అన్ని ఉన్నవి. ఇచ్చే గుణము ఆయనలో ఉన్నదిగాన, మనలోను ఉండాలి. దర్మగుణము ఆనయలో ఉన్నది. గాన అదే మనలోను పెట్టెను. మనకు దానము ఇచ్చే గుణము ఆయన ఇచ్చిందే. ఆయనలో ఉన్నదేగాన మనము ఇతరులకిస్తాము. దేవుడు ప్రతిరోజు కానుక ఇస్తూనే ఉన్నాడు. నిముషాల కానుకలు కాదు. దేవుడు ప్రాణము కలిగిన మనకు ఆయన ఇచ్చే గుము, ఇచ్చే పని ఎట్లు ఇచ్చెనో అట్లే ప్రాణము లేని వస్తువులకును ఇచ్చేపని ఇచ్చినాడు. పైన ఆకాశమున్నది. ఆకాశమంత భూమి అంతటికి ప్రతిదినము ఏదోయొకటి ఇస్తూనే ఉన్నది. ఆకాశము భూమికిచ్చే పని దేవుడు పెట్టిన పని. ఆయనలో ఉన్న పని పెట్టిన పని అనేది పెట్టిన పని. సూర్యుడున్నాడు. దానికి జీవములేదు. ప్రాణము లేకపోయినా సూర్యునిలో నుండి ఎండ, కాంతి, వస్తుందా? లేదా? ఆ పని సూర్యుని నుండి వచ్చుచున్నట్లు దేవుడు పెట్టిన పని. ఆలాగే మనలోను దేవునికి ఇచ్చుట.

దేవుని + బీదలకిచ్చేపని. ధర్మ కార్యాలన్నింటికి ఇచ్చే పని మనలోను పెట్టియున్నాడు. 1) జీవము లేనివాటికి 2) జీవమున్న వాటికి ఒకే పని. చంద్రుని నుండి భూమికి వెన్నెల వస్తుంది. నేను మీకు వెన్నెల ఇస్తున్నాను పుచ్చుకోండి అనుటకు ప్రాణములేదు గాని ఇచ్చేపని మాత్రమున్నది. ఆ పని దేవుని పని. ఇచ్చే పనివల్ల కలిగిన పని. మేఘాలను చూడండి. అక్కడనుండి వర్షము వస్తుంది. నేనే వర్షము పంపిస్తున్నానని మేఘము చెప్పుటలేదు గాని పని జరుగుచున్నది. పై వాని వలన ఉపకారము జరుగుచున్నదని వాటికి తెలియదు. తెలియని వాటివలన ఉపకారములు చేస్తుంటే, తెలిసిన మనద్వారా ఉపకారాలు చేయించడా? బీదలకు అవసరమున్న ధనికులకు ఇతర ధర్మకార్యాలు సంఘానికి కానుకలద్వారా ఉపకారము చేయించడా? చేయించును. ఈ దినము అందరము దేవునికి కానుకలు తెచ్చుటే ఋజువు.

దేవుడు మనకు చేసేది ఉపకారము. ఆకాశము మనకు చేసే ఉపకారము చెప్పిరి. ముగ్గురు చేసే ఉపకారాలు చెప్పిరి. ఏదైనా నైజములో నుండియే రావాలి. గనుక మీరింకా కానుక ఇవ్వకముందే నైజములో నుండి తేనట్లయితే నైజములో ఇప్పుడైన పెట్టుకొనిన దేవుడు అంగీకరించును.

ఇంకా ఒకరు చేసే ఉపకారము తరువాత చెప్పుతాను. దేవుడు చేసే ఉపకారాలకు ముగింపు ఉపకారము విలువ తెచ్చి అన్నిటినుండి మించిన ఉపకారము ఏక కుమారుడే. కుమార దానమును, కుమార కానుకను తలంచి నీ కానుకను బట్టి నా కోరిక నెరవేరినదని సంతోషించును. ఈ వర్తమానము మీ ఆత్మీయ వృద్ధికి ప్రతి ఫలముగా మారునుగాక! ఆమేన్.

# 3-4-1956. నమ్మిక

1. దేవుని నమ్మే నమ్మిక, గుణము మనలో పుట్టుకలోనే దేవుడు పెట్టినాడు. అది క్రొత్తగా పెట్టనక్కరలేదు. ఉదా:- మనము పుట్టినప్పుడు, ఇప్పుడున్నంత లేము. క్రమక్రమముగా పెరిగినాము. ఆలాగే దేవునియందు నమ్మిక మనకు క్రమక్రమముగా పెరుగవలెను. అప్పుడే మనకోరికలు నెరవేరును.

2. నమ్మే గుణము పెట్టాడు. ఆ గుణము వృద్ధియగుటకు మొదట తల్లిదండ్రులు సాధకులు. ఉదా:- బిడ్డకు పాలు త్రాగాలని ఉంటుంది. ఆ బిడ్డకు తల్లి పాలిస్తాదని అతడు అనుకుంటాడా? అనుకొనడా? అక్కడున్నా కుక్క తనకు పాలిచ్చును అని అనుకొనడు. తల్లే ఇచ్చును అని అనుకొనును. కుక్కయందు కాక, తల్లియందు బిడ్డకు నమ్మిక యున్నది. అతనిలోని నమ్మిక వృద్ధికి 1) తల్లిదండ్రులు 2) మతము అనగా బోధకులు. బోధకులు:- దేవుని నమ్మండి, ప్రార్ధించండి. బైబిలు చదవండి అని చెప్పుతారు. ముందు తల్లివల్లను, తరువాత బోధకుల వల్లను తనలో నమ్మిక వృద్ధియగును.

3వది విన్నది నమ్ముట.

4. బోధకుడు గొప్పవాడు. బోధకులు చెప్పేది యేమిటంటే దేవుడు పుట్టుకలో పెట్టిన నమ్మికనే చెప్పుదురు. మిగతావన్నియు స్వభావ సిద్ధముగా వస్తాయి. కాని దేవునిమీద నమ్మిక బోధకుడు చెప్పితేనే గాని నమ్మలేరు. పుట్టుకలో నమ్మిక పెట్టకపోతే అసలే ఉండదు. అసలే ఉండదు కాబట్టి బోధకులు చెప్పితే అర్ధమగు చున్నది. అందరిలోని నమ్మిక బోధకులు చెప్పినప్పుడే ఆ నమ్మికలు బైటకు వస్తాయి బోధకుడు చెప్పుచుండగా తెలియును. ఆ తెలియుటే జ్ఞానము చెప్పుచున్నప్పుడు ఆ సంగతులు తెలిసికొని తనలో తాను మురిసికొంటాడు. బోధకుడు చెప్పే విషయములు తెలియనప్పుడు నమ్మవలెను. జ్ఞానమును పుట్టించినదే మనస్సాక్షి. క్రమముగా పెద్దవాడైనాడు. మొదట బోధించుట బోధకుని పని. అది అయిపోయినది. నమ్ముట అనేది మనస్సు పని.

ఉదా:- దొంగతనము చేయకూడదు. విషయము 1) జ్ఞానము 2) బోధకుడు చెప్పారు. కాని మానరు. ఉదా:- కుర్రవారు శెనగపప్పు ఎత్తుకొనిపోయి లేదని అబద్ధమాడును. కాబట్టి మనస్సాక్షి చెప్పుచున్నప్పటికిని ఒప్పుకోడు. అందుచేత దేవుని ఏది అడిగినను అది ఆయన దయచేయడు. ఎందుచేతనంటే ఒకదరినుండి 1) మనస్సాక్షి 2) జ్ఞానము 3) బోధకులు వీరు చెప్పిన మాటలు వినలేదు. కాబట్టి

దేవుడు ఏమియు నెరవేర్చడు.

7వది. దేవునిమీద నమ్మిక ఇప్పుడు తెలిసికొనవలెనంటే మొదటిగా దేవుడు మనిషిలో పుట్టించిన నమ్మిక. ఇప్పుడు దేవుని నమ్ముట ద్వారా బైటకు వచ్చినది. 1) తల్లిని 2) తన వారిని 3) బోధకులను 4) జ్ఞానమును 5) మనస్సాక్షిని నమ్ముట ఎందుకంటే దేవుని నమ్ముటకు.

**117వ కీర్తన.**

దేవుడు మలను కలుగజేసినాడు. ఆయన కృప నిరంతరము మనలను వెంటాడుచున్నది. దేవుని నమ్ము గుణము మనలో ఉన్నదీ. మనము నమ్మదగిన గుణము దేవునిలో ఉన్నది. ఉదా:- ఒక మనిషి మరొక మనిషిని నమ్మే గుణము అతనిలో ఉండవచ్చు. కొంత కాలానికి పోవచ్చు. అయితే దేవునిలో నుండి మనిషి నమ్మదగిన గుణము నిరంతరము ఉండును.

ఒక్కొక్క సమయములో ఆయనను ఎంత ప్రార్థించిన కష్టములు తొలగిపోవు. నిజముగా నమ్మిక ఉన్నది. ఆయన ప్రార్థన వినుటలేదు. ఎందుచేత నంటే వారు ఆయనను హత్తియుండుటకు కష్టములు తప్పించడు. కీడు తొలగించడు. కోరికలు నెరవేర్చడు. ఎందుకంటే ఆయనకు మనపైనున్న అత్యధిక ప్రేమ చొప్పున ఈ కష్టములద్వారా తన దగ్గరకు చేర్చుకొనుటకు వేసికొనుటకు, కష్టములుగాని, కోరికలుగాని నెరవేర్చడు. అంత మాత్రమున మనము ఆయనయందు అవిశ్వాస ముంచకూడదు. కష్టములెంతగా ఉండునో ఆయన ప్రేమ అంతగా ఉంటుంది.